**ఎడిటోరియల్....**

# హక్కులను కాపాడడం అధికారుల బాధ్యత

ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో హ్యూమన్ రైట్స్ సంస్థలు పుట్టగొడుగులుగా విజృంభిస్తున్నాయి. ఈ సంస్థలు చట్టపరిధిలో పనిచేస్తే ప్రజలకు మేలు కలుగుతుంది. కానీ సంస్థ ఐడి కార్డును చూపించి దందాలు చేసే సంస్థలు ఈరోజు ఎక్కువైపోయాయి. హ్యూమన్ రైట్స్ సంస్థలు మానవహక్కులపై అవగాహన కల్పించే విధంగా పనిచేయాలి గానీ ప్రజలను పీడించి,ఇబ్బంది పెట్టే విధంగా ఉండకూడదు. ఈ విషయమై హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సంస్థ నేషనల్ ఛైర్మన్ తాళ్లూరి ప్రసన్నకుమార్ నెల్లూరులో జరిగిన హ్యూమన్ రైట్స్‌పై అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఒక ఉదాహరణ చెప్పారు. ఒకరోజు ఒక ప్రాంతానికి వెళ్ళారట అక్కడ బోజనం చేసారు. బోజనం చేసి మంచినీళ్లు త్రాగుతున్నప్పుడు కొన్ని నీళ్ళు క్రిందపడ్డాయి. కొంత సేపటి తరువాత ఆ దగ్గరలో కూర్చుని మాట్లాడుతుండగా అక్కడికి కొన్ని రెక్క చీమలు పెద్దవి వచ్చి అక్కడే తిరుగుతున్నాయి. ఎందుకో వాటిమీదకి ఆయన దృష్టి వెళ్ళిందట ఆ సందర్భంలో వాటిని చూస్తున్న క్రమంలో అందులో ఒక రెక్క చీమ ఎగిరి ఎగిరి పడుతుందట. ఈలోపు ఇంతకుముందు ఆయన నీళ్ల త్రాగుతున్నప్పుడు కొన్ని నీళ్ళు పడ్డా ఆ నీళ్ళ దగ్గరే అది ఎగురుతుందట. ఆసక్తి పెరిగింది అలానే చూస్తున్నారు. ఈ లోపు అక్కడ నీళ్లు ఉన్నాయి అని అది గ్రహించింది. కానీ దానిని పట్టించుకోకుండా ఎగిరి ఎగిరిపడుతూ వెళ్ళి కరెక్ట్‌గా ఆ నీటి బోట్టుపై పడిందట. వెంటనే ఆ రెక్కలకు నీళ్లు అంటుకుని అది కదలలేక,ఎగరలేక నీళ్ళు ఆ రెక్కలకు అంటికిపోయి చాలా ఇబ్బంది పడిందట ఈ మాటలు చెప్తు నేడు హ్యూమన్ రైట్స్ సంస్థలో జాయిన్ అయిన సభ్యులు హ్యూమన్ రైట్స్ సంస్థ కార్డు తీసుకొని నాకు రెక్కలు(అధికారం) వచ్చింది. నేను ఏదైనా చెయ్యగలను అని ఎగిరి ఎగిరి పడుతున్నారు. అది కరెక్ట్ కాదు. హ్యూమన్ రైట్స్ అనేది ప్రజల మేలు కొరకు ప్రజల ఉపయోగార్ధం, ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుటకు సంస్థ మీకు ఇచ్చిన బాధ్యత. దీని ద్వారా ప్రజలకు వారి హక్కులను తెలియపరిచి స్వేచ్ఛగా తన దేశంలో ప్రతీ పౌరుడు జీవించేలా చేయడం హ్యూమన్ రైట్స్ సంస్థలు బాధ్యతతో కూడిన కర్తవ్యం. కానీ సంస్థ కార్డ్ తీసుకొని ప్రజలను ఇబ్బంది పెట్టే పరిస్థితులలో నేడు క్రొత్తగా వస్తున్న సంస్థలు చేస్తున్నాయి. అలా చేయకూడదు. సంస్థ కార్డ్ తీసుకున్నప్పుడు అది బాధ్యతగా తీసుకుని ప్రతీ పౌరుడు దేశంలో స్వేచ్ఛగా జీవించే విధంగా కృషిచేసేలా పూర్తి అవగాహన కల్పించే దిశగా తమ బాధ్యతను నిర్వర్తించాలని చెప్పారు. చట్టానికి రెండు కళ్ళు 1.బాధ్యతతో న్యాయాన్ని రక్షించుట – హక్కులను కాపాడుట.: నిజమే కానీ ప్రస్తుత సమాజంలో ప్రభుత్వంలో ప్రభుత్వ అధికారులు, పోలీసు డిపార్డ్‌మెంట్‌కు చెందిన కొంతమంది వారికున్న అధికారాలను చూసి ఎగిరి ఎగిరి పడుతున్నారు. ప్రజలను పీడిస్తున్నారు. లంచగొండితనం,అధికార దుర్వినియోగం, ఎక్కువైపోయింది. అధికారులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుంటున్నారు. చట్టం తమ చుట్టంలా ప్రవర్తించి చట్టాన్ని వారికి అనుకూలంగా మార్చేసి, అమాయకులను బలిపసువులను చేస్తున్నారు. దీనివల్ల చట్టంపై ప్రజల్లో గౌరవం తగ్గిపోయింది. రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కులను కాపాడడానికి నియమించబడిన వ్యక్తులు తమ స్వార్ధానికి చట్టాన్ని ఉపయోగించుకోకుండా చట్టపరిధిలో ప్రజలకు న్యాయం చేసే విధంగా కృషిచేసేలా ప్రభుత్వం కఠినమైన నిబంధనలు, ప్రత్యేక చట్టాలు తీసుకొనివస్తే తప్ప ప్రజలకు చట్టంపై గౌరవం పెరుగుదు. చట్టాన్ని దుర్వినియోగం చేస్తే ప్రజలు ఇబ్బంది పడతారు. ప్రజలకు చట్టాలపై నమ్మకం పోతుంది. కాబట్టి కేవలం ప్రభుత్వం గాని సంస్థలు గానీ ఏదైనా ఒక బాధ్యత మనకు కల్పిస్తే వాటిని నీతి,న్యాయంను అనుసరించి, భగవంతునికి భయపడి ప్రజలకు చట్టాలపై గౌరవం పెరిగేలా భగవంతుడు మెచ్చేలా విధినిర్వహణ చేయాలి కానీ కంచే చేను మేస్తే దానిని కాపాడేది ఎవరు..?


**తాళ్ళూరి ప్రసన్నకుమార్**

**నేషనల్ ఛైర్మన్**

**హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా**





**ఎడిటోరియల్ బోర్డు**

**1.శ్రీ.తాళ్ళూరి ప్రసన్నకుమార్**
**ఛీఫ్ ఎడిటర్**
**2.శ్రీ.భమిడిపాటి శ్రీకృష్ణ**
**అసోసియేట్ ఎడిటర్,**
**3.శ్రీ.టి.కిరణ్**
**స్టేట్ బ్యూరో ఛీఫ్, తెలంగాణ**

**లీగల్ ఎడ్వయిజరీ బోర్డు**

**1.శ్రీ.టి.శశికుమార్**
**సుప్రీంకోర్టు అడ్వకేట్, తెలంగాణ**
**2.శ్రీ.నోముల ప్రసన్నకుమార్**
**హైకోర్టు, అడ్వకేట్ తెలంగాణ**
**3.శ్రీ నాగరాజు**
**హైకోర్టు అడ్వకేట్,ఆంధ్రప్రదేశ్**
**4.శ్రీ.రొబ్బా నానిబాబు**
**హైకోర్టు అడ్వకేట్,ఆంధ్రప్రదేశ్**


## Human Rights Protection Council of India

### హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (హెచ్ఆర్‌పిసిఐ)

**ఈ సంస్థ** సర్వీస్ ఓరియంటెడ్ వాలంటరీ ఆర్గనైజేషన్. ఈ సంస్థ కార్యకలాపాలు హ్యూమన్ రైట్స్‌పై అవగాహనకు సంబంధించిన సర్టిఫికేట్ కోర్సు, హ్యూమన్ రైట్స్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంది, ఉచిత న్యాయ సలహాను ఇస్తుంది. ఇంకా ప్రజలకు అండగా అందుబాటులో ఉండేలా కృషిచేస్తుంది. ఈ సంస్థ మానవహక్కులపై పనిచేస్తూ సేవా కార్యక్రమాలైన అనాధపిల్లల శరణాలయాలు, బ్లడ్‌బ్యాంక్,కౌన్సిలింగ్ ద్వారా ప్రజలకు చేయూతనిస్తుంది..ఈ సంస్థ ప్రభుత్వానికి,డిపార్టుమెంట్‌కి వ్యతిరేకంగా పనిచేయ్యదు. కానీ న్యాయ కోసం ప్రశ్నించడంలో వెనుకాడదు. చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడదు.

గమనిక: ఈ సంస్థ ఆంధ్ర,తెలంగాణ రాష్ట్రంలో పూర్తి స్థాయిలో తమ సేవా కార్యక్రమాలు నిర్వహించుటకు,అన్ని జిల్లాలో పనిచేస్తుంది.

ఈ సంస్థ కార్యక్రమాలు ఎప్పటికప్పుడు హ్యూమన్ రైట్స్ మానవహక్కుల పరిరక్షణ పత్రిక ద్వారా పూర్తి వివరాలతో కూడిన సమాచారం మీకు అందిస్తుంది. **" మీ హక్కులకు భంగం కలిగితే సంప్రదించండి. హ్యూమన్ రైట్స్ అని ఎవరైనా బెదిరించిన,అధికారులు హెచ్ఆర్‌పిసిఐ ప్రతినిధులను,కించపరిచి,భయపెట్టిన వెంటనే తెలియజేయండి."**

**సంప్రదించాల్సిన సంస్థ ఫోన్ నెంబర్ 9505554666,WebSite:www.hrpcofindia.org**

# ‘గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్’

27-8-1955న ‘గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్’ మొదటి సంచిక ప్రచురింపబడింది. సర్ హ్యూగ్ బీవర్ (ఇంగ్లండ్) అనే వ్యక్తికి పక్షులను వేటాడే అలవాటుండేది. ‘గిన్నిస్ బ్రూవరీ’ అనే బీరును తయారు చేసే సంస్థకు డైరెక్టర్‌గా ఉండేవాడు. యూరప్‌లో కెల్లా వేగంగా ఎగిరే పక్షి ఏది... అనే సందేహాన్నీ తీర్చుకోవడానికి తగిన పుస్తకమేదీ ఈయనకు కనిపించలేదు. బీవర్ కోరిక మేరకు నారిస్ మెక్‌విర్టర్, రాస్‌మెక్ విర్టర్‌లు ఇలాంటి వింతలు విశేషాలను సేకరించి గ్రంథంగా రూపొందించారు. ఆ గ్రంథమే ‘గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్’ అనే పేర ప్రచురింప బడింది. కొత్త రికార్డ్సను చేరుస్తూ ప్రతి సంవత్సరం ఈ పుస్తకాన్ని ప్రచురిస్తారు.

# ‘లైఫ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్’

లైఫ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు అనే ఈ సంస్థ 28-06-2023న ఇంగ్లండ్‌లో రిజిష్టర్ చేయబడింది. ఈ సంస్థ అధినేత శ్రీ తాళ్ళూరి ప్రసన్నకుమార్ (ఇండియన్). ఈయన ఆంధ్ర యూనివర్సిటీలో యోగా చదువుతున్న సందర్భంలో తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి కొంతమంది ప్రతినిధులు వచ్చి యోగా విద్యార్థులకు 4 వేదాలను తక్కువ రేటు అందించారు. వాటిని విక్రయించి,వాటిని చదవడం మొదలు పెట్టారు. వేదాలు సామాన్య ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో లేవు. కానీ వేదాలు చదివే భాగ్యం అదృష్టం ఆయనకు దక్కింది. ఆ విధంగా వేదాలు చదివిన తరువాత తన్మయత్వమునకు లోనైయ్యారు. ఆ సందర్భంలో ఆయనకు ఒక ఆలోచన వచ్చింది. ఇంత గొప్పగా వేదాలను క్రీ॥శే॥ శ్రీదాసరది రంగాచార్యుల వారు తెలుగులో తర్జుమా చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వచ్చారు. ఆ మహానుభావుడుని మనం ఎందుకు సన్మానించకూడదు. ఎలాగైనా ప్రపంచం ముందు ఆయనకు తగిన సత్కారం చేయాలి అని భావించారు. కానీ అప్పటికి ఆయన ఒక విద్యార్థి.కొద్ది సంవత్సరాలు గడిచాయి. హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అనే సంస్థను స్థాపించారు. ఆ సంస్థ తెలుగు రాష్ట్రాలలోనే కాక దేశ వ్యాప్తంగా మంచి ప్రాచుర్యంలోకి వచ్చింది. యోగా విద్యార్థిగా ఆయన అనుకున్న సంకల్పం నెరవేర్చాలని ప్రయత్నం చేస్తున్న సందర్భంలో ఒక రోజు దిన పత్రికలో దాసరది రంగాచార్యుల వారు ఇక లేరు అనే వార్త ఆయనను కృంగదీసింది. బ్రతికివున్నప్పుడు ఆయనను సన్మానించలేక పోయానని ఎంతో దిగులు చెందారు. ఆ క్రమంలో మన దేశంలో అనేకమంది మహానుభావులు, నైపుణ్యత,ప్రతిభ, కళ,పాండిత్యము కలిగినవారు కోకొల్లలుగా ఉన్నారు. వారందరి పాండిత్యము,నైపుణ్యత,ప్రతిభ మరుగు పడిపోకూడదనే ఉద్దేశ్యంతో పాండిత్యము కలిగిన ప్రతి నైపుణ్యత కలిగిన వారు ప్రపంచం ముందు నిలబడాలి అని దేశ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా లైఫ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సంస్థను స్థాపించారు.

కష్టము చేయువాని ఆకలి వానికొరకు వానిచేత కష్టము చేయించును, వాని కడుపు వానిని తొందరపెట్టును.

# మానవ హక్కులు అంటే ఏమిటి..?

పుట్టిన ప్రతి మనిషి, ప్రతి జీవీ కూడా పుట్టుకతో కొన్ని హక్కులను కలిగి ఉంటాడు. ఆ హక్కులను ఎవరూ కూడా ఉల్లంఘించ వీలు లేదు. కానీ,చాల సంవత్సరాల పాటు , మనిషికి, మనిషి బానిసగా బ్రతుకుతూ వచ్చాడు. బలవంతులు బలహీనులను, తమ చెప్పు చేతలలో ఉంచు కుంటూ, వారి హక్కులను కాలరాసే కార్యక్ర మానికి శ్రీకారం చుట్టారు... ఆ ప్రక్రియ ఇంతింతై వటుడింతై..అన్నట్లుగా విత్తనం మొక్కై, చెట్టై,కాలంతో పాటు మహా వృక్షమై,బలవంతుడికి, అధికారం ఉన్నవాడికి బలహీనుడు,పేదవాడు బానిసగా, బ్రతికే పరిస్థితిని తెచ్చింది. ఈ పరిస్థితి,వ్యక్తుల మధ్య నుంచి, దేశాల మధ్య కూడా వ్యాపించి, బలవంతమైన దేశం, బలహీన దేశాలను, రాజ్యాలను ఆక్రమించి, వారిని తమ గుప్పిట్లో పెట్టుకొని, దేశ సంపదను దోచుకునే విష సంస్కృతికి నాంది పలికింది. ఈ క్రమంలో యూరోప్ దేశాలైన ఫ్రాన్స్,బ్రిటన్,స్పెయిన్, పోర్చుగీస్ దేశాలు శక్తివంతమైన దేశాలుగా ఎదిగాయి. ఈ ఆధిపత్య పోరులో మిగతా దేశాలు నిలదొక్కుకోలేకపోయాయి. కానీ బ్రిటిష్ సామ్రాజ్యం రవి అస్తమించని సామ్రాజ్యంగా విస్తరించింది. ఆ యా రాజ్యాల, రాజుల వ్యక్తిగత అజెండాలతో కొన్ని దేశాలు ప్రతిఘటించాయి. ఈ క్రమంలో రెండు ప్రపంచ యుద్ధాలు కూడా చరిత్రలో చోటు చేసుకున్నాయి. ప్రపంచంలోని దేశాల మధ్య ఐక్యతకు,స్వతంత్రను కాపాడటానికి ఐక్య రాజ్య సమితి ఆవిర్భవించింది. అయితే 17వ శతాబ్దం నుండి 19వ శతాబ్దం వరకు చోటు చేసుకున్న అనేక పరిణామాలను దృష్టిలో పెట్టుకొని, ఐక్యరాజ్య సమితి మానవహక్కుల గురించిన కొన్ని మార్గదర్శకాలకు విడుదల చేసింది. ఆ క్రమంలో సార్వత్రిక మానవ హక్కుల గురించిన కొన్ని మార్గదర్శకాలను విడుదల చేసింది. ఆ క్రమంలో సార్వత్రిక మానవ హక్కుల ప్రకటన (యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూమన్‌రైట్స్-యూడీహెచ్‌ఆర్)ను 1948 డిసెంబరు 10న ప్రకటించింది. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం డిశంబర్10 అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవంగా జరుపుకొంటారు. ప్రపంచంలోని అన్ని ప్రాంతాలకు చెందిన, చట్టపరమైన అంశాల్లో,సాంస్కృతిక వ్యవహారాల్లో వేర్వేరు నేపథ్యాలున్న ప్రతినిధులు కలిసి ఈ మానవహక్కులు రూపొందించారు. ఈ ముసాయిదా కమిటీకి అమెరికా మాజీ అధ్యక్షుడు ఫ్రాంక్లిన్ డి.రూజ్వెల్ట్ భార్య ఎలీనర్ రూజ్వెల్ట్ సారథ్యం వహించారు. ప్రపంచంలో అన్ని దేశాల ప్రజలందరికీ ఆదర్శనీయమైన ఒక ఉమ్మడి ప్రమాణంగా 1948 డిశంబర్ 10న ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ ఈ తీర్మానాన్ని ఆమోదించింది. అన్ని దేశాలు పరిరక్షించుకోవాల్సిన ప్రాథమిక మానవ హక్కులను తొలిసారిగా ఈ ప్రతినిధుల బృందం నిర్దేశించారు. ఈ తీర్మానంలో ముఖ్యంగా, ప్రపంచంలోని అందరూ మానవులు లింగ,వర్ణ, ప్రాంత,కుల, మత, వర్ణ వివక్ష లేకుండా సమానమే. అనే విషయాన్ని ధృవీకరించారు. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత మరియు హోలోకాస్ట్ సంఘటనల తరువాత మానవహక్కుల ఉద్యమానికి తెరలేపిన అనేక చారిత్రక సంఘటనలు, 1948లో ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం ద్వారా పారిస్‌లో మానవ హక్కుల సార్వత్రిక ప్రకటనను స్వీకరించడంలో ప్రముఖ పాత్ర వహించాయి. ప్రజలకు సార్వత్రిక మానవహక్కుల యొక్క ఆధునిక భావన లేదు. మానవహక్కుల గురించిన అవగాహన కూడా లేదు. కానీ సహజ హక్కుల భావన మధ్యయుగ సహజ న్యాయ సంప్రదాయంలో భాగంగా కనిపించింది. అమెరికన్ విప్లవం మరియు ఫ్రెంచ్ విప్లవం యొక్క రాజకీయ ప్రసంగాల ద్వారా ఉత్తేజితులైన బాధితులు, హక్కుల పోరాటం ప్రారంభించారు. ఇవే పునాదిగా ఆధునిక మానవ హక్కుల వాదనలు 20వ శతాబ్దం మధ్య కాలంలో ఉద్భవించాయి. బహుశా బానిసత్వం,హింస, మారణహోమం మరియు యుద్ధ నేరాలకు ప్రతిస్పందనగా, స్వాభావిక మానవ దుర్బలత్వాన్ని రూపుమాపేందుకు తీసుకున్న నిర్ణయమే అంతార్జతీయ మానవహక్కుల ప్రకటన. మానవ హక్కులు, అదనంగా రాజ్యాంగం హామీ ఇచ్చే హక్కులు మరియు స్వేచ్ఛ మనిషి మనుగడకు ఎంతో అవసరం వీటిని మానవహక్కులు లేదా ప్రాథమిక హక్కులు అని కూడా పిలుస్తారు. రాజ్యాంగంచే సంప్రాప్తించిన ప్రాథమిక హక్కులు మరియు స్వేచ్ఛలను కలిగి ఉండటం అనేది రాజ్యాంగం ద్వారా దేశంలోని అత్యున్నత చట్టంగా ప్రత్యేకంగా ఆయా దేశాల సామాజిక పరిస్థితులను ప్రతిబింబిస్తాయి మరియు సమాజంలో మార్పులకు ప్రతిస్పందనగా, వారి భద్రతా చట్టాలు మారుతూ ఉంటాయి.



**వాసిరెడ్డి ప్రసన్న రాధిక చౌదరి**
**National Chairperson HRPCI**

# హక్కులను కాపాడడం అధికారుల బాధ్యత

**(2వ పేజీ తరువాయి)** పనిచేసేవాళ్ళు ఎక్కువైపోవడం వల్ల,రాజకీయ వత్తిడులకు లొంగిపోయి, ధర్మాన్ని ప్రక్కన పెట్టి న్యాయాన్ని తప్పిస్తున్నారు. ఇది ఎంత వరకు న్యాయం.? ఒకవేళ మనుషులు చూడకపోవచ్చు. అధికారులు శిక్షించకపోవచ్చు. కానీ పైనున్నవాడు చూడకపోడు, ఒకరోజు పాపం పండే రోజు తప్పకవస్తే ఆ శిక్ష తప్పించడానికి ఏ రాజకీయ నాయకుడు గానీ,ఏ అధికారి కానీ, లేక నీకున్న అధికారం గానీ, నీ డబ్బుగాని అక్కరకురావు అని గ్రహించాలి. భగవంతుడు చూస్తున్నాడు అనే ఇంగిత జ్ఞానం కలిగి మంచి చేయడానికి ప్రయత్నిస్తే సమాజంలో ప్రజలు సుఖసంతోషాలతో న్యాయాన్ని,రాజ్యాంగం కల్పించిన హక్కులను పొందుకొని దేశపౌరులు స్వేచ్ఛగా జీవిస్తారు. అది కల్పించినప్పుడే నిజమైన స్వేచ్ఛ కల్పించిన వారమౌతాము. నిబద్ధత కలిగిన పౌరులుగా దేశానికి మంచి పేరును తీసుకొనిరాగలుగుతాము. జై భారత్...!

## హ్యూమన్ రైట్స్ ప్రతినిధులను అధికారులు భయపెడుతున్నారా...?

# టోల్ ఫ్రీ కి ఫిర్యాదు చేయండి...!

హ్యూమన్ రైట్స్,డిశంబర్,కాకినాడ,2023 :-హ్యూమన్ రైట్స్ అనేవి ప్రతి పౌరునికి భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కు. ఇది దేశ పౌరుడి గౌరవం. దీనిని ఉల్లంఘించే అధికారం ఏ అధికారికి లేదు. దేశంలో ప్రతి పౌరుడు స్వేచ్ఛగా జీవించాలని భారత రాజ్యాంగం హక్కులను కల్పించింది. దీనిని ప్రతి పౌరుడు ముఖ్యంగా ప్రభుత్వంచే నియమింపబడిన ప్రజా సేవకులు హక్కులకు భంగం కలుగుకుండ చూడాల్సిన బాధ్యత వారిదే. ఈ క్రమంలో కొంతమంది అధికారులు వారు చేస్తున్న అన్యాయం,ఆక్రమాలు బయటపడకుండా ఉండాలని మానవహక్కుల ప్రతినిధులు ప్రశ్నించినప్పుడు వారిని ప్రశ్నించకుండా వారి అక్రమాలు బయటపడిపోతాయనే భయంతో హక్కులను కాపాడాల్సిన అధికారులే తిరిగి హక్కుల ఉల్లంఘునకు అధ్యంపోస్తూ హక్కుల ఉల్లంఘున జరిగింది. న్యాయం చేయమని అడిగినందుకు మానవహక్కుల ప్రతినిధులను అనేక విధాలుగా వారికున్న అధికారంతో భయపెట్టి,కేసులు పెడతాము. జైలుకు పంపిస్తాను,15 రూపాయలు ఇస్తే ఇటువంటి కార్డులు వస్తాయి. అని తప్పించుకునే కార్యక్రమాలు నేడు తెలుగు రాష్ట్రాల అధికారులలో ఎక్కువగా కనబడుతుంది. ఇది కేవలం వారు చేస్తున్న అక్రమాల బాగోతం భయటపడకుండా ఉండాలని ఈ ప్రయత్నం ఇటువంటి వారికి బుద్ధిచెప్పడానికి హ్యూమన్ రైట్స్ మానవహక్కుల పరిరక్షణ పత్రిక వేదికైంది. హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు ఎవరికైనా ఇటువంటి పరిస్థితి ఎదురైతే వెంటనే ఆ అధికారి పేరు, ఆ అధికారి హోదా, మీరు వెళ్ళినప్పుడు ఏ విషయంలో ఆ అధికారి స్పందించిన విధానం మొత్తం వివరాలు ఆ అధికారి ఫోటోతో సహా పత్రికా కార్యలయానికి పంపించండి. వాటిని ప్రచురించి పై అధికారులకు, మంత్రులకు,సి.ఎం.కు వాళ్ళు మానవహక్కుల ప్రతినిధులపై చేస్తున్న మాటల దాడులు,తప్పుడు ఆరోపణలు,కేసులు పెడతామని భయభ్రంతులకు గురిచేస్తున్న అధికారుల చర్యలను పత్రికా ముఖంగా పై అధికారులకు తెలియపరుస్తాము. వారిపై ప్రభుత్వం మరియు హ్యూమన్ రైట్స్ కమిషన్ తగు చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు పత్రిక యాజమాన్యం, హ్యూమన్ రైట్స్ సంస్థ నాయకులు కృషిచేస్తారు.


ఈ విషయాలను మానవహక్కుల ప్రతినిధులు మౌనం పాటిస్తే ఇదే ఆసరాగా తీసుకుని ప్రజలకు చేయవలసిన న్యాయాన్ని అధికారులు తప్పిపోతారు. దీనివల్ల ఒక అధికారి చేసిన తప్పు వల్ల మొత్తం అధికారులందరిపై ఆ ముద్ర పడుతుంది. కాబట్టి ఎప్పటికప్పుడు వీటిపై పూర్తి స్థాయిలో ప్రజలకు మేలు చేసే అధికారులకు హ్యూమన్ రైట్స్ సంస్థ,పత్రిక బాసటగా నిలుస్తుంది. కానీ ప్రజలకు అన్యాయం చేసే అధికారులను ఎండగడు తుంది.



## వీలునామా అంటే ఏమిటి..? ఆస్తిలో ఆడపిల్లకు హక్కు ఉంటుందా...!

హ్యూమన్ రైట్స్,డిశంబర్,కాకినాడ,2023 :-వీలునామా అనగా ఒక వ్యక్తి తన తదనంతరం తన ఆస్తిపాస్తుల బదిలీ విషయాలకు సంబంధించి చేసే చట్టపరమైన పత్రము. భవిష్యత్ జీవితం సాఫీగా సాగాలనే ఉద్ధేశ్యంతో ప్రతీ ఒక్కరు తాము సంపాదించిన దాంట్లో కొంత దాచుకుంటారు. అలా దాచుకున్న మొత్తాన్ని స్తిరాస్థీ,చరాస్తీ రూపంలో కొంత మొత్తాన్ని జాగ్రత్తపరచడం మనం చూస్తుంటాం. అయితే అలా దాచుకున్న మొత్తాన్ని లేదా ఆస్తులను తమ తదనంతరం తమ కిష్టమైన వారికి చెందేలా తమ అభిప్రాయాన్ని రాసి భధ్రపరచుకునే సాధనమే వీలునామా. దీనిని రిజిస్టారు కార్యాలయములో నమోదు చేయవలసిన అవసరం లేదు. నమోదు చేసిన స్టాంపు పన్ను లేదు. దీనిని రహస్యంగా వుంచి నమోదుచేయాలనుకున్నప్పడు మూతపెట్టిన కవరులో వుంచి నమోదు చేయవచ్చు. వ్రాసే వ్యక్తులు యుక్తవయస్సు(మెజారిటీ తీరిన) వారై వుండాలి. వారి మానసిక స్థితి సరిగా వుండాలి. వీలునామా రాయడానికి తెల్లకాగితం వాడితే సరిపోతుంది. ఇద్దరు సాక్షులు సంతకం చేయాలి. వీలునామా ప్రతి పేజీపై వ్రాయించే వ్యక్తి సంతకం చేయాలి. 2005 హిందూ వారసత్వ సవరణ చట్టం 56 చట్టంలోని లోసుగులు తొలగించి పూర్వీకుల ఆస్తిలో కూడ మగవారితో సమానంగా పుట్టుకతోనే కోపార్సినరి హక్కు కల్పించింది. ఏవిధంగా కుమారునికి హక్కులు వస్తాయో,అదే విధంగా ఆడపిల్లలకి కూడ హక్కులు వస్తాయని నిస్పష్టంగా పేర్కొంది. హక్కులతోపాటు బాధ్యతలు కూడ వుంటాయని చెప్పింది. అలాగే వ్యవసాయ భూములలో కూడ హక్కులు యిచ్చింది. పుట్టినింటి నివాస గృహంలో తన వాటా తన యిష్టప్రకారం తీసుకోవచ్చని కూడ హక్కు యిచ్చింది. ఈ చట్ట ప్రకారం ఏ హక్కులు ఆడపిల్లకి వచ్చేయో,ఆ హక్కులు ఆమెకి సంపూర్ణహక్కు అని వీలునామా ద్వారా తన ఆస్తిని వేరొకరికి యివ్వడానికి లేక అమ్ముకోవడానికి గాని ఆమెకి పూర్తి హక్కులు వున్నాయని ఉద్ఘాటించింది. ఇంతకు ముందు ఒక్క స్త్రీ ధనం మీద అంటే వివాహ సమయంలో పుట్టింటి అత్తింటి వారు బహుమతిగా యిచ్చే వస్తువులు కొద్దిపాటి ఆస్తుల మీద హక్కు కలిగిన ఆడపిల్ల ఈనాడు అటు పూర్వీకుల ఆస్తీలో సోదరులతో సమానమైన కోపార్సినది హక్కు,ఇటు తండ్రి వాటాలో లేక స్వార్జితంలో వీలునామా లేని ఎడల సమాన వాటా పొందే హక్కు పొందింది. ఈ వచ్చిన ఆస్తిహక్కు ఆ ఆడపిల్ల సర్వతోముఖాభివృద్ధికి సాధికారతకి తోడ్పడుతుందని ఆశిద్ధాం.

**- బి. శ్రీకృష్ణ, సౌత్ ఇండియా చైర్మన్**




# ఇంజక్షన్ ఆర్డర్ అంటే ఏమిటి..? దానిలో రకాలు..?

**హ్యూమన్ రైట్స్,డిశంబర్,కాకినాడ,2023 :-** ఇంజక్షన్ ఆర్డర్ అనే నిషేధ ఉత్తర్వు(ఆజ్ఞ) పదాన్ని తరుచు వింటుంటాం సివిల్ తగదాల్లో ఇంజక్షన్ ఆర్డర్ చాలా ముఖ్యమైనది. ఆస్తి అమ్మకాన్ని కొనుగోలుకు మరియు ఆక్రమణను నిషేదిస్తుంది. ఇంజక్షన్ ఆర్డరును తెలుగులో నిషేధ ఉత్తర్వు అని పిలుస్తారు. కోర్టు ఇచ్చిన నిషేధ ఉత్తర్వును దిక్కరిస్తే (ఉల్లంగిస్తే) జైలు శిక్ష లేక జరిమానా లేక రెండు కూడా విధించవచ్చు. ఇంజక్షన్ అంటే ఏమిటి..? ఆస్తి మీది అయి ఉండి ఇతరులు ఆక్రమించు కోవడానికి ప్రయత్నం చేయుచున్న లేక మీ ఆస్తిని ఇతరులు మాది అని అమ్మడానికి ప్రయత్నం చేయుచున్న లేక మీ ఆస్తిని మీరు అమ్మకపోయిన ఇతరులు కొనడానికి ప్రయత్నం చేయుచున్న లేక మీ ఆస్తిని ఇతరులు నా ఆస్తి అని మీతో గొడవలు చేయుచున్న కోర్టును ఆశ్రయించి అమ్మడాన్ని గాని కొనడాన్ని ఆక్రమణకు గానీ నిషేదిస్తూ తాత్కలిక నిషేద ఉత్తర్వులు పొందవచ్చు. మీ పొరుగువారు ప్రతీరోజు అర్ధరాత్రి బిగ్గరగా సంగీతాన్ని వాయిస్తూ మీకు ఇబ్బంది పెడుతున్న సందర్భంలో మీరు పరిస్థితిలో జోక్యం చేసుకోవాలని న్యాయమూర్తిని అడగ డానికి కోర్టుకు వెళ్లడానికి ప్రయత్నించవచ్చు. మరియు సమస్యాత్మకమైన రీతిలో ప్రవర్తిం చకుండా అప్రియమైన పార్టీని బలవంతం చేయవచ్చు. అలా చేయడానికి మీరు ఒక ఉత్తర్వును దాఖలు చేస్తారు. నిషేధం అనేది న్యాయస్థానం విధించే చట్టపరమైన పరిష్కారం సరళంగా చెప్పాలంటే ఒక ఉత్తర్వు అంటే ఒక నిర్దిష్ట చర్యకు పార్టీలలో ఒకడు ఏదో ఒకటి చేయ్యలి.లేదా ఏదైన చేయకుండా ఉండాలి. కోర్టు తన నిర్ణయం తీసుకున్న తర్వాత పార్టీలు ఈ తీర్పుకి కట్టుబడి ఉండాలి. పార్టీ నిషేధాన్ని పాటించడంలో విఫలమైతే కఠినమైన ద్రవ్య జరిమానాలు మరియు కొన్ని సంధర్భాలలో జైలు శిక్షలు కూడా ఉండవచ్చు. అవసరాలు చాలా న్యాయపరిధులలో కోర్టు నిషేదాన్ని మంజూరు చేయ్యకపోతే వారు కోలుకోలేని గాయం కలిగిస్తారని నిరూపించగలిగితే తప్ప నిషేదాన్ని మంజూరు చేయ్యరు. కోలుకోలేని గాయం అంటే ఒక పార్టీకి కలిగే హని చాలా ఘోరంగా ఉంది అందువల్ల ద్రవ్య లేక ఇతర రకాల చెల్లింపులు పరిస్థితులను ఎదుర్కొవడానికి తగిన ప్రతిఫలం కాదు. అదనంగా ఇతర పరిహారం అందుబాటులో లేదని పార్టీ చూపించాలి. అంతేకాకుండ పార్టీ పార్టీల ప్రయోజనాలను కోర్టు సమతుల్యం చేస్తే బెలన్స్ నిషేధాన్ని కోర్టు పార్టీకి అనుకూలంగా ఉంటుంది.

**వివిధ రకాల ఇంజక్షన్ ఆర్డర్స్..:** ప్రాధమిక నిషేధం తాత్కలిక నిరోధక ఉత్తర్వు మరియు శాశ్వత నిషేధం ప్రాధమిక నిషేధం అనేది విచారణకు ముందు పార్టీకి ఇవ్వబడుతుంది. పూర్తి విచారణ ఇంకా జరగనందున న్యాయస్థానాలు సాధారణంగా ఈ రకమైన నిషేధాన్ని జారీ చేయడానికి ఇష్టపడవు తప్పొ ఇది ఖచ్చితంగా అవసరం. మరియు ప్రాధమిక నిషేదం లేకుండా గొప్ప నష్టం జరగవచ్చు. మరోరకమైన నిషేదాన్ని తాత్కలిక నిరోధక క్రమం అంటారు. ఈ రకమైన నిషేధం సమయం మరియు పరిధిలో చాలా పరిమితం తాత్కలిక నిషేధం ఉత్తర్వు యొక్క ఉద్దేశ్యం ఏమిటంటే ప్రాధమిక నిషేధాన్ని మంజూరు చేయ్యాలా వద్దా అని నిర్ణయించడానికి ఈ విషయాన్ని సమీక్షించడానికి కోర్టుకు సమయం ఇవ్వడం మరోవైపు ఈ విషయానికి సంబం ధించి విచారణ తర్వాత శాశ్వత నిషేధం ఇవ్వబడుతుంది.

**ప్రాధమిక నిషేధం - తాత్కలిక నిరోధక ఉత్తర్వు :** తర్వాత శాశ్వత నిషేధాన్ని జారీ చేయవచ్చు. శాశ్వత నిషేధం మంజూరు చేయబడితే పార్టీ చర్యను ఆపివేయాలి. లేదా శాశ్వతంగా ఒక నిర్దిష్ట మార్గంలో పనిచేయడం ప్రారంభించాలి. పరిష్కారం వరకు ఆస్తిని రక్షించడం ఈ పరిష్కారం చివరి వరకు ఈ ఆస్తి మొత్తాన్ని ట్రాక్ చేయడం ముఖ్యం ఇది కష్టం ముఖ్యంగా ఆస్తులు రెండు పేర్లలో లేకపోతే మీ మాజీ భాగస్వామి కోర్టు యొక్క ఉత్తర్వులను చుట్టు ముట్టడానికి మీ ఆస్తిని దాచడానికి అమ్మడానికి లేదా ఇవ్వడానికి ప్రయత్నించవచ్చు. మీ ఆస్తిని రక్షించడానికి మీరు చేయగలిగేవి ఉన్నాయి. ఉదా:- మినహాయింపు నిషేదాన్ని పొందడం ద్వారా షరతులు ల్యాండ్ టైటిల్స్ ,కార్యాలయాల్లో మీ ఆస్తిపై చట్టపరమైన నోటీసు మినహాయింపు మీకు ఆ ఆస్తిపై ఆశక్తి ఉందని హెచ్చరిక ప్రజలకు చెబుతుంది. ఇంజక్షన్ ఆర్డర్ తోలగించబడే వరకు ఆస్తిని అమ్మలేరు. కొనలేరు. ఈ విధానం ఎల్లప్పుడు సాధ్యం కాకపోవచ్చు. మీకు భూమిపై ఆశక్తి ఉందని ల్యాండ్ టైటిల్స్ కార్యాలయంలో రిజిస్ట్రార్‌ను తప్పక చూపించాలి. న్యాయస్థానం ఉత్తర్వు అనేది ఎవరైన కొన్ని పనులు చెయ్యకుండా ఆపుతుంది. ఆస్తులను విక్రయించకుండా నిరోధించడానికి కోర్టు నుండి నిషేధాన్ని పొందడం సాధ్యం అవుతుంది. మీ మాజీ భాగస్వామికి మీ ఉమ్మడి ఆస్తులలో భాగమైన ఆస్తులను అమ్మడం,బదిలి చేయడం లేదా ఇవ్వడం అని మీరు విశ్వసిస్తే మీరు వెంటనే చర్య తీసుకొవాలి.


**వై.వి. జగన్నాధరావు**
**ఎ.పి. స్టేట్ చైర్మన్**
**(అడ్మినిస్ట్రేషన్)**

## హ్యూమన్ రైట్స్ పేరు చెప్పి మిమ్ముల్ని ఇబ్బంది పెడుతున్నారా...? టోల్‌ఫ్రీకి ఫిర్యాదు చేయండి...!

హ్యూమన్ రైట్స్,హైదరాబాద్,డిశంబర్,2023 :- హ్యూమన్ రైట్స్ ప్రతినిధులని ఎవరైనా మిమ్ముల్ని ఇబ్బంది పెడుతున్నారా...? అయితే వెంటనే హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా టోల్‌ఫ్రీ నెంబర్‌కు **9505554666** నెంబర్‌కు ఫిర్యాదు చేయండి. ఆ వివరాలను ఒక కాగితంపై వ్రాసి లిఖితపూర్వకంగా మీరు ఫిర్యాదును ప్రతీ జిల్లాలో ఉన్న హెచ్ఆర్‌పిసిఐ ఛైర్మన్‌కు అందించండి. వారు మీకు సహాయం చేస్తారు. దానిపై లీగల్ కమిటి సభ్యులు వాటిని పరిశీలించి వెంటనే నేషనల్ ఛైర్మన్ ఆదేశాల మేరకు హెచ్ఆర్‌సి కమిషన్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసి వెంటనే న్యాయం జరిగేలా సంస్థ కృషిచేస్తుంది. అంతే కాకుండా వారి వివరాలను పత్రికాముఖంగా వారిపై కథనాలను ప్రచురపరుస్తాము. వాటిని నిరోధించే క్రమంలో హ్యూమన్ రైట్స్ పత్రిక సహాయపడుతుంది.

# ఉచిత పథకాలు ఇప్పుడు అవసరం లేదు...!

**హ్యూమన్ రైట్స్,కాకినాడ,డిశంబర్,2023 :-** తెలుగు రాష్ట్రాలు ఎదుర్కొన్న విపత్కర పరిస్థితులైన కరువు,ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా తెలుగు రాష్ట్రా ప్రభుత్వాలు అనుసరించిన తీరు వారు ప్రజలకు అందించిన ఉచిత పథకాలు అభినందనీయమైనవి. ఇందులో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి అభినందనీయులు. నిజానికి అభివృద్ధి చెందుతున్న దేశంలో ప్రజలు కష్టపడి వాళ్ళ కష్టర్జితంతో బ్రతకాలి. లేదా బ్రతకడానికి రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రకాల సదుపాయాలు కల్పించి వ్యక్తిగతంగా ఎవరికి వారు ఎదిగి ఇతరుల ఎదుగుదలకు కృషిచేసేలా ఉండాలి. అలా కాకపోతే ప్రజలు బద్ధకస్తులై వారు దేశాన్ని దోచుకుంటారు. ఉచితాలకు అలవాటు పడినవారు ఉచితాలకు ఆశపడి ప్రజలపైపడి దొచుకుంటారు. దీనివల్ల రాష్ట్రంలో అల్లకల్లోలం ఏర్పడుతుంది. క్రైం రేటు పెరిగిపోతుంది. ప్రజలు తమ భాధ్యతలను మర్చిపోయి తిని,త్రాగి కుటుంబాలు విచ్ఛన్నం అవ్వడానికి కారణం అవుతుంది. అనాటి కరోనా పరిస్థితుల్లో రాష్ట్ర ప్రజలను పట్టి పీడుస్తున్న తరుణంలో పనులు లేక బ్రతకడానికి ఆధారంలేక మరణమే శరణ్యం అనుకుంటున్న సమయంలో దేవుడిలా ఆదుకున్నారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్. ఆ తరువాత స్థానంలో తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ పథకాలు కూడా. కొవిడ్ ఆంక్షల నడుమ అనారోగ్యంతో ఉన్నవారి దగ్గర నుంచి ఖాళీగా ఇంట్లో ఉండేవారి వరకు ప్రతీ ఒక్కరూ తిండికి లోటులేకుండా కుటుంబాన్ని తండ్రి ఎలా పోషిస్తాడో అలా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ ఆపాత్ర పోషించారు. దీనిపై హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, మరియు హ్యూమన్ రైట్స్ మానవ హక్కుల పరిరక్షణ పత్రిక ప్రతినిధులు చేసిన సర్వేలో తెలిసిన నిజాలు ఏమిటంటే పల్లెటూర్లలో ఉన్న ప్రజల కన్నా, పట్టణాలలో ఉన్న కుటుంబాలు ఎక్కువగా ఈ పథకాల ద్వారా లబ్ధిపొంది క్షేమంగా ఉన్నారు. విచిత్రం ఏమిటంటే లాక్‌డౌవున్ వల్ల మధ్యతరగతి ప్రజలు అత్యంత పేదరికాని అనుభవించారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ చేస్తున్న పథకాలు అప్పుదున్న పరిస్థితుల్లో అమలు కాకపోతే కరోనా మరణాల కంటే పేదరికపు బలవంతపు మరణాలు ఎక్కువగా ఉండేవి. ఈ రోజు ఆంధ్రరాష్ట్ర ప్రజలకు జగన్ ఒక దేవుడిగా మారిపోయారు అంటే ఆయన అమలుచేసిన పథకాలే కారణం. ఇప్పుడు కరోనా ముగిసింది. ప్రజలు తేరుకున్నారు. ఇక ప్రజలకు ఉచిత పథకాలు అవసరంలేదు. ఒకవేళ ఈ పథకాలు ఇంకా కొనసాగితే అది ప్రభుత్వానికి చెడ్డపేరు, మరియు ప్రజలు తిని,అనుభవించి తిరుగుబాటు చేసే పరిస్థితులు రాకముందే ఈ పథకాలను అమలు యొక్క తీరుతెన్నులు మార్చి ప్రజలు కష్టపడి వాళ్ళ కాళ్ళపై నిలబడేలా చేతిపనులపై శిక్షణను ఇచ్చి ప్రతీ ఒక్కరికి ఆర్థికపరమైన సహాయ సహకారాలు,రాయితీలు కల్పించి, చిన్న,మధ్య పరిశ్రమలు ఏర్పాటు చేసుకొవడానికి బ్యాంకుల ద్వారా ఋణాలు కల్పించి ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న ఆర్థిక సహాయంను బ్యాంకు రుణాలను తీర్చుకోవడానికి కొద్ది నెలలపాటు సపోర్టు చేస్తే,రాష్ట్రంలో ఉన్న ప్రతీ ఒక్కరూ ఖాళీగా ఉండకుండా కష్టపడి పనిచేయడానికి,ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొని ధైర్యంగా జీవించడానికి ఉపకరిస్తుందనేది మేధావుల ఆలోచన. అంతేకాని కరోనా విపత్కర పరిస్థితుల నుండి బయటపడిన తరువాత కూడా ఇదే మాదిరి పథకాలు అమలు చేస్తే రాష్ట్ర ప్రజలను భ్రష్టుపడించడమే అవుతుందని కొంతమంది మేధావుల వాదన. ఏది ఏమైన ముఖ్యమంత్రి వైఎస్.జగన్ అమలు చేస్తున్న పథకాలు వాటి తీరు తెన్నులు అభినందించకమానలేము. కానీ ప్రజలే బహిరంగంగా ఉచితాలు ఎవరు ఇమ్మనే స్థాయి వెళ్ళిపోయారు.ప్రజల నాడీ,ప్రజల అభివృద్ధి,ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని ప్రజానాయకుడుగా మంచి నిర్ణయం తీసుకుని పది కాలాలు రాష్ట్ర ప్రజలకు సేవలు చేయాలని ప్రతీ ఒక్కరూ కోరుకుందాం.....

## బాలల హక్కుల పరిరక్షణ ప్రభుత్వానిదే : భార్గవి



**హ్యూమన్ రైట్స్, రాజమండ్రి, డిశంబర్,2023 :-** బాలల హక్కుల పరిరక్షణ ప్రభుత్వానిదే అని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా,ఉమెన్ అండ్ ఛైల్డ్ ప్రొటెక్షన్ సెల్ వైస్ ఛైర్‌పర్సన్ భార్గవి అన్నారు. రాజమండ్రిలో అనాథపిల్లల శరణాలయాలను పరిశీలించిన హెచ్‌ఆర్‌పిసిఐ న్యాయ విభాగ ఛైర్మన్ అహ్మద్ అలీ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఎక్కడైన బాలల వేధింపులకు గురైన, ఏదైనా ఆపద వస్తే వారిని కాపాడేందుకు ప్రభుత్వ యంత్రాంగంతోపాటు మా సంస్థ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పనిచేస్తుందన్నారు. కాకినాడ జిల్లా మహిళాభివృద్ధి సంస్థ కుడా బాలల రక్షణకు అన్నిరకాల చర్యలు తీసుకొవడానికి,టోల్ ఫ్రీ ఏర్పాటుచేసింది. ఎవరైనా ఆపదలో ఉంటే టోల్‌ఫ్రీ నంబర్ **1098**కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు.లేదా హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా టోల్ ఫ్రీ నెంబర్ **9505554666**కి తెలియజేయవచ్చున్నారు. నేటి బాలలే రేపటి పౌరులని వారిని ప్రతీ తల్లితండ్రులు తమ పిల్లలకు సమాజం పట్ల అవగాహన, దేశభక్తిని పెంపొందించే విధంగా ప్రొత్సహించి, మన దేశ సంస్కృతి,సాంప్రదాయాలను చిన్ననాటి నుంచి అలవాటు చేస్తే వారు పెద్దవారైయ్యాక దేశం కోసం,దేశ ప్రజల కోసం, దేశాభివృద్ధికి తోడ్పడతారని పేర్కొన్నారు.

# కొన్ని ముఖ్యమైన సెక్షన్లు తెలుసుకుందాం...

IPC సెక్షన్: 166 A ప్రకారం....: ఏదైనా సందర్భంలో మీరు ఫిర్యాదు నమోదు చేయడానికి పోలీసు స్టేషన్‌కి వెళ్లినప్పుడు ఏ పోలీసు అధికారి మీ పిర్యాదు నమోదు చేయడానికి నిరాకరించాలేరు...అతను అలాచేస్తే పై అధికారి పిర్యాదు చేయవచ్చు నేరం రుజువు అయితే కనీసం 6 నెలలు నుండి 1 సంవత్సరం వరకు జైలు శిక్ష లేదా ఉద్యోగం తొలగింపు సమస్యలు ఏదుర్కోవచ్చు...

CRPC సెక్షన్: 154 ప్రకారం....: FIR కాపీని ఫిర్యాదు దారునికి పోలీసులు ఉచితంగా ఇవ్వాలి....సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అన్ని FIRలను పట్టణ ప్రాంతంలో 24 గంటలలోపు మరియు గ్రామీణ ప్రాంతంలో 72 గంటలలోపు Onlineలో అప్ లోడ్ చేయాలి....

CRPC సెక్షన్: 160 ప్రకారం....:నోటి మాటల ద్వారా కాని ఫోన్ ద్వారా కాని విచారణనలో భాగంగా పోలీసు స్టేషన్‌కు రమ్మని హెచ్చరిస్తే లేదా భయపెడితే లేదా బలవంతం పెట్టిన, పోలీసు స్టేషన్‌కు రావాలి అని అన్నా.., నోటీసులు ఇవ్వనిది పోలీసు స్టేషన్‌కు వెళ్ళవలసిన అవసరం లేదు.... లేదా న్యాయవాది సలహ తీసుకొని వెళ్ళండి...

IPC సెక్షన్: 33 / సెక్షన్: 331 ప్రకారం....:నేరం ఒప్పుకొమని కొట్టడం కాని నేరం ఎలా చేశావో చెప్పమని కొట్టడం కాని చెస్తే సంబంధిత వ్యక్తిని మేజిస్ట్రేట్ ముందార హాజరు పరచిన్నప్పుడు పోలీసులు కొట్టిన్నారు అని మేజిస్ట్రేట్ గారికి తెలియజేసినప్పుడు మెడికల్ పరీక్ష అనంతరం నిజమని తెలితే సంబంధిత పోలీసు అధికారుల మీద కేసు నమోదు చేయడం జరుగుతుంది...

IPC సెక్షన్: 330/ప్రకారం....:పోలీసులు కొట్టినప్పుడు గాయాలు అయితే 10 సంవత్సరాలు శిక్ష మరియు కేసు నమోదు చేయడం జరుగుతుంది...

CRPC సెక్షన్: 161 (3) ప్రకారం....:స్టేట్మెంట్ లోని సాక్షులు వెల్లడించిన విషయాలు పోలీసులకు ప్రధానమైన సాక్ష్యంగా పరగనించబడవు..ఈ సెక్షన్ క్రింద పోలీసులకు ఒక వ్యక్తి ఏ కారణంగానైన అబద్ధపు సంగతులు చెప్పిన అతనిపై ఏటువంటి కేసు నమోదు చేయడానికి వీలు లేదు...కాని కోర్టులో దురుద్దేశ్యంతో తప్పుడు సాక్ష్యం చెప్పబడిన తప్పుడు సాక్ష్యంగా రుజువు అయిన వేరొకరిపై క్రిమినల్ చర్యలకు కారకులు అయితే మాత్రం తప్పుడు సాక్ష్యం చెప్పినవారు శిక్ష నుండి తప్పించుకోలేరు....IPC,U/S: 96,97,98 ప్రకారం...:ముఖ్యంగా ప్రతి వ్యక్తికి తనను తను కాపాడుకోవాలనే స్పృహ ఎప్పటికి ఉ ంటుంది..తనను తాను కాపాడుకోవడానికి (ఆత్మ రక్షణ) కోసం చేసే చర్య తీవ్రంగా పరగనించబడవు అని చట్టం స్పష్టంగా తెలియజేస్తుంది...

Police Act: 1861 సెక్షన్: 22 ప్రకారం....:ఏ పోలీసు అధికారి అయిన యూనిఫాంలో ఉన్నలేకున్నా డ్యూటీ చేయాల్సిందే,అంటే ఆ పోలీస్ అధికారికి ఎవరైనా కంప్లైంట్ చేసినప్పుడు... తను డ్యూటీలో లెనాని/ మీకు ఏలాంటి సహయం చేయలేను అని బాధితులకు చెప్పకూడదు...

## పోలీసులు ఈ సెక్షన్‌కు విరుద్ధంగా ప్రవర్తించడం చట్టరీత్య నేరం...

క్రిమినల్ కోడ్, సెక్షన్: 46 ప్రకారం...:6 గంటల తర్వాత మరియు ఉదయం 6 గంటల ముందు, భారత పోలీసులు ఎంత తీవ్రమైన నేరం చేసిన ఏ మహిళను అయిన అరెస్టు చేయలేరు...పోలీసు అలా చేస్తే అరెస్టు చేసిన పోలీసు అధికారిపై ఫిర్యాదు చేయవచ్చు... ఇది పోలీసు అధికారి ఉద్యోగానికి హనికల్గించవచ్చు...

IPC సెక్షన్: 498: ప్రకారం....:ఒక మహిళ యెక్క భర్త లేడా ఆమె బంధువులు, ఆమెకు హింసకు గురిచేస్తే నిజమని కోర్టు విచారణలో తెలిస్తే 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు జరిమాని పడవచ్చు.... IPC సెక్షన్: 498 ప్రకారం....:భార్య, భర్త మీద తప్పుడు కేసు పెట్టిన కోర్టు విచారణ అనంతరం కోర్టులో కేసు కొట్టివేయబడితే భర్త విడాకులు కోరవచ్చు.... 1) Cruetity. 2) Mentalillness. క్రింద విడాకులు మంజూరు చేయాలని సుప్రీంకోర్టు Civil Appeal No.8871/ 2019. SLP(Civil) 1981/2019. పేర్కొన్నది.....

భారత శిక్షాస్మృతి, సెక్షన్: 506 ప్రకారం....:ఏ వ్యక్తి అయిన క్రిమినల్ బెదిరింపులకు పాల్పడినా నేరానికి 2 సంవత్సరాలు జైలుశిక్ష లేదా జరిమాన లేదా రెండు విధించబడాతాయి....

సెక్షన్: 420 ప్రకారం....:డబ్బు మోసం, బప్పందాని ఉల్లంఘించడం, మోసం చేసే ఉద్దేశ్యంతో ఏదైనా విలువైన పత్రాని ఫోర్జరీ సంతకాలు చేయడం లేదా వ్యక్తికి నష్టం కల్గించడం చేస్తే నమోదు చేయవచ్చు...ఈ విభాగం క్రింద 7 సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు జరిమానా ఉంటుంది.



**సుమన్ చంద్ర**
**డిస్ట్రిక్ట్ చైర్మన్**
**విశాఖపట్నం**

## ఎన్నికల పోటీకి కనీసం 18 సం॥రాలకు తగ్గించాలి

**హ్యూమన్ రైట్స్,ఢిల్లీ,డిశంబర్,2023 :- దేశంలో లోక్‌సభ,శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వయోపరిమితి తగ్గించాలని న్యాయ సిబ్బంది వ్యవహారాల స్థాయి సంఘం పేర్కొంది. ప్రస్తుతం లోక్‌సభ,అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులకు 25 ఏళ్లు ఉండాలి. మన దేశంలో 18 సంవత్సారాలు వచ్చిన ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును పొందడానికి అర్హులు. ఈ క్రమంలో లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి ఇప్పుడున్న 25 ఏళ్ల వయోపరిమితిని 18 ఏళ్లకు తగ్గించాలంటూ పార్లమెంటరీ కమిటీ సిఫార్సు చేసింది.**

# మానవ హక్కుల సార్వత్రిక ప్రకటన యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ ఆవిర్భావం

మానవహక్కుల సార్వత్రిక ప్రకటన (యుడిహెచ్ఆర్)ను ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 1948లో స్వీకరించింది. ఇది పాక్షికంగా రెండవ ప్రపంచ యుద్ధం యొక్క దురాగతాల కారణంగా జరిగింది. యుడిహెచ్ఆర్ అనేది నిర్దిష్ట నిర్ణయం కాకపోయినా, దానిని ప్రస్తుతం జాతీయ మరియు ఇతర న్యాయసభల ద్వారా తగిన పరిస్థితులలో అంతర్జాతీయ సంప్రదాయ చట్టంగా బలపడిందని కొందరు భావిస్తారు. యుడిహెచ్ఆర్ సభ్యదేశాలను ఎన్నో మానవ ,పౌర ఆర్థిక మరియు సామాజిక హక్కులకు ప్రోత్సాహం ఇవ్వమని కోరుతుంది. ఈ హక్కులను "స్వేచ్ఛ, న్యాయం మరియు శాంతిని ప్రపంచంలో స్థాపించే పునాది"లో భాగంగా చెబుతుంది. ప్రభుత్వం మరియు పత్రికారంగం కలిసి హక్కులు – కర్తవ్యం ద్వైదీభావం నమూనాను అనుసరించి పౌరులపై తమ హక్కులతోపాటు కర్తవ్యాలను అమలు చేసే ప్రవర్తనను పరిమితం చేసే దిశగా ఏర్పడిన మొట్టమొదటి అంతర్జాతీయ చట్టబద్ధమైన ప్రయత్నమే ఈ ప్రకటన. యుడిహెచ్ఆర్ నిర్మాణం 1947లో అంతర్జాతీయ హక్కుల బిల్లు గురించి చర్చించిన మాజీ ప్రథమ మహిళ ఎలెయనార్ రూజ్వెల్ట్ అధ్యక్షతన ఏర్పడిన మానవ హక్కుల కమిషన్ సభ్యులచే జరిగింది. కమిషన్ సభ్యులు వెనువెంటనే సదరు హక్కుల బిల్లు రూపం, మరియు దాని అవశ్యకత, లేదా ఎలా అమలు చేయాలన్న విషయాలపై అంగీకారం తెలుపపోయినా.... ఈ కమిషన్ అటుపై యుడిహెచ్ఆర్ నిర్మాణం మరియు అనుబంధ ఒడంబడికలు రూపొందించసాగింది. ఈ రూపకల్పన పూర్తి కాకముందే యుడిహెచ్ఆర్ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇందులో ప్రకటన యొక్క నిబంధనలు పీఠిక యొక్క సాధారణ నియమాలను అనుసరించి నిర్మించబడ్డాయి. గౌరవం,స్వేచ్ఛ,సమానత్వం మరియు సౌభ్రాతృత్వం యొక్క మౌలిక సూత్రాలు సైతం మొదటి రెండు నిబంధనలలో ఉండేలా, అటుపై వ్యక్తుల హక్కులు, వ్యక్తులకు పరస్పర సంబంధంతో ఉండే హక్కులు. ఆధ్యాత్మిక, ప్రజా మరియు ఆర్థిక,సామాజిక మరియు సాంస్కృతిక హక్కులు వరుసగా వచ్చేలా డిజైన్ చేయబడింది. కాస్సిన్ అభిప్రాయం ప్రకారం ఈ చివరి మూడు నిబంధనలు హక్కులను అవి పొందవలసిన పరిమితులు, కర్తవ్యాలు మరియు సామాజిక మరియు రాజకీయ క్రమంలో చెబుతాయి. పీఠిక యొక్క మూడవ నిబంధనలో చెప్పిన విధంగా ఏదో ఒక మాధ్యమం ద్వారా యుడిహెచ్ఆర్‌లోని హక్కులను చట్టబద్ధంగా అమలు చేయాలని, హాంఫ్రి మరియు కాస్సిన్ ప్రయత్నించారు.

యుడిహెచ్ఆర్ లో కొంతభాగం అన్ని ఖండాలు మరియు అన్ని ప్రధాన మతాల ప్రతినిధులతో కూడిన మానవ హక్కులపై అంతర్జాతీయ నిపుణుల సమితిచే, మరియు మహాత్మగాంధీ వంటి నాయకులను సంప్రదించి పరిశోధన తరువాత వ్రాయబడింది. పౌర,రాజకీయ,ఆర్థిక,సామాజిక మరియు సాంస్కృతిక హక్కుల చేర్పు అన్ని మానవ హక్కులూ అవిభాజ్యమని మరియు చెప్పబడిన విభిన్న రకాల హక్కులు అనివార్యంగా పరస్పరం సంబంధం కలిగి ఉంటాయన్న భావన వలన సంభవించింది. ఈ విధానాన్ని అప్పుడు ఏ సభ్య రాష్ట్రాలూ వ్యతిరేకించలేదు.. ఈ ప్రకటనను ఏకగ్రీవంగా బైలోరష్యన్ ఎస్.ఎస్.ఆర్. జెకోస్లోవేకియా, పోలాండ్,సౌది అరేబియా, ఉక్రేనియన్ ఎస్ఎస్ఆర్, దక్షిణాఫ్రికా యూనియన్,యుఎస్ఎస్ఆర్,యూగోస్లేవియాలు ఆమోదించాయి. కానీ ఈ విధానం అనంతరం యుడిహెచ్ఆర్ గణనీయమైన సవాళ్ళను ఎదుర్కొంది. ఆర్థిక హక్కుల కన్నా మానవహక్కులు ప్రాథమికమైనవా.? అన్న చర్చ ఇప్పటికీ ఆ సవాళ్ళలో భాగంగా కొనసాగుతూ ఉంది. ఆర్థిక హక్కులు సిద్ధాంతపరంగా లేదా ఆర్థిక సిద్ధాంతాలలో గుర్తింపు పొందాలనేది కూడా చర్చలో చోటు చేసుకుంటుంది. ఆర్థిక హక్కులు అనేవి నిర్బంధ విధులకు సంబంధించిన విషయాలా..? మరియు అటువంటి హక్కులపై ఏకాభిప్రాయం లేకపోవడం వలన రాజకీయ పౌర హక్కుల ప్రాబల్యం సన్నగిల్లుతుందా..? అన్నది చర్చించబడింది. సాంఘీక ఆర్థిక విధానాలను స్వీకరించడం లేదా అమలు చేయడం కొరకు కావలసిన మాధ్యమాలు పౌర–రాజకీయ హక్కులకు అవసరమైన మాధ్యమాల కన్నా భిన్నమైనవని అందరూ అంగీకరించి స్పష్టంగా గుర్తించారు.




**శ్రీమతి మాలతీ లత**
**నేషనల్ ప్రెసిడెంట్**
**హ్యూమన్ రైట్స్ ప్రొటక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా**


## వివక్షతో ట్రాన్స్ జెండర్ల హక్కులకు విఘాతం ఏపీ లీగల్ సర్వీసెస్ అథారిటీ

హ్యూమన్ రైట్స్,అమరావతి,డిశంబర్,2023 :–సమాజంలో కొనసాగుతున్న వివక్ష కారణంగా ట్రాన్స్‌జెండర్ల (లింగ మార్పిడి) మనుగడ ప్రభావితం కావడంతో పాటు ప్రాథమిక హక్కులను సైతం కోల్పోతున్నారని ఏపీ లీగల్ సర్వీసెస్ అథారిటీ మెంబర్ సెక్రటరీ, న్యాయమూర్తి ఎం.బబిత ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాన్స్‌జెండర్ హక్కులపై శనివారం విజయవాడలోని హోటల్‌లో సదస్సు నిర్వహించారు. వాలంటరీ హెల్త్ సర్వీసెస్, ఏపీ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ (ఏపీ శాక్స్), ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. న్యాయమూర్తి బబిత మాట్లాడుతూ... సమాజంలో ట్రాన్స్‌జెండర్లను మూడో వర్గంగా గుర్తిస్తూ సుప్రీంకోర్టు చారిత్రక తీర్పునిచ్చిందన్నారు. అయినప్పటికి ఈ వర్గానికి తమ హక్కులను కాపాడుకునేందుకు చట్టపరమైన మార్గాలపై సరైన అవగాహన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 'లింగ మార్పిడి వ్యక్తుల పరిరక్షణ బిల్లు–2019' ప్రకారం విద్య, ఉద్యోగం, గృహం ఆరోగ్య సంరక్షణతో పాటు అన్ని సేవల్లోనూ వారిపై వివక్షణను నిషేదించాలని తెలిపారు. తమ హక్కులపై చైతన్యవంతం కావలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు ట్రాన్స్‌జెండర్లు తమ వ్యక్తిగత అనుభవాలను పంచుకున్నారు. వాలంటరీ హెల్త్ సర్వీసెస్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎ. విజయరామన్, సీనియర్ సిటిజన్స్ అండ్ ట్రాన్స్‌జెండర్స్ సంక్షేమశాఖ విభాగం నుంచి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మానవ హక్కుల పరిరక్షణ చట్టం 1993- నిర్వచనాలు...!

ప్రాథమిక (ప్రిలిమినరీ)

**1. సంగ్రహ నామము, పరిధి, ప్రారంభం!**

1. ఈ చట్టాన్ని మానవ హక్కుల పరిరక్షణ చట్టం,1993అంటారు.

2. ఈ చట్టాన్ని భారతదేశానికంతటికీ వర్తిస్తుంది. జమ్మూకాశ్మీర్ రాష్ట్రానికి వర్తించే రాజ్యాంగంలోని ఏడవ షెడ్యూల్‌ని లిస్ట్ 1 లేక లిస్ట్ 2 లో పేర్కొన్న విషయాలన్నింటికి కూడా ఈ చట్టం వర్తిస్తుంది.

3. ఈ చట్టాన్ని భారతదేశ పార్లమెంట్ తయారు చేసింది. ఈ చట్టాన్ని జనవరి 8–1994రోజున తయారు చేశారు. సెప్టెంబర్ 28–1993 రోజు నుంచి అమల్లోకి వచ్చేట్టుగా ఈ చట్టాన్ని తయారు చేశారు.

**2. నిర్వచనాలు :**

**అధ్యక్షులు అంటే ఎవరు (1బి)**

జాతీయ కమిషన్ అధ్యక్షులను (ఛైర్‌పర్సన్) లేక రాష్ట్ర కమిషన్ అధ్యక్షులను వాటికి వర్తించినంత వరకు వాటి అధ్యక్షులు అంటారు.

**కమిషన్ అంటే ఏమిటి (1సి)**

ఈ చట్టంలోని సె.3 ప్రకారం ఏర్పాటు చేయబడిన కమిషన్ని జాతీయ మానవ హక్కుల కమిషన్ అంటారు.

**మానవ హక్కులంటే ఏమిటి (1డి)**

భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులలో పొందుపరచి అబయమీయబడిన వ్యక్తి జీవితం, స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, సమానత్వం గౌరవం లేక యింకా అంతర్జాతీయ ఒప్పందాలలో పొందు పరచి భారతదేశ కోర్టులలో అమలు పరిచే అవకాశం వున్న ఈ హక్కులన్నీ మానవహక్కులే.

**మానవ హక్కులంటే –** వ్యక్తి జీవితం, స్వాతంత్ర్యం, సమానత్వం గౌరవం భారత రాజ్యాంగంచే అభయం ఈయబడి, అంతర్జాతీయంగా పొందుపరచబడి, ఒప్పందాలలో భారతదేశ కోర్టులలో అమలుపరిచే అవకాశం వున్న హక్కులు.

**మానవ హక్కుల కోర్టులంటే ఏమిటి (1ఇ)**

ఈ చట్టంలోని సె.30 ప్రకారం ఏర్పాటు చెయబడిన కోర్టులని మానవ హక్కుల కోర్టులంటారు.

**మైనారిటీ జాతీయ కమిషన్ అంటే ఏమిటి (1హెచ్)**

మైనారిటీ జాతీయ కమిషన్ చట్టం, 1992లోని సె.3 ప్రకారం ఏర్పాటైన సంస్థని మైనారిటీ జాతీయ కమిషన్ అంటారు.

**షెడ్యూల్డ్ కులాల, జాతుల జాతీయ కమిషన్ అంటే ఏమిటి (1ఐ)**

రాజ్యాంగంలోని అర్టికల్ 338లో పేర్కొన్న కమిషన్ షెడ్యూల్డు కులాల, జాతుల జాతీయ కమిషన్ అని అర్థం.

**మహిళా జాతీయ కమిషన్ అంటే ఏమిటి (1జె)**

మహిళా జాతీయ కమిషన్ చట్టం, 1990లోని సె.3 ప్రకారం ఏర్పాటు చేయబడిన మహిళా జాతీయ కమిషన్ అని అర్థం.

**రాష్ట్ర కమిషన్ అంటే ఏమిటి (1 ఎన్)**

ఈ చట్టంలోని సె.21 ప్రకారం ఏర్పాటు చేయబడి కమిషన్ని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ అంటారు.



**డా॥ బైపురెడ్డి గిరిబాబు**
**గౌరవ అధ్యక్షులు** HRPCI

## మీరు తెలుసుకోవాలని

**లెస్బియన్,గే,బైసెక్సువల్,ట్రాన్స్జెండర్ (ఎల్‌జిబిటి) హక్కులు**

ఎల్‌జిబిటి హక్కులు అనేవి లైంగిక ధోరణి,లింగ ఆస్తిత్వం,లేదా లింగ వ్యక్తీకరణకు సంబంధించిన హక్కులు. **77** దేశాలలో స్వలింగ సంపర్కం అనేది నేరం, ఇందుకు వీటిలోని ఏడు దేశాలలో మరణశిక్ష విధిస్తారు. ముఖ్యంగా శారీరక లేదా మరణ దండన ఉండే దేశాలలో వ్యక్తిగత, అంగీకార, వయస్కుల లైంగిక సంబంధాలను చట్టబద్ధం చేయడం అనేది ఎల్‌జిబిటి మానవహక్కుల సమర్ధకుల ప్రధాన లక్ష్యం. ఇతర సమస్యలు ఈ క్రింద చెప్పబడ్డాయి. కానీ వీటికి మాత్రమే పరిమితం కావు. స్వలింగ సంబంధాలకు ప్రభుత్వ గుర్తింపు, ఎల్‌జిబిటి అమలు, లైంగిక ధోరణి మరియు సైన్యసేవ, వలస సమానత్వం, తారతమ్య– వ్యతిరేక చట్టాలు, ఎల్‌జిబిటి ప్రజలకు ప్రతిగా హింసతో కూడిన నేర చట్టాలు, స్త్రీ– స్వలింగ సంపర్క వ్యతిరేక చట్టాలు,మరియు స్వలింగ–కార్యకలాపాలకు సమాన అంగీకార వయస్సు. ఎల్‌జిబిటి హక్కులపై ఒక ప్రపంచ శాసనపత్రం 'యోగ్యకర్త విధానాలు ' **29** సూత్రాల పథకంగా చెప్పబడింది. దీని రచయితలు తాము అంతర్జాతీయ మానవహక్కుల చట్టం విధానాలను ప్రయోగిస్తారని, మరియు ఎల్‌జిబిటి ప్రజల అనుభవాలకు అనుగుణమైన పరిస్థితుల నుండి స్ఫూర్తిని పొందుతామని చెప్పారు. ఈ విధానాలను ఒక ఐక్యరాజ్యసమితి సభలో న్యూయార్క్‌లో నవంబర్ **7, 2007**నాడు అర్జెంటినా, బ్రెజిల్ మరియు ఉరుగ్వే సహా–సమర్పణలో ప్రతిపాదించడం జరిగింది. ఈ విధానాలు హింస,నేర దృక్కోణం మరియు మరణ దండనపై దృష్టిపెట్టే ఫ్రెంచ్ ప్రతిపాదిత లైంగిక అస్తిత్వంపై యున్ ప్రకటనలపై ప్రభావం చూపాయని చెబుతారు, మరియు ఇందులో స్వలింగ వివాహం లేదా ఒక కుటుంబాన్ని ప్రారంభించే హక్కు గురించి వివరించలేదు. ఈ ప్రతిపాదనను ఐక్యరాజ్యసమితి యొక్క **192** సభ్యదేశాలలో **67** అంగీకరించాయి. వీటిలో అన్ని ఈయు దేశాలు మరియు సంయుక్త రాష్ట్రాలు ఉన్నాయి. ఈ ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ ఒక ప్రత్యామ్నాయ వాదనను సిరియా ప్రారంభించింది. మరియు అరబ్ సమాఖ్యలోని అన్ని **27** దేశాలు, అంతేకాక ఇరాన్ మరియు ఉత్తర కొరియాతో పాటుగా,దీనికి **57** సభ్యదేశాలు అంగీకారం తెలిపారు.

# న్యాయ సేవా సంస్థలు-2



ఉచిత ఫోన్ నం. 1800-4252-999.

**సుప్రీంకోర్టు న్యాయసేవా కమిటీ :** సభ్య కార్యదర్శి, 109, లాయర్స్ ఛాంబర్స్, పోస్టాఫీస్ వింగ్, సుప్రీంకోర్టు ఆవరణ, కొంత్తఢిల్లీ - 110 001, ఫోన్ : 011-23388313, 2381257.

**జాతీయ న్యాయ సేవా సంస్థ :** సభ్య కార్యదర్శి, 12,11, జామ్‌నగర్ హౌస్, షాజహాన్ రోడ్, కొత్తఢిల్లీ-110 011, ఫోన్ 011-23386176, 23382778, ఫాక్స్ : 011-23382121, పోస్ట్‌బాక్స్ నెం. 5426, పోస్ట్ బాగ్ నెం. 2.

**సంవత్సరాదాయం 50,000 నుండి 1,20,000 మధ్యనున్నవారు :**

Member secretary, Supreme Court, MIG Legal Aid Committee, 109, Lawyers Chambers, S.C. Compound, Tilak Marg, N.D`1.

**లోక్ అదాలత్‌లలో పరిష్కరింపబడే కేసులు:**

పెళ్ళిసంబంధమైన కేసులు,
మోటారు వాహనాల ప్రమాదాల కేసులు,
సివిల్ కేసులు,
రాజీకి వైన నేరపూర్వకమైన కేసులు,
కార్మిక వివాదలు,
బ్యాంకు వసూలు కేసులు,
మొబైల్ సెల్యూలర్ కంపెనీలతో వివాదాలు,
భూసేకరణ కేసులు,
ఫింఛను కేసులు,
పనివారల నష్టపరిహార వ్యవహారాలు,
వినియోగదారుల కేసులు,
గృహనిర్మాణం మరియు మురికి వాడల పరిష్కార కేసులు,

**శాశ్వత లోక్ అదాలత్‌లు :** హైదరాబాదు, కరీంనగర్, గుంటూరు, విశాఖపట్టణం, చిత్తూరు, కడపలలో ఏర్పాటు చేస్తున్నారు.

హైదరాబాదులో మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్టు (నాంపల్లి), మూడో అంతస్తు, 94409-01039, 23442499.

(ఆం.ప్ర రాజపత్రం నెం. 668, తేది 23.11.2006)


ఫాం.నం. III ఉచితంగా లభిస్తాయి.

రోడ్డు, రవాణా, నీటి సరఫరా, పోస్టల్, విద్యుత్తు, పారిశుద్ధ్యం, వైర్యం విడాకులు, టెలిఫోన్, బీమా, బ్యాంకులు, తదితర ఆర్థిక సంస్థల సేవా వివాదాలపై ఈ అదాలత్‌ల్లో న్యాయం పొందవచ్చు. ఇక్కడ పరిష్కారమయ్యే కేసులపై ఎక్కడా అప్పీలు చేయడానికి వీల్లేదు రు.10 లక్షల లోపు వివాదమున్న సమస్యలపై కేసులను ఈ అదాలత్‌లు పరిష్కరిస్తాయి. ఇందులో సంబంధింత శాఖలో గతంలో పనిచేసిన, లేదా అనుభవం ఉన్న వ్యక్తితోపాటు మరో సభ్యుడు, జిల్లా జడ్జి స్థాయి న్యాయమూర్తి సభ్యులుగా ఉంటారు. కేసును దాఖలు చేయడానికి ఎలాంటి ఫీజు ఉండదు. న్యాయవాది అవసరం అంతకంటే ఉండదు. ఒకవేళ తెచ్చుకున్నా అభ్యంతరమేమీ ఉండదు.

**ప్రజా న్యాయ పీఠం** (లోక్‌అదాలత్)లో అర్జీలు తెలుగులో సమర్పించవచ్చు. అవార్డు ఉత్తర్వులు, ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులో నిర్వహిస్తారు.

చైర్మన్, ఫోన్ : 24610327, పెన్షనర్ల శాశ్వత లోక్ అదాలత్, 4-5-958,959, రెండో అంతస్తు, సుల్తాన్ బజార్, హైదారాబాద్-95, (ఏ.జి. ఆఫీస్ హెల్ప్‌లైన్ - 040-23231212, అకౌంటెంట్ జనరల్.

**Raja amesh**
**State Chairman**
**(Admn.) HRPCI**



## పోలీసులు ఫోన్ చేస్తే తీసుకోవలసిన చర్యలు

**అరెస్ట్ చేసిన తరువాత పోలీస్ వారికి ప్రజలను కొట్టే అధికారం లేదు. ఒకవేళ మిమ్మల్ని కొడితే పోలీస్ ఆక్ట్ 1861సెక్షన్ 29 ప్రకారం ఆ పోలీస్ అధికారికి 3నెలల జైలుశిక్ష లేదా జరిమానా లేదా జరిమానా మరియు శిక్ష వేయవచ్చు. అరెస్ట్ చేసిన క్షణం నుండి కోర్ట్‌లో ప్రవేశపెట్టేదాకా మీ పూర్తి బాధ్యత రక్షణ ఒకవేళ మీకు ఏమి జరిగిన పూర్తి బాధ్యత పోలీస్ వారిదే అందుకే అరెస్ట్ చేసే సమయంలోనే మెమో ఆఫ్ అరెస్ట్(పేపర్) వ్రాయించాలి. సిఆర్‌పిసి సెక్షన్ 41బి,సి,డి ప్రకారం మీద రాయమని అడగాలి ఎలా అంటే నేను పలానా పోలీస్ అధికారిని పలానా వ్యక్తిని పలానా నేరం కింద అరెస్ట్ జరుగుతుంది ఆ సమయంలో అరెస్ట్ చేయబడిన వ్యక్తి ఆరోగ్య పరిస్థితి అతనికి ఏమైనా స్వల్ప లేదా తీవ్ర గాయాలు ఉన్నాయా అతని దగ్గర వుండే వస్తువులు మొత్తం పేపర్‌లో రాసి అతని బంధువులు లేదా శ్రేయోభిలాషులు లేదా సమాజంలో మంచి పేరు ఉన్న వ్యక్తి సంతకం,అరెస్ట్ చేసే పోలీస్ అధికారి సంతకం, అరెస్ట్ చేసిన వ్యక్తి యొక్క సంతకం కూడా ఖచ్చితంగా పేపర్‌లో రాయాలి దీన్నే మేమో అఫ్ అరెస్ట్ అంటారు. అరెస్ట్ చేసిన 24 గంటలోపే మెజిస్ట్రేట్ లేదా కోర్టులో ఖచ్చితంగా ప్రవేశపెట్టాలి. ఏ పోలీసు అయినా మిమ్మల్ని స్టేషన్‌కి రండి అని ఫోన్ చేస్తే ముందు ఆ అధికారిని ఇలా అడగండి సిఆర్‌పిసి సెక్షన్ 169,170,50,ల ప్రకారం నోటీసులు సర్వ్ చేయమని వినయంగా కోరుచున్నాను అని చెప్పండి. లేదా వారు ఫోన్ చేసిన మొబైల్ నంబర్‌కు మెసేజ్ చెయ్యండి. వివిధ హైకోర్టులలో అరెస్టు సమయంలో సంబంధిత పోలీసు అధికారులు కొట్టడం జరిగింది. వారి మీద రిట్స్ వేయడం జరిగింది. వివిధ కోర్టులు శిక్ష వేయడం జరిగింది.**

# ఆర్థిక,సామాజిక మరియు సాంస్కృతిక హక్కుల వర్గీకరణ

**1.ఆశావహం:**దీని అర్థం ఇవి ప్రభుత్వం ద్వారా కార్యశీలక హోదా పొందడం అవసరం ప్రభుత్వం కేవలం హక్కుల అతిక్రమణను నివారించాలి అనడానకి వ్యతిరేకంగా)

2.వనరు - ప్రధానం - అంటే ఇవి ఖరీదైనవి మరియు అందించడం కష్టమైనవి.

3.ప్రగతిశీలం- అంటే ఇవి అమలు కావడానికి గణనీయమైన సమయం పడుతుంది.

4.అస్పష్టం-అంటే వీటిని పరిమాణాత్మ కంగా కొలవడం అసాధ్యం, మరియు ఇవి తగినతంగా లభించాయా అన్నది నిర్ణయిండం కష్టం.

5.సిద్ధాంతపరంగా విభాజ్యం.., రాజ కీయం- అంటే దేనిని హక్కుగా చెప్పవచ్చు అన్న విషయంపై ఏకాభిప్రాయం ఉండదు. సామ్యవాదం,పెట్టుబడిదారీతనానికి విరుద్ధం.

6.న్యాయపరిధిలో లేనివి - అంటే అవి అందించడం,లేదా వాటి అతిక్రమణను ఒక న్యాయస్థానంలో నిర్ణయించడం అసాధ్యం. **7.ఆశయాలు లేదా లక్ష్యాలు:**-నిజమైన 'చట్టబద్ధమై' హక్కులకు విరుద్ధంగా చేసిన వర్గీకరణ ఇది.

### పౌర మరియు రాజకీయ హక్కుల వర్గీకరణ

1.నిరాశాజనకం-అంటే ప్రభుత్వం ఎలాంటి చర్య తీసుకోకపోవడం ద్వారా వాటిని కాపాడుతుంది. 2.మూల్య రహితం, 3. తక్షణం-అంటే ప్రభుత్వం నిర్ణయించిన తక్షణమే అందించడం సాధ్యం. 4.నిర్థిష్టం - అంటే అవి అందించడం గురించి తెలుసుకోవడం మరియు వాటిని కొలవడం సులభం 5. సైద్ధాంతికం కానివి,మరియు రాజకీయం కానివి. 6.పెట్టుబడిదారీ. 7.న్యాయపరిధిలోనివి, 8.నిజమైన 'చట్టబద్ధమైన'హక్కులు.

### భావి తరాలకు కల్పించాల్సి మానవ హక్కులు

1997లో యుఎన్ఈఎస్‌సిఓ భావితరం పట్ల ప్రస్తుత తరం యొక్క బాధ్యతల ప్రకటనను స్వీకరించింది. ఈ ప్రకటనలో పర్యావరణ రక్షణ, మానవ జన్యునిర్మాణం, జీవవైవిధ్యం, సాంస్కృతిక వారసత్వం,శాంతి,అభివృద్ధి,మరియు విద్య వంటి వివిధ రకాల విషయాలు ఉన్నాయి. ఈ పీఠికలో ప్రపంచ సాంస్కృతిక మరియు సహజ వారసత్వ పరిరక్షణ సమావేశం (యుఎన్ఈఎస్‌సిఓ 1972), వాతావరణ మార్పుపై ఐక్యరాజ్యసమితి నిర్మాణ సమావేశం మరియు జీవవైవిధ్యంబీపై సమావేశం (1992), పర్యావరణం మరియు అభివృద్ధిపై రియో ప్రకటన (పర్యావరణం మరియు అభివృద్ధిపై యున్ సమావేశం 1992). వియన్నా ప్రకటన మరియు కార్యాచరణ ప్రణాళిక (మానవ హక్కులపై ప్రపంచ సమావేశం,1993). లాంటివి పొందుపరచబడ్డాయి. వర్తమాన మరియు భవిష్యత్తు తరాల కొరకు ప్రపంచ పర్యావరణ పరిరక్షణకు సంబంధించి 1990వ సం. నుండి స్వీకరించిన ఎన్నో యున్ జనరల్ అసెంబ్లీ నిర్ణయాలతో పాటుగా వివిధ అంతర్జాతీయ సాధనాలలో చెప్పబడిన భవిష్యత్తు తరాల పట్ల ప్రస్తుత తరాల బాధ్యతలను ఈ పీఠిక గుర్తు చేస్తుంది. కొన్ని ప్రత్యేక హక్కులను కూడా ఈ డిక్లరేషన్‌లో ప్రస్తావించడం జరిగింది. అవి

1.లెస్బియన్,గే,బైసెక్సువల్, ట్రాన్స్జెం డర్(ఎల్‌జిబిటి) హక్కులు

2.వాణిజ్యం

3.నీరు,

4.నేరము శిక్ష,

5.భ్రూణ హక్కులు,


6.ప్రత్యుత్పత్తి హక్కులు,

7.ఐసిటి మరియు మానవహక్కులు.

## ఎన్నికల్లో పోటీ చేయడం ప్రాథమిక హక్కు కాదు : సుప్రీంకోర్టు

హ్యూమన్ రైట్స్,న్యూఢిల్లీ,డిశంబర్,2023 :-ఎన్నికల్లో పోటీ చేయడం ప్రాథమిక హక్కు.చట్టపరమైన హక్కు పరిధిలోకి సుప్రీంకోర్టు పేర్కొంది. ఆ మేరకు వాదించే హక్కు ఎవరికి లేదని స్పష్టం చేసింది. ఎన్నికల్లో పోటీ చేయడం అనేది శాసనం ద్వారా అమలైయే హక్కు మాత్రమే. ఎన్నికల స్వభావమును బట్టి అభ్యర్థిని బలపరిచే ప్రతిపాదించేవారికి సంబంధించిన విధినిషేదాలు నియమనిబంధనలు ప్రజాప్రాతినిధ్య చట్టం ఎన్నికల నిర్వహణలో స్పష్టంగా పొందుపరచిఉన్నాయని గుర్తుచేసింది.ప్రపోసల్ లేని కారణంగా రాజ్యసభ ఎన్నికలలో పోటీకి తనను అనుమతించకపోవడాన్ని సవాలు చేస్తూ ఒక వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్ కొట్టివేసింది. తన ప్రాథమిక హక్కును హరించడమేనన్న వాదనను త్రోసిపుచ్చింది.

**P. Sandeep**
**State Chairman (AP)**
**HRPCI**



# ప్రాథమిక హక్కుకు మిగిలిన హక్కులకు తేడా ఏమిటి..?

ప్రాథమిక హక్కులు రాజ్యాంగం యొక్క మౌలిక స్వరూపంలో భాగంగా పరిగణింపబడతాయి. ఈ స్వరూపాన్ని మార్చే అధికారం పార్లమెంటుకు కూడా లేదు. ప్రాథమిక హక్కులు అంత శక్తివంతమైనవి. వీటికి ఇతర చట్టాలన్నిపైన అధిక్యత ఉంటుంది. ఏ చట్టమైన వీటికి భంగం కలిగించేట్లుంటే – న్యాయ సమీక్షలో 'అధికార పరిధుల అతిక్రమణ' (అల్ట్రావైరీజ్ అనే లాటిన్ పదం వాడతారు.)గా సుప్రీంకోర్టు నిర్ధారించి కొట్టివేసింది. మిగిలిన హక్కులను పార్లమెంటు ఇష్టానుసారం రద్దు చేయవచ్చుగానీ ప్రాథమిక హక్కులను అంత సులభంగా తాకలేదు. వీటికి సుప్రీంకోర్టు,హైకోర్టు రక్షకులుగా ఉంటాయి. పౌరులు నేరుగా సుప్రీంకోర్టును ఆశ్రయించి తన ప్రాథమిక హక్కులు కాపాడుకోవచ్చు. ఉదాహరణకు ఎవరైనా వ్యక్తిని అక్రమంగా నిర్బంధిస్తే, వారి సన్నిహితులు ఉన్నత న్యాయస్థానాన్ని అడిగితే 'హెబియస్ కార్పస్'(వ్యక్తిని హాజరుపర్చండి') అనే ఆదేశం జారీ చేస్తుంది. అలాగే సమాచార హక్కు ప్రాథమిక హక్కుగా ఉన& దేశాల్లో రహస్యంగా దాచిన సమాచారాన్ని న్యాయస్థానాలు 'హెబియస్ డేటా' అనే ఆదేశంతో వెలికి తీయగలవు. ఇప్పుడు కూడా 'సమాచార హక్కు' అనే మాట వాడారు. వివరణ ఇవ్వలేదు. ఇతర దేశాల్లో సమాచార హక్కును "సమాచారం పొందే హక్కు ఇతరులకు చెప్పే హక్కు ఇతరులతో పంచుకునే హక్కు" అనే అర్థంలోనే ఉపయోగిస్తున్నారు. మనం కూడా ఇదే అర్థంలో సమాచార హక్కును ఉపయోగిద్దాం..! మనం తీసుకొనే సమాచారం బీరువాలో దాచిపెట్టడానికి కాదు గదా...! అది పదిమందికి చెప్పాల్సిన అవసరం ఉ ండవచ్చు. భారీ రుసుము,సమయం వెచ్చించి ప్రతీపౌరుడు సమాచారం పొందలేడు. అవినీతి జరిగినట్లయితే సమాచారం ప్రజలకు వార్తా సాధనాల ద్వారా తెలుపవలసి ఉంటుంది. ఉపయుక్క సమాచారం ప్రజలకు విరివిగా అందుబాటులో ఉంచాల్సి ఉంటుంది. కనుక సమాచారం పొందే హక్కులోనే సమాచారం పంచే హక్కు ఇమిడి ఉండాలి. ఇది విలేఖరుకలు, పత్రికా రచయితలకు కీలకమైన విషయం. అమెరికాలో సమాచార స్వేచ్ఛా చట్టం అమల్లోకి వచ్చిన మొదట్లో అక్కడి పత్రికలకి ప్రభుత్వం భారీగా ఇస్తున్న సమాచారం ఎలా ఉపయోగించాలో అర్థంగాని పరిస్థితి ఏర్పడింది. సమాచారం రహస్యంగా ఉంచబడిన కాలంలోనే ఎన్నో కష్టాలకోర్చి సమాచారం సంపాదించినప్పుడే తాము అట్టి సమాచారాన్ని సమర్థవంతంగా ఉపయోగించగలిగామని, ప్రభుత్వం తనకు తానుగా సమాచారం ఇస్తున్నప్పుడు అంత సమర్థవంతంగా ఉపయోగించలేకపోతున్నామని కొందరు విలేఖరులు ఛలోక్తులు విసిరేవారు.



**Desi Vijaya Kumar**
**National Working Committee Chairman**

# అమెరికాలో స్వలింగ వివాహాలు ఇక చట్టబద్ధం

**బిల్లులపై సంతకం చేసిన అధ్యక్షుడు జో బైడెన్**

హ్యూమన్ రైట్స్,వాషింగ్టన్,డిశంబర్,2023 :–అగ్రరాజ్యం అమెరికాలో మంగళవారం మధ్యాహ్నం వేలాది మంది వీధుల్లోకి సంబరాలు జరుపుకున్నారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకొని, పరస్పరం అభినందనలు తెలియజేసుకున్నారు. స్వలింగ వివాహాలకు వీలు కల్పించే బిల్లు చట్టరూపం దాల్చడమే వారి ఆనందానికి కారణం. అమెరికా కాంగ్రెస్ (పార్లమెంట్) ఉభయ సభల్లో ఇప్పటికే ఆమోదం పొందిన స్వలింగ వివాహాల(గే, లెస్బియన్ మ్యారెజెస్) బిల్లులపై అధ్యక్షుడు జో బైడన్ సంతకం చేశారు. దీంతో ఇక బిల్లు చట్టంగా మారింది. ఈ చట్టం సమాజంలో పలు రూపాల్లో ఉన్న ద్వేశాలకు ఒక ఎదురుదెబ్బ అని బైడన్ అభివర్ణించారు. ప్రతి ఒక్క అమెరికన్‌కు ఇది చాలా ప్రాధాన్యం. అంశమని అన్నారు. బిల్లుపై అధ్యక్షుడు సంతకం చేసే కార్యక్రమాన్ని టీవీలో ప్రత్యక్షప్రసారం చేశారు. స్వలింగ వివాహాలకు చట్టబద్ధత కల్పించాలని పోరాటం చేసిన వారికి ప్రతినిధుల సభ స్పీకర్ నాన్సీ పెలోసీ కృతజ్ఞలు తెలిపారు.

# సూక్తులు :

- స్నేహితుడిని నీ దు:ఖ సమయంలోను, యోధుడిని యుద్ధంలోను, భార్యను పేదరికం లోను, గొప్ప వ్యక్తిని అతని వినయంలోను పరీక్షించాలి.
- ఓటమి లేనివాడికి అనుభవం రాదు, అనుభవం లేనివాడికి జ్ఞానం రాదు, గెలిచినప్పుడు పాఠాన్ని స్వీకరించు, ఎలా నిలదొక్కుకున్నావన్నది కావల్సింది. ఓడిపోయి విశ్రాంతి తీసుకుంటు నప్పుడు ఆ ఓటమి నేర్పిన పాఠాన్ని చదువుకో గెలుస్తావు.
- ఎవరికైనా ఉండేది రోజుకు 24గంటలే, గెలిచేవాడు ఆ 24గంటలూ కష్టపడుతుంటాడు. ఓడేవాడు ఆ 24గంటలూ ఎలా కష్టపడలా అని ఆలోచిస్తుంటాడు.

# మానవహక్కుల జాతీయ కమీషన్ ఏర్పాటు?

**మానవహక్కులు అంటే రాజ్యాంగం ద్వారా పూచీ ఇవ్వబడిన, లేదా అంతర్జాతీయ ఒడంబడికలో ఇమిడి వుండి భారతీయ న్యాయస్థానాల ద్వారా అమలు చేయబడు జీవితానికి స్వేచ్ఛకు, సమానతకు,వ్యక్తిగత గౌరవానికి సంబంధించిన హక్కులు.వీటిని పరిరక్షించుటే కమీషన్ ముఖ్య ఉద్ధేశ్యం.**

(1) ఈ చట్టము కింద అప్పగింపబడిన విధులను నిర్వహించడానికి, ప్రదత్తం కాబడిన అధికారములను అమలు చేయుటకు మానవహక్కుల జాతీయ కమీషను అను పేరిట ఒక కమీషనును కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేస్తుంది. ఇటువంటి కమీషనులో సర్వోన్నత న్యాయస్థానంలో ప్రధాన న్యాయమూర్తిగా ఉండిన వ్యక్తి అధ్యక్షుడిగా నియమింపబడతారు.

(2) సభ్యులుగా :-సర్వోన్నత న్యాయస్థానంలో న్యాయమూర్తిగా ఉన్న లేదా ఉండిన వ్యక్తి సభ్యుడిగాను, ప్రధాన న్యాయస్థానంలో ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న లేదా ఉండిన వ్యక్తి సభ్యుడిగాను, మానవహక్కులకు సంబంధించిన పరిజ్ఞానం వున్న లేదా వీటికి సంబంధించిన వ్యవహారికానుభవం వున్న వ్యక్తుల నుండి నియమింపబడిన ఇద్దరు వ్యక్తులు సభ్యులుగా ఉంటారు.

(3) సెక్షన్(బి) నుండి (జె) వరకున్న క్లాజులలోని విధులను అమలుపరచడానికి అల్పసంఖ్యాక వర్గ జాతీయ కమీషను అధ్యక్షుడు, (షెడ్యూల్డు కులాల జాతీయ కమీషన్,షెడ్యూల్డు తెగల జాతీయ కమీషన్) మహిళల జాతీయ కమీషను అధ్యక్షులు ఈ కమీషనులో సభ్యులుగా భావింపబడతారు.

(4) కమీషను అప్పగించిన అధికారాలు అమలుచేయడానికి, విధులను నిర్వహించడానికి ప్రధాన కార్యనిర్వహణాధికారిగా ఒక ఉన్నత కార్యదర్శి ఈ కమీషనుకు వుంటారు. (సెక్షన్ 40-బి కింద న్యాయ విధులను తప్ప నియమావళిని చేసే అధికారం) సందర్భాన్ని బట్టి కమీషన్ లేదా అధ్యక్షుడు దానిని ప్రాతినిధ్యం ఇవ్వవచ్చు.

(5) కమీషను ప్రధాన కార్యస్థానం ఢిల్లీలో ఉంటుంది. కేంద్ర ప్రభుత్వము యొక్క పూర్వానుమతితో కమీషను దేశంలోని ఇతర ప్రదేశములలో కూడా ఆఫీసులను ఏర్పాటుచేస్తుంది.

అధ్యక్షుని మరియు సభ్యులు నియామకం:- అధ్యక్షుడు (సభ్యులు) రాష్ట్రపతి చేవ్రాలు, ముద్ర కింద జారీ చేయబడిన అధిపత్రం ద్వారా రాష్ట్రపతిచే నియమింపబడతారు. ఈ సెక్షన్ క్రింద.(1)ప్రధానమంత్రి -అధ్యక్షుడిగా,(2)లోక్‌సభ అధ్యక్షుడు - సభ్యుడిగా,(3)భారత ప్రభుత్వ గృహమంత్రిత్వశాఖకున్న మంత్రి - సభ్యుడిగా,(4)లోక్‌సభలో ప్రతిపక్షనాయకుడు -సభ్యుడిగా,(5) కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్‌లో ప్రతిపక్ష నాయకుడు -సభ్యుడిగా,(6)కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్‌లో ఉపాధ్యక్షుడు -సభ్యుడిగా ఉన్న కమిటీచే సిఫారసు చేయబడిన తరువాతనే ప్రతి నియామకము చేయబడుతుంది.

అయితే మరింకా భారత ప్రధాన న్యాయమూర్తిని సంప్రదించిన మీదటనే తప్ప సర్వోన్నత న్యాయస్థానము యొక్క న్యాయమూర్తిని లేదా ఉన్నత న్యాయస్థానము యొక్క న్యాయమూర్తిని సభ్యునిగా నియమించరాదు.


(2)కేవలము (ఉపసెక్షన్ (1)లో మొదటి సదుపాయం మేరకు కమిటీలో ఏ సభ్యుడి స్థానం ఖాళీ అయితే) అధ్యక్షుడి లేదా ఏ సభ్యుడి నియామకమయినా చెల్లుబాటు అవుతుంది.



**B. Balaraju Goud**
**TS State Vice Chairman**

## న్యూజిలాండ్‌లో 16 ఏళ్లకే ఓటు హక్కు

హ్యూమన్ రైట్స్,వెల్లింగ్టన్,డిశంబర్,2023 :- ఓటు హక్కు అర్హతను 18 నుంచి 16 ఏళ్లకు తగ్గించే ప్రతిపాదనను పార్లమెంట్‌లో ప్రవేశపెడతామని న్యూజిలాండ్ ప్రధాని జెసిండా ఆర్డెర్న్ చెప్పారు. దేశ సుప్రీంకోర్టు కూడా 16 ఏళ్ల వారికి ఓటు హక్కు కల్పించడంపై సానుకూలంగా స్పందించడంతో సోమవారం ఆమె ఈ ప్రకటన చేశారు. రాబోయే నెలల్లో ఈ బిల్లుపై పార్లమెంట్‌లో చర్చిస్తామన్నారు. రాజ్యంగం ప్రకారం ఇలాంటి వాటిపై పార్లమెంట్‌లోని 75% మంది సభ్యులు ఆమోదం తెలపాల్సి ఉంటుంది. అయితే, రెండు ప్రధాన ప్రతిపక్ష పార్టీలు వ్యతిరేకిస్తుండటంతో '16 ఏళ్లకే ఓటు' ఇప్పట్లో కార్యరూపం దాల్చే అవకాశాల్లేవు. కాగా, 16 ఏళ్ల వారికి ఓటు హక్కు కల్పించిన దేశాల్లో ఆస్ట్రియా, మాల్టా, బ్రెజిల్, క్యూబా, ఈక్వెడార్ ఉన్నాయి.



## చరిత్ర చెప్పిన సత్యాలు

- నిన్ను నిన్నుగా ప్రేమించే వ్యక్తిని ఎన్నటికి వదలకు ఎందుకంటే.... ఏదో ఒకరోజు నికే తెలుస్తుంది రాళ్ళను పోగుచేస్తూ వజ్రాన్ని కొల్పోయావని....!
- నిన్ను నిన్నుగా నమ్మేవారికి ప్రాణం ఇచ్చేయ్

నిన్ను వదిలిపోయే వాళ్ళకి దారిని ఇచ్చేయ్

ఒక్క నిమిషంలో జీవితం ఏమి మారదు...

కాని...

- ఆ ఒక్క నిమిషం ఆలోచించి తీసుకున్న నిర్ణయం జీవితాన్నే మార్చేస్తుంది...!
- జీవితమనే ఆటలో గెలుపుబాటన సాగాలంటే...సంతోషంగా ఉన్నప్పుడు వాగ్ధానాలు చెయ్యకు.
- కోపంగా ఉన్నప్పుడు సమాధానం చెప్పకు. నిరాశలో ఉన్నప్పుడు నిర్ణయాలు తీసుకోకు..! తాళంతో పాటే తాళం చెవి కూడా తయారు చేయబడుతుంది. ఒకటి లేకుండా రెండోది తయారు కాబడదు.
- అలాగే పరిష్కారం లేకుండా ఒక సమస్యను దేవుడు సృష్టించే అవకాశమే లేదు.
- తూటా కంటే శక్తివంతమైనది మాట ఒక్క మాటతో సంబంధం తెంచుకోవచ్చు, ఒకే మాటతో లేని బంధాన్ని పంచుకోవచ్చు.
- మనిషి సమాజంలో సూదిలా బ్రతకాలి, కత్తెర లాగ కాదు. సూది పని ఎప్పుడూ జోడించడమే, కత్తెర పని ఎప్పుడూ విడదీయడమే, అందరిని కలుపుకుంటూ బ్రతకాలి. కత్తెరలాగా విడదీస్తూ కాదు....
- నీవు సంతోషంగా ఉన్నావంటే నీకు సమస్యల్లేవని కాదు, వాటిని ఎదుర్కోగల శక్తి ధైర్యం నీకున్నాయని....

## నమ్మలేని నిజం

1. అడవి జంతువుల్లోకెల్ల ఒక్క ఏనుగు మాత్రమే తల మీద నిలబడగలగడం నేర్పవచ్చును.
2. ఏవిధంగా ఒక మనిషి చేతి వేలి ముద్ర మరో వ్యక్తితో సరిపోదో అలాగే రెండు జీబ్రాల శరీరంపైన ఉండే మచ్చలు ఒకేలా ఉండవు. ప్రతీ జీబ్రాకు మచ్చలు వేరువేరుగా ఉంటాయి.
3. శరీరంలోని కొన్ని నరాలు సెకనుకు 300 అడుగుల వేగంతో సందేశాలను ప్రసారం చేస్తే మరి కొన్ని సెకన్లకు 11-2 అడుగు చెప్పున మంద్రగతితో ప్రసారం చేస్తాయి.
4. మన శరీరం పెరిగే వయస్సుతోపాటు కాకుండా రోజు లెక్కన మారుతుంది. రాత్రంత విశ్రమించిన పిదప ఉదయం నిద్రలేవగానే మన శరీరం పొడవు పెరుగుతుంది. ఉదయం మొదలుకొని సాయంత్రం లోగా అంగుళంలో మూడు వంతులు ఒకొక్క పర్యాయం అంతకంటే ఎక్కువ సంకోచిస్తుంది. ఒకవేళ పగలు ఎక్కువగా నడిస్తే అంగుళంలో రెండు, మూడు లేక నాలుగు వంతులకు సమానమైన ఎత్తు తరుగుతుంది. ఎత్తు తగ్గడం అన్నది వెన్నుముకలోని ఉపాస్థి సంకోచము.
5. వయస్కుడైన వ్యక్తి చర్మాన్ని ఒలిచి నేలమీద పరిస్తే అది 18 చ.అడుగుల స్థలాన్ని ఆక్రమిస్తుంది.
6. పరీక్షలలో తేలిందేమంటే నలుపు, పసుప్పచ్చ రంగుల మేళవింపు కన్నులకింపుగా వుంటుంది, త్వరగా దృష్టి నాకర్షిస్తుంది. తెలుపులో నలుపుది రెండవ స్థానం.
7. మొట్టమొదటి గడియారంలో 'హెయిర్ స్ప్రింగ్'ను పంది వెంట్రుకలతో తయారు చేసారు.
8. ఒక పెద్ద నీలం రంగు వేల్ (బ్లూ వేల్ ) చేప క్రొవ్వు నుండి 120 బ్యారల్స్ తైలాన్ని తీయవచ్చును.

**నీవు చేసే సహాయం ద్వారా పొందుకున్నవాడు కాదు, నీవు అభివృద్ధి చెందుతున్నావని గ్రహించు....**

# మానవ హక్కుల కోర్టులు అవసరమా...?

కాకినాడ,హ్యూమన్ రైట్స్,డిశంబర్,2023 :–సుప్రీంకోర్టు కేసులు తెలుసుకోవడానికి ముఖ్యంగా మానవహక్కులకి సంబంధించిన వాటికి సంబంధించి న్యాయాధికారులకి ప్రత్యేకమైన కోర్సులను కూడా నడపాలని వివిధ హైకోర్టులని సుప్రీంకోర్టు ఆదేశించింది. అప్పుడే మానవహక్కులకి రక్షణ ఏర్పడుతుంది. మానవహక్కుల పరిరక్షణ గురించి పోలీస్ అధికారులకి కూడా కోర్సులను ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉంది.

# సంకెళ్ళు వేయడం రాజ్యాంగ విరుద్ధం

సంకెళ్ళు వేయడం రాజ్యాంగ విరుద్ధం. అది మానవహక్కుల ఉల్లంఘనే అవుతుంది. ఈ విధంగా సంకెళ్ళు వేసినప్పుడు మేజిస్ట్రేట్ ముందు హాజరుపర్చినప్పుడు ఆ వ్యక్తి మేజిస్ట్రేట్‌కి తెలియజేసి తగు చర్య తీసుకొమ్మని ఆదేశించవచ్చు. మానవహక్కుల కోర్టులలో కేసు దాఖలుచేయవచ్చు. మానవ హక్కుల కమిషన్‌కి ఫిర్యాదు చేయవచ్చు. హైకోర్టు సుప్రీంకోర్టులలో క్లెయిమ్ కోసం రిట్ దాఖలు చేయవచ్చు. అదే విధంగా సివిల్ కోర్టులలో నష్టపరిహారం కోసం దావా కూడా వేయవచ్చు. ఈ మానవహక్కులని న్యాయ వ్యవస్థ కాపాడుతుంది. సంకెళ్ళు వేయబడిన వ్యక్తి అతని గౌరవానికి భంగం కలిగిందని,అతని ప్రతిష్ట సంఘంలో దిగజారిందని ఆ వ్యక్తి కోర్టును ఆశ్రయిస్తే రాజ్యాంగ ప్రసాదించిన 14,19,21,ఆర్టికల్లోని హక్కుల భంగం వాటిల్లిందని కోర్టు ఖచ్చితంగా పోలీసుల దగ్గర నుండి నష్టపరిహారం ఇప్పిస్తుంది. 1992మార్చి2వ తేదీన నిలోలి గుప్తా విషయంలో హైకోర్టు పోలీసులకు 15వేలు నష్టపరిహారం ఇప్పించింది.

## అరెస్టు చేయాలంటే సంకెళ్ళు తప్పసరిగా వేయాల్సి వుంటుందా..?

అరెస్టు చేసినప్పుడు సంకెళ్ళు వేయాలని చట్టంలో ఎక్కడా పేర్కొనలేదు. ఇంతకీ అరెస్టు అంటే ఏమిటి..? అరెస్టు ఎలా చేస్తారు..? అరెస్టు అంటే ఏమిటో చట్టంలో ఎక్కడా నిర్వచించలేదు. ఒక వ్యక్తిని శారీరకంగా నిర్బంధించడం అతని కదలికలను నిలుపుదల చేయడాన్ని అరెస్టు అంటారు. అయితే ఈ అరెస్టు ఏదైనా నేరాన్ని చేశాడన్న బలమైన ఆరోపణలు ఉన్నప్పుడు గానీ లేక ఏదైనా ఖ్యాపీ నేర స్వభావం ఉన్న నేరాన్ని చేసినప్పుడు గానీ మాత్రమే చేయాల్సి ఉంటుంది. అప్పుడు మాత్రమే అది అరెస్టు అవుతుంది. (ఎఐఆర్1953 సుప్రీంకోర్టు10). అరెస్టు అంటే ఒక వ్యక్తి స్వేచ్ఛని నిలుపుదల చేయడం. అది కోర్టు ఉత్తర్వుల వల్ల కావొచ్చు. లేక అతని మీద ఆరోపించబడిన నేరానికి జవాబు చెప్పడానికి కావొచ్చు. అరెస్టు ఉద్దేశ్యం రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి అతనిపై ఉన్న క్రిమినల్ ఆరోపణలకు కోర్టులో జవాబు చెప్పడానికి,రెండు అతను ఏదైనా నేరం చేయకుండా నిరోధించడానికి. అరెస్టు శరీరాన్ని తాకడం ద్వారా నిర్భదించడం ద్వారా చేయవచ్చు. అయితే నిన్ను అరెస్టు చేస్తున్నాను అని మాటల ద్వారా చెప్పాల్సి ఉంటుంది. మాటల ద్వారా గానీ చర్యల వల్లగానీ అధీనతని ఒప్పుకున్నప్పుడు అరెస్టు పూర్తయినట్లు భావించబడుతుంది.



M. Lakshmipathi Raju
TS State Chairman

# జీరో ఎఫ్.ఐ.ఆర్ అంటే ఏమిటో తెలుసా....?

జీరో ఎఫ్.ఐ.ఆర్..ఇదొకటుందనే విషయం చాలామందికి తెలియదు. నిజానికి చాలా మంది పోలీసులకే తెలీదు. ఎందుకు ఈ విషయం భయటకు వచ్చిందంటే ప్రియాంకరెడ్డి తల్లిదండ్రులు పోలీసుల దగ్గరికి వెళ్ళితే అది మాపరిధి కాదు అని శంషాబాద్ పరిధి అని కాదు కాదు శంషాబాద్ రూరల్ పరిధి అని తిప్పారని తెలిసి ఇది మీకు తెలియపరుస్తున్నాము. ఈ సమస్య ఇప్పుడే కాదు. ప్రతి పోలీసు స్టేషన్‌లోనూ జరిగే సమాన్య విషయమే. పోలీసులు చాలా సందర్బాలలో బాధ్యత నుంచి తప్పుకోవడానికి మా పరిధి కాదు అనే ఆయుధాన్ని వాడుతుంటారు.

నిజానికి అది తప్పు. మనమొక ఫిర్యాదుతో ఏ పోలీస్ స్టేషన్‌కు వెళ్ళినా వారు తప్పకుండా ఆ ఫిర్యాదు తీసుకోవాలి. మా పరిధి కాదు అని వాళ్ళు అంటూ జీరో ఎఫ్.ఐ.ఆర్. చెయ్యండి అని మనం అడగాలి అప్పుడు జీరో ఎఫ్.ఐ.ఆర్. చెయ్యాల్సిందే. ఇంతకూ జీరో ఎఫ్.ఐ.ఆర్.అంటే ఏమిటి...? మన ఫిర్యాదు ఏ స్టేషన్ పరిధిలోదో తేలనప్పుడు మనం ఎక్కడైతే ఫిర్యాదు చేసామో అక్కడ జిరో ఎఫ్.ఐ.ఆర్.గా నమోదు చేసి తరువాత సంబంధిత స్టేషన్ ఏదో తెలుసుకొని ఆ ఎఫ్.ఐ.ఆర్.ను ఆ స్టేషన్‌కు పోలీసులు బదిలీ చేయాలి. ఇంకా చెప్పాలంటే ఏ పరిధిలోతో తెలిసినా సరే మనం ఫిర్యాదును వేరే స్టేషన్‌లో చేసి జీరో ఎఫ్.ఐ.ఆర్. చేయండి అని అడిగితే అక్కడ నమోదు చేయాల్సిందే. ఇది నియమం. మాపరిధి కాదు. అని ఏ పోలీసు స్టేషనూ అనడానికి వీలులేదు. విచిత్రం ఏమిటంటే జీరో ఎఫ్.ఐ.ఆర్. గురించి నిజానికి ప్రజల కంటే ముందు పోలీసు ఆఫీసర్లే తెలుసుకోవాలి.



Shri SK Ahamad Ali
LEGAL SERVICES CELL COORDINATOR, A.P

# చట్టం ముందు అందరూ సమానమే అనే భావన ఇంగ్లీషు వాళ్ళ దగ్గరుండి వచ్చింది..!

**సమానత్వపు హక్కు - చట్టం ముందు అందరూ సమానులే :-** చట్టం ముందు అందరూ సమానులే. చట్టం అందరికీ ఒకే రకమైన రక్షణని కల్పించాలి. భారత భూభాగంలో ఏ వ్యక్తికీ ఈ హక్కుని రాజ్యం నిరాకరించడానికి వీల్లేదు. భారతదేశంలోని ప్రతి వ్యక్తికి సమానత్వపు హక్కుని రాజ్యాంగంలోని ఆర్టికల్14-18 అభయం ఇస్తున్నాయి. చట్టం ముందు అందరూ సమానులే అన్న సాధారణ సూత్రాన్ని ఆర్టికల్ 14విశదీకరిస్తుంది. అంతేకాదు వ్యక్తుల మధ్య సముచితంగాలేని వివక్ష వుండకూడదని కూడా చెప్తుంది. రాజ్యాంగంలోని భూమికలో పేర్కొన్న సమానత్వ భావనకి రూపకల్పన ఇచ్చే ఆర్టికలే 14,15 నుంచి 18 వరకు వున్న ఇతర ఆర్టికల్స్,ఆర్టికల్ 14లో వున్న సాధరణ సూత్రానికి ప్రత్యేకమైన భావనలు. మతం,జాతి,కులం,సెక్స్,జన్మించిన స్థలం కారణంగా ఎలాంటి వివక్ష వుండడాన్ని ఆర్టికల్ 15 నిషేదిస్తుంది. ప్రభుత్వ ఉద్యోగాలలో సమాన అవకాశాలకి అభయం ఇస్తుంది. ఆర్టికల్ 16. అంటరానితనాన్ని రద్దుచేసి దాన్ని నేరంగా గుర్తిస్తుంది. ఆర్టికల్ 17. ఎలాంటి టైటిల్స్ వుండకుండా రద్దు చేస్తుంది ఆర్టికల్ 18. ఆర్టికల్ 14లోని చట్టం ముందు అందరూ సమానులే అన్న భావనని ఇంగ్లీషు వాళ్ళ దగ్గర నుంచి తీసుకోవడం




**తాళ్ళూరి ప్రసన్నకుమార్**

**నేషనల్ ఛైర్మన్**

**హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా**


జరిగింది. చట్టం అందరికీ ఒకే రకమైన రక్షణని కల్పించాలి. అనే భావన అమెరికన్ల నుంచి తీసుకోవడం జరిగింది. ఇవి రెండూ కూడా ఒకే రకంగా వున్నాయని అన్పిస్తుంది. కానీ వాస్తవానికి రెండు వేరువేరు అర్థాలనిస్తాయి. స్టేట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్ వర్సెస్ డిమోమెన్ ఉపాధ్యాయ్ కేసులో న్యాయమూర్తి సుబ్బారావు ఈ విధంగా పేర్కొన్నారు. చట్టం ముందు అందరూ సమానులే అనే భావన వ్యతిరేకార్థంలో ఉన్నది. చట్టం అందరికీ ఒకే రకమైన రక్షణని కల్పించాలి. అనే భావన స్థిరమైన భావనలో ఉన్నది. మొదటి భావన ప్రకారం చట్టం ముందు అందరూ సమానులే అన్న అర్థాన్ని ఎవరూ కూడా ఎలాంటి ప్రత్యేకమైన విశేషాధికారాలు లేనవి అందరూ కూడా సాధారణ చట్టాల ప్రకారం అందరిని సమానంగా చూడడం జరుగుతుందని ప్రకటిస్తుంది. రెండవ భావన ప్రకారం ఒకే రకమైన స్థాయిలో ఉన్న మనుషులకి ఒకే రకమైన పరిస్థితులలో ఒక రకమైన రక్షణని కల్పించాల్సి వుంటుంది.(ఎఐఆర్1960సుప్రీంకోర్టు1134). సమానత్వపు హక్కు అనే భావన భారత పౌరులకి మాత్రమేకాదు. భారతదేశంలో వున్న ప్రతి వ్యక్తికీ వర్తిస్తుంది. వ్యక్తుల మధ్య సంపూర్ణమైన సమానత్వం అనేది భౌతికంగా సాధ్యంకాదు. ఒకే వర్గానికి చెందిన వ్యక్తులకి ఒకేరకమైన చట్టాన్నివ్వడమే ఈ చట్టంలో పేర్కొన్న సమానత్వానికి హక్కు. సమానంగా వున్న వ్యక్తుల మధ్య ఎలాంటి వివక్ష వుండకూడదన్నది ఈ ఆర్టికల్ ఉద్దేశ్యం. శ్రీ క్రిష్ణ వర్సెస్ దత్తా (ఎఐఆర్1953 నాగ్‌పూర్15)కేసులో నాగ్‌పూర్ హైకోర్టు ఈ విధంగా పేర్కొంది.

చట్టం ముందు అందరూ సమానులే అనే దానికి అర్థం - సమానులకి చట్టం సమానంగా వుండాలి. సమానంగా అందించాలి.

సముచితమైన వర్గీకరణని ఆర్టికల్ 14 ఆమోదిస్తుంది. అయితే ఆ వర్గీకరణ ఏకపక్షంగా లేక అస్పష్టంగా వుండకూడదు.

# సమాచార హక్కు మరియు ప్రజా సంస్థల బాధ్యతలు

సమాచార హక్కు చట్టం 2005 సంవత్సరపు 22వ చట్టం. సమాచార హక్కు:- ఈ చట్టంలోని నియమాల ప్రకారం పౌరులందరికి సమాచార హక్కు ఉంటుంది. దాదాపు 70దేశాల్లో సమాచార హక్కు చట్టాలున్నాయి. అందులో 27 దేశాల్లో సమాచార హక్కు ప్రాథమిక హక్కు. వాటి రాజ్యాంగాలలోనే సమాచార హక్కును పొందుపర్చారు. దాదాపు అన్ని రాజ్యాంగాలలో 'భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ'తోపాటే 'సమాచార స్వేచ్ఛ' కూడా చేర్చబడి ఉంటుంది. అయితే ఈ విషయం స్పష్టంగా వ్రాయబడి ఉంటుంది. ఉదా:- ఫిన్లాండ్ రాజ్యాంగంలోని 12వ సెక్షన్ ఇలా ఉంటుంది. "ప్రతి పౌరునికి భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ ఉంటుంది. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ అంటే ఏ ఆటంకం లేకుండా సమాచారం చెప్పే హక్కు, పంచుకొనే హక్కు తీసుకొనే హక్కు". భారత రాజ్యాంగంలోని 19వ అధికారణం భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను ప్రసాదించింది. కానీ 'సమాచారం తీసుకొనే హక్కు' అనే పదాలు స్పష్టంగా వ్రాయబడలేదు. దాంతో 55 సంవత్సరాలు మనం సమాచార హక్కును ఉపయోగించలేకపోయాము. నిజానికి అలా వ్రాసినా, వ్రాయకపోయినా ప్రపంచంలోని రాజ్యాంగాలలో "భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ"అంటే అర్థం సమాచారం తీసుకొనే హక్కు అని కూడా భావించబడింది. దురదృష్టవశాత్తు నిరక్షరాస్యులైన ప్రజలు కాగితాలపై వ్రాయబడిన చట్టాలనే ఉపయోగించలేకపోయారు. ఇక వ్రాయని హక్కును ఇతర దేశాల, రాజ్యాంగాలతో పోల్చుకొని ఉపయోగించడం కలలోని మాట. సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని "సమాచార హక్కు రాజ్యాంగం ఇచ్చిన భావ వ్యక్తీకరణ స్వేచ్ఛలోని ముఖ్యమైన భాగం అని తెలిపింది.




Shri.Mohammed Haseenuddin Hasan

# మానవాభివృద్ధి 5 ఏళ్ళు వెనక్కి

హ్యూమన్ రైట్స్,తిరుపతి,డిశంబర్,2023 :- కరోనా మహమ్మారి ఎత్తిన పంజాతో విలవిలలాడిన ప్రపంచ దేశాలు. ఆర్థికంగా,ఆరోగ్యపరంగా కుదేలుఅయిపోయాయి. రెండేళ్ళపాటు విజృంభించిన ఈ వైరస్‌తో మానవాభివృద్ధి 5ఏళ్లు వెనక్కి వెళ్ళినట్లు ఐక్యరాజ్య సమితి తాజాగా వెల్లడించింది. ప్రజల సగటు ఆయుర్ధాయం,విద్యా స్థాయి, జీవన ప్రమాణాల ఆధారంగా తయారు చేసి మానవాభివృద్ధి సూచిలో ప్రపంచదేశాలు వరసగా రెండేళ్లు 2020, 2021లో వెనక్కి పయనిస్తున్నట్టుగా ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం (యూఎన్‌డీపీ) వెల్లడించింది. అనిశ్చిత సమయాలు అస్థిరమైన జీవితాలు, పేరుతో రూపొందించిన ఈ నివేదిక ప్రకారం ప్రజలు ఆయుష తగ్గిపోతుంది. ఉన్నత స్థాయి విద్యను అభ్యసించలేరు. ఆదాయాలు పడిపోతాయి. గతంలో ఎన్నో సంక్షోభాలను చూసి ఇప్పుడున్న పరిస్థితులు గట్టి ఎదురుదెబ్బ అని యూఎన్‌డీపీ ఛీఫ్ ఆచిమ్ స్టెనియర్ తెలిపారు. 32 ఏళ్లలో ప్రపంచ దేశాలలో మానవాభివృద్ధి క్షీణించడం ఇదే మొదటిసారి కోవిడ్-19తో మొదలైన మానవాభివృద్ధి తిరోగమనం, వివిధ దేశాలలో నెలకొన్న రాజకీయ, ఆర్థిక,సంక్షోభాలతోపాటు వాతావరణ మార్పులు కూడా ప్రపంచ దేశాలను కోలుకోకుండా చేసాయని ఆ నివేదిక వెల్లడించింది. కరోనాతోపాటు ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర ప్రభావంతో చాలా దేశాలు కోలుకోవడం లేదని ఆ నివేదిక వివరించింది. తక్కువ కార్బన్ వినియోగం అసమానతల కట్టడి సుస్థిరత సాధించడం ద్వారా ప్రపంచ దేశాలు తిరిగి మానవాభివృద్ధిలో ముందుకు వెళ్ళవచ్చునని నివేదిక రచయిత పెడ్రోకాన్సీకావో అభిప్రాయపడ్డారు. పునరుత్పాదక ఇంధనం, భవిష్యత్‌లో వచ్చే వ్యాధులన్ని ఎదుర్కొనే సన్నద్ధత,భవిష్యత్ సంక్షోభాల నుంచి బయటపడే సామార్థ్యం పెంపు వంటివి చేస్తే మానవాభివృద్ధి సూచి మెరుగుపడుతుందని తెలిపారు.

## హ్యూమన్ రైట్స్‌పై అవగాహన కల్పించడం అభినందనీయం : సెషన్స్ జడ్జి మాధురి

హ్యూమన్ రైట్స్,నెల్లూరు,డిశంబర్,2023 :- హ్యూమన్ రైట్స్‌పై ప్రతీ ఒక్కరికి అవగాహన కల్పించే విషయంలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చేస్తున్న అవగాహన కార్యక్రమాలు అభినందనీయమని నెల్లూరు జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి శ్రీమతి ఎం.మాధురి అన్నారు. నెల్లూరులో జరిగిన హ్యూమన్ రైట్స్ అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్ పై ప్రజలలో సరైన అవగాహన లేదని హక్కులపై అవగాహన కలిగివుంటేనే ప్రతి పౌరుడు స్వేచ్ఛగా జీవించగలుగుతారని ఆమె పేర్కొన్నారు. హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రజలకు అవగాహన కల్పించే దిశగా చేయుచున్న కృషి అభినందనీయమని తెలిపారు.అంతేకాకుండా ఈ సంస్థ సభ్యులు కూడా హ్యూమన్ రైట్స్‌పై పూర్తి స్థాయిలో అవగాహన పెంపొందించుకోవాలని, నేషనల్ ఛైర్మన్ తాళ్ళూరి ప్రసన్నకుమార్ తెలియజేసినట్లు హ్యూమన్ రైట్స్ అనేది అధికారం కాదు, అది బాధ్యత అనే విషయం ప్రతీ ఒక్కరూ గుర్తించుకోవాలని గుర్తుచేశారు. ఈ విధంగా ప్రతి హ్యూమన్ రైట్స్ సంస్థలు ప్రజలకు అవగాహన కల్పించే దిశగా కృషి చేయాలన్నారు. రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరూ పొందుకోవాలి. చట్టం ఆదిశగానే పనిచేస్తుందన్నారు. చాలా సందర్భాలలో సుప్రీంకోర్టు హ్యూమన్ రైట్స్‌ను దృష్టిలో పెట్టుకొని తీర్పులు ఇస్తుందని చట్టాలను పరిరక్షణ ఎంత అవసరమో ప్రతి పౌరుడు చట్టపరిధిలో తమ హక్కులు పొందుకోవడం అంతే అవసరమన్నారు. అందుకనే ప్రతి పౌరునికి చట్టాలపై కన్నా హక్కులపై అవగాహన ఎంత అవసరమని దీనిని ప్రతి ఒక్కరూ హక్కులపై అవగాహన కల్పించే విషయంలో కృషిచేయాలన్నారు. హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చేస్తున్న ఈ అవగాహన కార్యక్రమాలకు మా వంతు సహకారం ఎల్లప్పడూ అందిస్తామని అన్నారు.



# మానవహక్కుల చరిత్ర



**N. Nagendra Prasad**
**AP State Vice Chairman**

మానవ హక్కులు (హ్యూమన్‌రైట్స్) అనేవి "మానవులకు సంక్రమించే హక్కులు మరియు స్వేచ్ఛలు" ఈ భావనను ప్రతిపాదించిన వారు సాధారణంగా ప్రతి ఒక్కరు వారు కేవలం మానవులు అయిన కారణంగానే కొన్ని హక్కులకు అర్హులని పేర్కొన్నారు. కాబట్టి మానవ హక్కులు అనేవి ఒక సార్వత్రిక మరియు సమసమాజ శైలికి చెందినవి. వాస్తవ మానవ నైతికత యొక్క భాగంగా మాత్రమే అటువంటి హక్కులు ఉంటాయి. ఎందుకంటే న్యాయబద్ధ నైతిక సూత్రాలు లేదా సహజ హక్కులు బలమైన కారణాలచే లభిస్తాయి.లేదా అంతర్జాతీయ చట్టం పరిధిలో లేదా జాతీయ స్థాయిలో చట్టబద్ధమైన హక్కులుగానో లభిస్తాయి. కానీ, పైన చెప్పిన భావనలలో ఎందులోనూ దేనిని మానవహక్కుగా పరిగణించాలో, పరిగణించకూడదో అనే విషయంపై ఏకాభిప్రాయం లేదు మరియు మానవ హక్కుల అమూర్తభావన అనేది ఎప్పుడూ తీవ్ర వేదాంత చర్చ మరియు విమర్శకు దారితీస్తూనే ఉంది. మానవ హక్కుల ఉద్యమాన్ని తీర్చిదిద్దిన ఎన్నో మౌలిక భావనలు రెండవ ప్రపంచ యుద్ధం పరిణామ ఫలితంగా అభివృద్ధి చెందాయి. "మానవ హక్కులు" అనే పదం సాపేక్షంగా ఆధునికమైనది. అయినప్పటికి, ఈ ఆధునిక భావన యొక్క సైద్ధాంతిక పునాదులు వేదాంత చరిత్రలో పురాతన గ్రీస్ నగరం మరియు రోమన్ చట్టం అభివృద్ధి సమయంలో సహజ న్యాయ హక్కులు మరియు స్వేచ్ఛలు మొదలయ్యాయని చెప్పవచ్చు. మానవ చరిత్రలో ఎక్కువ కాలం హక్కులు మరియు స్వేచ్ఛ వంటి భావాలు ఉన్నప్పటికీ, వాటిని ఏ స్థాయి వరకూ ఆధునిక భావనలో "మానవహక్కులు"గా చెప్పవచ్చునేది అస్పష్టం. హక్కులు అనే భావన తప్పకుండా ఆధునిక-పూర్వ సంస్కృతులలో ఉండేది. అరిస్టాటిల్ వంటి ప్రాచీన తత్వవేత్తలు పౌరులకు సంపద మరియు ప్రజా వ్యవహారాలలో భాగస్వామ్యంలో హక్కులపై విస్తారంగా రచనలు చేశారు. (పురాతన గ్రీకులో తో దికాయియన్, స్థూలంగా 'న్యాయబద్ధ హక్కు') కానీ, గ్రీకులు లేదా రోమన్లకు (హీబ్రూలకు సైతం) ఎటువంటి విశ్వజనీన మానవహక్కుల భావన ఉండేది కాదు. ఉదాహరణకు బానిసత్వం అనేది ప్రాచీన కాలంలో సహజ పరిస్థితిగా చెప్పబడేది. ఇంగ్లీష్ మాగ్న కార్టా వంటి స్వేచ్ఛకు చెందిన మధ్యయుగ శాసనపత్రాలు మానవహక్కుల శాసనపత్రాలు కావు, సాధారణ హక్కుల శాసనపత్రాలు అసలే కావు. బదులుగా అవి నిర్దిష్ట రాజకీయ పరిస్థితులలో తయారైన పరిమిత రాజకీయ మరియు చట్టబద్ధమైన ఒప్పందాల రూపంగా ఆవిర్భవించాయి. మాగ్న కార్టా అటుపై హక్కుల గురించి ఆధునిక చర్చల ప్రారంభ సమయంలో పౌరాణిక గాథగా రూపొందింది. చాలా వరకూ ఆధునిక చట్టబద్ధమైన మానవహక్కుల వ్యాఖ్యానాలకు ఆధారంగా పన్నెండు నిబంధనలు (క్రీ.శ1525) యూరోప్‌లో మానవ హక్కుల మొట్టమొదటి లిఖిత రూపంగా భావిస్తారు. అవి కర్షకుల కోరికలలో భాగంగా మొదలై,జర్మనీలో జర్మన్ కర్షకుల యుద్ధంలో స్వాబియన్ లీగ్ ఆవిర్భావానికి దారితీశాయి. స్పెయిన్‌లో క్రీ.శ1542లో ప్రసిద్ధ వల్లడాలిడ్ చర్చలో జువాన్ గినెస్ దే సెపూల్వేడాకు ప్రతిగా బర్తోలోమే దే లాస్ కాసాస్ వాదించాడు, ఇందులో సెపూల్వేడా మానవ జాతి విభిన్న విలువల ఆధారంగా వర్గాలుగా విభజించబడిందన్న అరిస్టాటిల్ దృక్కోణాన్ని బలపరచగా,లాస్ కాసాస్ మానవులు తెగ లేదా మతంతో సంబంధం లేకుండా బానిత్వం నుండి విముక్తి పొందేందుకు సమాన హక్కులు కలిగి ఉన్నారని వాదించాడు. బ్రిటన్లో క్రీ.శ. 1683లో,ఇంగ్లీష్ హక్కుల బిల్లు (లేదా "వ్యక్తి యొక్క హక్కులు మరియు స్వేచ్ఛల ప్రకటన మరియు సింహాసన వారస్వత నిర్ధారణ") మరియు స్కాటిష్ హక్కు అర్హత రెండూ ఎన్నో అణచివేత ప్రభుత్వ చర్యలను చట్ట విరుద్ధం చేశాయి. రెండు ప్రధాన విప్లవాలు 18వ శతాబ్దంలో సంభవించాయి, ఇవి వరుసగా సంయుక్త రాష్ట్రాలు (1776) మరియు ఫ్రాన్సు (1789)లో సంయుక్త రాష్ట్రాల స్వాతంత్ర్య ప్రకటన మరియు ఫ్రెంచ్ పురుషుడు మరియు పౌరుల హక్కుల ప్రకటనకు దారితీశాయి. ఈ రెండూ కొన్న చట్టబద్ధమైన హక్కులను ఏర్పరచాయి. అదనంగా, వర్జీనియా హక్కుల ప్రకటన 1776లో ఎన్నో ప్రాథమిక పౌర హక్కులు మరియు పౌర స్వేచ్ఛలను చట్టం పరిధిలోనికి చేర్చింది. వీటి తరువాత థామస్ పైన్, జాన్ స్టువర్ట్ మిల్ మరియు జి.డబ్ల్యూ.ఎఫ్ హెగెల్ వంటి తత్వవేత్తలు 18వ మరియు 19వ శతాబ్దాలలో మానవహక్కుల తత్వాన్ని అభివృద్ధి చేశారు. మానవ హక్కులు అనే పదం బహూశా పైన్ యొక్క ది రైట్స్ ఆఫ్ మాన్ మరియు 'మానవహక్కుల గొప్ప కారణం"లో తన పాఠకులను వివరిస్తానని చెప్పిన విలియం లాయ్డ్ గారిసన్ యొక్క 1831 రచనలు ది లిబరేటర్ మధ్య ఉపయోగానికి వచ్చి ఉండవచ్చు. 19వ శతాబ్దంలో, మానవహక్కులు బానిసత్వం సమస్య కారణంగా అందరి దృష్టినీ ఆకర్షించాయి. బ్రిటన్‌లో విలియం విల్బర్‌ఫోర్స్ వంటి ఎందరో సంస్కర్తలు, బానిసత్వ నిర్మూలనకై పాటుపడ్డారు. దీనిని బ్రిటిష్ రాజ్యంలో బానిసల మార్పిడి చట్టం1807మరియు బానిసత్వం నిర్మూలన చట్టం 1833 ద్వారా సాధించారు. సంయుక్త రాష్ట్రాలలో,అన్ని ఉత్తరాది రాష్ట్రాలు 1777 మరియు 1804 మధ్యకాలంలో బానిసత్వ వ్యవస్థను నిర్మూలించగా, దక్షిణాది రాష్ట్రాలు మాత్రం ఈ "విచిత్ర వ్యవస్థ"ను కొనసాగించాయి. బానిసత్వం క్రొత్త ప్రాంతాలకు విస్తరించడంపై వివాదం మరియు చర్యల కారణంగా చివరికి దక్షిణాది రాష్ట్రాల వేర్పాటు మరియు అమెరికన్ పౌర యుద్ధం సంభవించాయి. యుద్ధం తరువాత వెనువెంటనే సంభవించిన పునర్నిర్మాణ వ్యవధిలో సంయుక్త రాష్ట్రాల రాజ్యాంగం ఎన్నో మార్పులకు గురైంది. వీటిలో 13వ సవరణ, బానిసత్వం నిషేధం,14వ మార్పు, సంయుక్త రాష్ట్రాలలో

జన్మించిన అందరికీ పూర్తి పౌరసత్వం మరియు పౌర హక్కులు ప్రధానం చేయడం మరియు 15వ మార్పు, ఆఫ్రికన్ అమెరికన్లకు నోటు హక్కు ప్రదానం చేయడం ఉన్నాయి. ఎన్నో సమూహాలు మరియు ఉద్యమాలు మానవహక్కుల పేరిట 20వ శతాబ్దంలో కాలక్రమేణా బలీయమైన సామాజిక మార్పులను సాధించాయి. పశ్చిమ యూరోప్ మరియు ఉత్తర అమెరికాలలో, కార్మిక సంఘాలు కార్మికులకు సమ్మె చేసే హక్కు లభించేలా చట్టాలను ఏర్పరచాయి. దీంతో కనీస పని పరిస్థితులు కల్పించడం మరియు బాల కార్మికత్వం నిషేదించడం లేదా నియంత్రించడం మొదలైంది. స్త్రీ హక్కుల ఉద్యమం ఎందరో స్త్రీలకు ఓటు వేసే హక్కు కల్పించింది. జాతీయ స్వాతంత్ర్యం ఉద్యమాలు ఎన్నో దేశాలలో వలస శక్తులను వెళ్ళగొట్టడంలో విజయం సాధించాయి. వీటిలో అత్యంత ప్రభావవంతమైన ఒకటి మహాత్మాగాంధీ తన స్వదేశమైన భారతదేశానికి బ్రిటీష్ పాలన నుండి విముక్తికై చేసిన ఉద్యమం. ఎంతో కాలంగా అణచబడ్డ తెగలు మరియు మతపరమైన బలహీనవర్గాల ఉద్యమాలు ప్రపంచంలో ఎన్నో చోట్ల విజయం సాధించాయి. వాటిలో ఆఫ్రికన్ అమెరికన్ పౌర హక్కుల ఉద్యమం, మరియు ఇటీవలే జరిగిన భిన్నత్వ అస్తిత్వ రాజకీయ ఉద్యమాలు, సంయుక్త రాష్ట్రాలలో స్త్రీలు మరియు బలహీన వర్గాల తరుపున జరిగిన ఉద్యమాలు ఉన్నాయి.

అంతర్జాతీయ రెడ్ క్రాస్ సమితి స్థాపన, 1864 లీబర్ కోడ్ మరియు 1864లో మొట్టమొదటి జెనీవా సమావేశాలు అంతర్జాతీయ మానవత్వ చట్టం పునాదుల్ని ఏర్పరచాయి, ఇవి రెండు ప్రపంచ యుద్ధాల తరువాత మరింతగా వృద్ధి చెందాయి. ఈ ప్రపంచ యుద్ధాలు, మరియు అవి జరిగిన సమయంలో సంభవించిన అధిక ప్రాణ నష్టం మరియు మానవహక్కుల తీవ్ర ఉల్లంఘటనల వలన ఆధునిక మానవ హక్కుల సాధనాలు అభివృద్ధికి దారితీసాయి. మొదటి ప్రపంచ యుద్ధం తరువాత వెర్సైల్లెస్ ఒడంబడికలో జరిగిన చర్చల ఫలితంగా 1919లో నానాదేశ సమితి స్థాపించబడింది. ఈ సమితి లక్ష్యాలు నిరాయుధీకరణ, సామూహిక భద్రత ద్వారా యుద్ధ నివారణ,దేశాల మధ్య వివాదాల్ని చర్చలు మరియు రాయబారం ద్వారా పరిష్కరించడం,మరియు ప్రపంచ సంక్షేమాన్ని అభివృద్ధిపరచడం,ఆ సమితి శాసనపత్రంలో ఎన్నో హక్కులను ప్రోత్సహించే అధికార పత్రం ఉండేది. అవి తరువాత మానవహక్కుల సార్వత్రిక ప్రకటనలో పొందుపరచబడ్డాయి. 1945 యాల్టా సమావేశంలో,మిత్ర రాజ్యాలు సదురు సమితి పాత్రను కొనసాగించేందుకు కొత్త సంస్థను సృష్టించేందుకు సమ్మతించాయి. ఇది ఐక్యరాజ్యసమితిగా రూపొందింది. ఐక్యరాజ్యసమితి ఏర్పాటైన సమయం నుండి అంతర్జాతీయ మానవహక్కుల చట్టం మరియు అంతర్జాతీయ మానవ హక్కులు చట్టంగా చలామణీ అవుతున్న చట్టం యొక్క భావనలు మరియు విభాగాలను అభివృద్ధి చేశాయి.

# అంతర్జాతీయ సంస్థలు - ఐక్యరాజ్యసమితి

ఐక్యరాజ్యసమితి (యుఎన్) ఒక ప్రభుత్వానుసంధాన సంస్థగా సార్వత్రిక మానవ హక్కుల చట్టం కొరకు అంతర్జాతీయ పరిధిని అన్వయించాలని భావిస్తుంది. యుఎన్ యంత్రాంగంలో అంతర్గతంగా,మానవహక్కుల సమస్యలు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి మరియు ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండిలి యొక్క ప్రాథమిక వ్యవహారంగా ఉంటాయి. మరియు యున్‌లో అంతర్గతంగా వివిధ మానవ హక్కుల ఒడంబడికలను కాపాడే బాధ్యత కలిగిన ఎన్నో సమితులు ఉన్నాయి. మానవ హక్కుల రంగంలో యున్ యొక్క అత్యంత ఉన్నత సంస్థ మానవ హక్కుల హై కమిషనర్ కార్యాలయం. ఐక్యరాజ్యసమితి ఒక అంతర్జాతీయ విధి కలిగి ఉంది.

మానవ హక్కుల మండలి :-ఐక్యరాజ్యసమితి మానవహక్కుల మండలి 2005 ప్రపంచ సమావేశంలో ఐక్యరాజ్యసమితి మానవమక్కుల కమిషన్‌ను భర్తీ చేసేందుకు స్థాపించబడింది. ఇందులో మానవహక్కుల ఉల్లంఘనలను పరిశోధించే అధికార పత్రం ఉంది. ఈ మానవహక్కుల మండలి అనేది జనరల్ అసెంబ్లీ యొక్క ఉప సంస్థ మరియు నేరుగా దానికే నివేదిస్తుంది. ఇది ఐక్యరాజ్యసమితి శాసనపత్రం అర్ధ నిర్ధారణలో సంపూర్ణ అధికారం కలిగిన భద్రతా మండలి తరువాతి స్థానంలో ఉంటుంది. నూట తొంభై ఒక్క సభ్యదేశాలలో నలభై ఏడు దేశాలు ఈ మండలిలో సభ్యులు ఇవి ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ యొక్క రహస్య ఎన్నికలో సరళ అదిపత్యంతో ఎన్నికవుతాయి. సభ్యదేశాలు గర్షింగా ఆరు సంవత్సరాలు ఉండవచ్చు మరియు వారి సభ్యత్వం తీవ్రమైన మానవహక్కుల దుర్వినియోగాల ఫలితంగా తొలగింపబడవచ్చు. ఈ మండలి జెనీవాలో ఉంటుంది. మరియు సంవత్సరానికి మూడు సార్లు సమావేశమవుతుంది. మరియు అత్యవసర పరిస్థితులలో అదనపు సమావేశాలకు పిలుపునిస్తుంది. స్వతంత్ర నిపుణులు (నివేదకులు) :-ఈ మండలిచే మానవహక్కుల దుర్వినియోగాల ఆరోపణలను పరిశోధించేందుకు మరియు మండలికి నివేదికలు సమర్పించేందుకు వినియోగింపబడతారు. మానవహక్కులు ఉల్లంఘనలు సంభవించినప్పుడు భద్రతా మండలిని చర్య తీసుకోవాలని ఈ మానవహక్కుల మండలి అభ్యర్ధించవచ్చు. ఈ చర్యలు అనేవి ప్రత్యక్ష చర్యలు కావచ్చు. జారీలు కలిగి ఉండవచ్చు, మరియు ఈ భద్రతా మండలి ఐసిసి సాధారణ పరిధిలో లేని వ్యాజ్యాలను సైతం అంతర్జాతీయ క్రిమినల్ న్యాయస్థానం (ఐసిసి)దృష్టికి తీసుకురావచ్చు. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి యొక్క ప్రాథమిక బాధ్యత అంతర్జాతీయ శాంతి మరియు భద్రతలను నిర్వహించడం మరియు ఇది యున్‌కు సంబంధించి బలప్రయోగం ఉపయోగించగల ఏకైక సంస్థ. మానవహక్కుల దుర్వినియోగాలను నివారించడం దీని ప్రథమ కర్తవ్యమ్.



**V. Subrahmanyam**
**National Director**

# సమాజంలో ప్రతి పౌరుడికి కొన్ని హక్కులు ఉంటాయి

ప్రభుత్వ అధికారులు సక్రమంగా పౌరుల అవసరాలు తీర్చకపోతే అందుకు తగ్గ చర్యలు పౌరులే తీసుకోవచ్చు


ఒక్కసారి ఇది చూడండి

ఈ మధ్య కొంత మంది మేము పలానా సర్టిఫికెట్ కోరుతూ రెవిన్యూకి పిర్యాదు చేసాం. పలునా డిపార్ట్మెంట్‌కి పిర్యాదు చేసాం కానీ పట్టించుకోవడం లేదు అని చెబుతున్నారు. అందుకే మీ అందరికి ఒక ముఖ్యమైన చట్టం కోసం చెబుదామనుకుంటున్నాను.

పౌర సేవా హక్కు పత్రం అనే చట్టం మనకు ఒకటి ఉంది. ఇది చాలా చాలా విలువైనది.ఉదాహరణకు మన వీధిలో లైట్ వెలగడం లేదు. అప్పుడు మనం ఏం చేస్తాం అధికారులు కు చెబుతాం. వారు వినకపోతే కౌన్సిలర్‌కో చైర్మన్‌కో చెబుతాం. ఆయనా పట్టించుకోకపోతే ఎమ్మెల్యే కో, కలెక్టర్ కో, మంత్రికో చెప్పుకుంటాం. మరి వాళ్ళు కూడా పట్టించుకోకపోతే? అప్పుడు ఎమ్ చేయాలి. మన ఖర్మ ఇంతే అని సరిపెట్టుకోవాలా?

అలాగే కొన్ని సమస్యలు చిన్నవిగా ఉంటాయి. ఇబ్బంది మాత్రం ఎక్కువగానే ఉంటుంది. ఎవరూ పట్టించుకోకపోతే ఏ కలెక్టర్ దృష్టికో తీసుకువెళదం అనిపిస్తుంది. మరలా అంతలోనే ఇంత చిన్న విషయం కలెక్టర్ వరకు తీసుకువెళ్లాలా అనిపిస్తుంది. అలాంటప్పుడు ఎమ్ చేయాలో అర్థం కాదు.

వీటన్నింటికి ఒక పరిష్కారం ఉంది. అదే పౌర సేవా హక్కు పత్రం. ఈ చట్టాన్ని మనం వినియోగించుకోవాలంటే మనమంతా ఒక ముఖ్యమైన విషయాన్ని అలవాటుగా చేసుకోవాలి. మనం నోటి మాటగా పిర్యాదు చేయడం మానుకోవాలి. కాగితంపై సమస్యను రాసి దాన్ని అధికారులకు ఇచ్చేటప్పుడు స్వీకృతి రసీదు తీసుకోవాలి. జిల్లా ఆఫీస్ మ్యానువల్ పేరా26 (ఏ) ప్రకారం ఏ ప్రభుత్వ ఉద్యోగికి అయినా మనం పిర్యాదు చేసినప్పుడు మనం కోరితే వారు తప్పనిసరిగా స్వీకృతి రసీదు ఇవ్వాలి. పోలీస్ వారైనా సరే ఇవ్వవలసి ఉంటుంది. అంటే మనం పిర్యాదు రాసిన తరువాత దాన్ని ఒక జిరాక్స్ తీసి అసలు కాగితాన్ని అధికారులకు ఇచ్చి జిరాక్స్ పేపర్‌పై ఐ రిసీవ్డ్ దిస్ కాపీ అని వారితో రాయించుకుని అధికారి/ గుమస్తా ఎవరైతే వారితో సంతకం పెట్టించుకుని వారి హోదా వివరంగా రాసి రౌండ్ స్టాంప్ వేసి ఇవ్వమని అడగాలి. ఇప్పుడు మీరు అధికారికంగా ఒక పిర్యాదు చేసినట్లు లెక్క. నోటి మాటగా చెప్పినా లేదా కాగితంపై రాసి రిసీవ్డ్ కాపీ తీసుకోకపోయినా మీరు పిర్యాదు చేయనట్టే లెక్క.



**P. Ramachandra Raju**
**A.P. Vice Chairman**


# రహదారుల సమాచారంతో రాజామార్గ్ యాత్ర

హ్యూమన్ రైట్స్,ఢిల్లీ,డిశంబర్,2023 :-ఎన్‌హెచ్ఎఐ కొత్త యాప్ సమస్యలపై ఫిర్యాదులకు అవకాశం. జాతీయ రహదారులపై వాహన దారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఎఐ) రాజ్‌మార్గ్ యాత్ర పేరుతో కొత్త యాప్‌ను విడుదల చేసింది. దీని ద్వారా వాహనదారులు రహదారుల సమాచారం తెలుసుకోవడంతోపాటు సమస్యలపై ఫిర్యాదు చేయచ్చు. అండ్రాయిడ్,గూగుల్ ప్లే స్టోర్ నుండి,ఐఓఎస్ యూజర్లు యాపిల్ యాప్ స్టోర్ నుండి ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. హిందీ,ఆంగ్ల బాషల్లో అందుబాటులో ఉంటుంది. రహదారి ప్రమాదాల నియంత్రణకు యాప్‌లో ప్రత్యేక ఫ్యూచర్ ఉందని ఎన్‌హెచ్ఎఐ వెల్లడించింది. వాహనం పరిమితి వేగాన్ని మించి ప్రయాణిస్తుంటే ఫోన్‌కు అందులో నోటిఫికేషన్ వస్తుందని వివరించింది.

# ఎస్.సి,ఎస్.టి. ఎట్రాసిటి కేసులను ఎలా నమోదు చేయాలి...?

కాకినాడ,హ్యూమన్ రైట్స్,డిశంబర్,2023:-ఎన్.సి, ఎన్.టిలపై జరిగే అత్యాచారాలు రోజు రోజుకీ పెరిగిపోతున్నాయి. పల్లెల్లోనే కాదు పట్టణాలలో విద్యార్థులు, ఉద్యోగులు,వ్యాపారులు మరియు సామాన్య ప్రజలు ఎంతో వివక్షకు, ఎన్నో అవమానాలకు గురవుతున్నారు. అటువంటి అన్యాయానికి, దోపిడికి,దాడులకు గురైనవారు మీకు తెలిసినా... లేక మీరే అత్యాచారాలకు,అవమానాలకు గురై స్థానికంగా పోలీసుల నుండి,కానీ న్యాయవ్యవస్థ నుండి సత్వర న్యాయం జరుగకపోయినా వెంటనే జాతీయ ఎస్‌సి కమీషన్ వారి ఈ టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయండి.1800118888. ఇది ఉచితం. (గమనిక: ఇది జాతీయ ఎస్‌సి కమీషన్ ఢిల్లీ. కనుక ఇక్కడకు ఫోన్ చేయ్యలంటే ఇంగ్లీషు కాని,హిందీలో కాని మాట్లాడవలసి ఉంటుంది.) తరువాత ఈ క్రింద చెప్పిన విధంగా చెయ్యండి.

ముందుగా ఒక లాయర్ ద్వారా మీ సమస్యను వివరించి,లాయర్‌చేత కేసు రాయించి, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్‌సి,ఎస్‌టి ఎట్రాసిటి కేసు పెట్టి, రసీదు తీసుకోవాలి. కేసు కట్టినా, కట్టకపోయినా రసీదు ఉండాలి. ఇంటర్‌నెట్ ద్వారా ఎస్‌సి,ఎస్‌టి ఎట్రాసిటిస్ ట్రాకింగ్ అండ్ మైనారిటి సైట్‌ను ఓపెన్ చేయగా.. ఇది న్యూ కేస్ లేక పాత కేసు అని వివరాలు అడుగుతుంది. ఆవిధంగా మీరు టిక్ పెట్టుకుంటూ వెళ్ళాలి. మీరు పెట్టిన కేసు రిసీప్ట్ మరియు ప్రతిని కూడా అప్ లోడ్ చెయ్యాలి. ఎవరెవరికి ఈ కేసు పంపాలో అడుగుతుంది. డి.జి.పి,ఎస్.పి,కలెక్టర్ అవన్నీ మీరు ఎంచుకొని ఆన్‌లైన్‌లో మీ కేసుని నమోదు చేయాలి. ఆన్‌లైన్‌లో మీరు పెట్టిన కేసు ప్రతిని నెంబర్ సేవ్ చేసి ప్రింట్ తీసి జాగ్రత్తగా ఉంచాలి. అప్పడు మీ కేసుని జాతీయ మీడియా చూస్తుంది. నేషనల్ ఎస్‌సి,ఎస్‌టి కమీషన్‌తో బాటు,జాతీయ మానవహక్కుల సంఘం, జాతీయ దళిత సంఘాలు స్పందించి, వివరణ అడుగుతాయి. అప్పడు మీ రాష్ట్ర డిజిపి,ఎస్పీ, మీ పోలీస్ స్టేషన్ ఎస్.ఐని వివరణ అడిగి మీ కేసు విచారణ స్టేటస్‌ను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, మీ కేసు విచారణను వేగవంతం చేస్తారు. ఈ విధంగా ఖచ్చితంగా వివక్షకు,అన్యాయనికి గురైన బాధితులు మాత్రమే మీకు రాజ్యాంగం కల్పించిన ఈ యాక్ట్‌ను ఉపయోగించుకోగలరు.




Shri.V.David Kalyan Raju

DISTRICT CHAIRMAN, YSR KADAPA & ANNAMAYYA DIST., A.P

# మతం,జాతి,కులం,సెక్స్ జన్మించిన స్థలాల కారణంగా వివక్ష చూపడం నిషేదం..!

ఏ కారణాలవల్ల దేశ పౌరుల పట్ల వివక్ష చూపడానికి వీల్లేదు

మతం,జాతి,కులం,సెక్స్ జన్మించిన స్థలాల కారణంగా రాజ్యం దేశ పౌరులకి వ్యతిరేకంగా వివక్ష చూపడానికి వీల్లేదు (1). మతం,జాతి,కులం,సెక్స్ జన్మించిన స్థలం కారణంగా భారతదేశ పౌరునికి ఈ క్రింది విషయాల్లో ఎలాంటి అనర్హత,నష్టం,పరిమితులుగానీ వుండటానికి వీల్లేదు. 1).షాపుల్లోకి, పబ్లిక్ రెస్టారెంట్లలోకి, హోటల్లోకి మరియు పబ్లిక్ వినోద స్థలాల్లోకి. 2). బావులను చెరువులను,స్నానాల ప్రదేశాలను,రోడ్లని,పబ్లిక్ ప్రదేశాల ఉపయోగించడంలో. అయితే అవి మొత్తంగానీ కొంతమేరకుగానీ రాజ్యం సొమ్ముతో నిర్వహిస్తున్నవైగానీ, సాధారణ ప్రజలకి అంకితమైనవిగానీ అయివుండాలి. స్త్రీలకుగానీ పిల్లలకుగానీ ఏవైనా ప్రత్యేక నియమాలను రాజ్యం రూపొందిచడాన్ని ఈ ఆర్టికల్‌లోని ఏ అంశం నిరోధించదు(3). సాంఘికంగా మరియు విద్యావిషయాలలో వెనుకబడిన తరగతులకి చెందిన పౌరులకిగానీ లేక షెడ్యూల్డ్ కులాల, తెగలకు చెందిన పౌరులకీ వాళ్ళ అభివృద్ధికోసం ఏమైనా ప్రత్యేకమైన నిబంధనల్ని రాజ్యం రూపొందించడాన్ని ఈ ఆర్టికల్‌గానీ లేక ఆర్టికల్ 29లోని ఉపనిబంధన(2)గానీ నిరోధించదు(4). ఆర్టికల్14లో పేర్కొన్న సాధారణ నియమానికి ఒక ప్రత్యేకమైన విషయానికి వర్తించే ఆర్టికల్.మతం,జాతి,కులం,సెక్స్ జన్మించిన స్థలాల కారణంగా వివక్ష చూపడాన్ని మాత్రమే ఈ ఆర్టికల్15లోని సబ్‌క్లాజ్1,2లు నిషేదిస్తాయి. క్లాజ్3,4లు పైరెండింటిలో చెప్పిన వాటికి మినహాయింపుని ఇస్తాయి. స్త్రీలకి,పిల్లలకి,సాంఘికంగా,ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకి షెడ్యూల్డు కులాలకి, తెగలపట్ల కొన్ని ప్రత్యేకతల్ని ఇవ్వడాన్ని ఆమోదిస్తుంది. ఈ హక్కులని ప్రతి వ్యక్తికి కాకుండా,భారతదేశ పౌరులకి మాత్రమే ఆర్టికల్ 15 అభయం ఇస్తుంది. స్త్రీలకి,పిల్లలకి ప్రత్యేకమైన రక్షణలకి ఆర్టికల్15(3) అభయం ఇస్తుంది. ఈ రకమైన రక్షణల్ని విశ్వజనీనంగా ఆమోదించారు. సాంఘికంగా మరియు విద్యా విషయాలలో వెనుకబడిన తరగతులకి చెందిన పౌరులకిగానీ షెడ్యూల్డ్ కులాల తెగలకు చెందిన పౌరులకి వాళ్ళ అభివృద్ధి కోసం ప్రత్యేకమైన నిబంధనల్ని రూపొందించడాన్ని ఆమోదిస్తుంది. 1951లో రాజ్యాంగానికి చేసిన సవరణల్లో ఆర్టికల్‌ని పొందుపరిచారు. మిగతా వర్గాలతో సమానంగా ఈ వర్గాలు రావడానికి ఈ సబ్‌క్లాజ్ ఉపయోగపడుతుందని, ఇది జత చేయనట్లయితే వాళ్ళకి సమానత్వం రావడమనేది కలగానే మిగిలిపోతుందని భావించి ఈ నిబంధనని జతచేశారు.



Shri.V.Jacob

STATE CONVENER, MINORITY CELL, AP

# మహిళలు ఈ చట్టాలు మీ కొరకే....!

గుంటూరు,హ్యూమన్ రైట్స్,డిశంబర్,2023:-సమాజంలో మహిళలు ఏదో ఒక సమస్యలతో సతమతమవుతుంటారు. భార్యభర్తల నుంచి ఉద్యోగి వరకు ఇలా ప్రతి విభాగంలో మహిళలపై కొందరు చిన్న చూపు చూడటం, మరికొందరు అవహేళన చేయడం, ఇంకొందరూ వేదింపులు గురిచేయడం వంటి రకరకాల వాటిబారిన పడి లోలోపల ఇబ్బందులు పడుతుంటారు. ఇలాంటి బాధిత మహిళలకు మన రాజ్యాంగం ఎన్నో చట్టాలు, ఐపిసి సెక్షన్లను కల్పించింది. వాటిపై సరైనా అవగాహన లేకపోవడం,ధైర్యంగా ఫిర్యాదు చేయకపోవడంతో నేటికి ఎందరో మహిళలు లోలోపల బాధపడుతూ మనోవేదనకు గురవుతున్నారు. మహిళలకు అండా ఉన్న చట్టాలు సెక్షన్లలో కొన్ని మీ కోసం.....

సెక్షన్ 100:- ఆత్మరక్షణ కోసం ఎదుటి వారిపై దాడి చేస్తే తప్పులేదు. ఆ సమయంలో సదరు వ్యక్తి చనిపోయినా శిక్షపడదు.

సెక్షన్ 166(బి):- ఈసెక్షన్ ప్రకారం బాధితురాలికి ప్రభుత్వ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స ఇవ్వకపోతే సిబ్బంది యాజమాన్యం మీద కేసు వేయవచ్చు.

సెక్షన్ 354 :-స్త్రీ శరీరాన్ని లైంగిక ఉద్దేశ్యంతో చూసినా,తాకినా,అవమాన పరిచినా, అనుమతి లేకుండా ఫోటో,వీడియో తీసినా ఈ సెక్షన్లు కింద ఫిర్యాదు చేయవచ్చు.

సెక్షన్ 376 :-18ఏళ్ళలోపు ఉన్న యువతితో సెక్స్‌లో పాల్గొంటే నేరం, ఒకవేళ ఆమె ఇష్ట ప్రకారమే చేసినా సదరు పురుషుడికి ఈ సెక్షన్ కింద ఏడేళ్ళు కఠిన కారాగారశిక్ష పడుతుంది.

సెక్షన్ 376:- వైద్యం కోసం వచ్చిన మహిళను లైంగికంగా వేదిస్తే ఈ సెక్షన్ కింద కేసు నమోదు చేయవచ్చు.

సెక్షన్ 494 :-భార్య ఉండగా మరోకరిని పెళ్ళి చేసుకోవడం నేరం. ఇందుకుగాను సంబంధిత వ్యక్తికి ఏడేళ్ళు జైలు ఖాయం.

సెక్షన్ 498(ఎ):- వివాహితను ఆమె భర్తగానీ, భర్త బందువులుగానీ శరీరకంగా, మానసికంగా హింసించినా, అందుకు ప్రేమించినా, ప్రోత్సహించినా ఈ సెక్షన్ కింద కేసు వేయవచ్చు కనీసం మూడేళ్ళు జైలు శిక్షతో పాటు జరిమానా కట్టాల్సి వస్తుంది.

సెక్షన్ 509 :- మహిళలతో అవమానంగా మాట్లాడినా, వేధించేలా సైగలు చేసినా ఈ చట్టం ప్రకారం శిక్షకు అర్హులు.

సెక్షన్ 294 :-రోడ్లు మీద నడుస్తుంటే, బస్టాఫ్ లు ఇంకెక్కడైనా ఒంటిరిగా ఉన్నప్పుడు అసభ్యంగా పాటలు పాడుతూ ఎవరినైనా ఇబ్బంది పెడితే ఈ సెక్షన్ ప్రకారం వారిపై కేసు నమోదు చేయవచ్చు. జరిమానతోపాటు కనీసం మూడు నెలలు జైలుశిక్ష కూడా పడుతుంది.

సెక్షన్ 499:- ఫోటోలు మార్ఫింగ్ చేసి ఇబ్బందికరంగా ఇంటర్నెట్‌లో పెడుతున్న ఘటనలు ఈ మధ్య బాగా వెలుగు చూస్తున్నాయి. ఇలాంటివి మీకు ఎదురైతే ఈ సెక్షన్ ప్రకారం ఫిర్యాదు చేయవచ్చు. నేరం రుజువైతే సదరు వ్యక్తికి రెండేళ్ళు జైలు శిక్ష పడుతుంది.

సెక్షన్ 366:- స్త్రీలు బాలికలను బలవంతంగా ఎత్తుకెళ్ళి పెళ్ళి చేసుకుంటే పదేళ్ళు జైలు శిక్షతోపాటు జరిమానా కూడ పడుతుంది.

**Smt. Ravuri Tara Devi**
**A.P. State Women Cell**
**Chairperson**



## లోక్‌సభలో జనన-మరణ సవరణ బిల్లుకు ఆమోదం

హ్యూమన్ రైట్స్,ఢిల్లీ,డిశంబర్,2023 :- జనన,మరణ నమోదు (సవరణ)బిల్లు 2023 లోక్‌సభ ఆమోదించింది. దీని ప్రకారం విద్యాసంస్థల్లో ప్రవేశానికి,డ్రైవింగ్ లైసెన్స్ జారీకి,ఓటర్ జాబితా తయారికి,ఆధార్ నెంబర్ పొందడానికి,వివాహాన్ని నమోదు చేయించుకోవడానికి ప్రభుత్వ ఉద్యోగంలో చేరడానికి ఒక్క జనన ధృవీకరణ పత్రం ఉంటే సరిపోతుంది. ఈ బిల్లు ద్వారా జాతీయ రాష్ట్రా స్థాయిలో జనన-మరణ డేటాబేస్‌ను తయారు చేసుకోవచ్చు. ఇది పౌరసేవలకు సమాజిక పథకాలకు,డిజిటల్ రిజిస్ట్రేషన్లకు ఉపయోగపడుతుంది.

## రెడ్ లెటర్ డే అంటే..?

హ్యూమన్ రైట్స్,డిశంబర్,2023 :- ప్రతి ఒక్కరికీ ప్రత్యేకమైన, సంతోషకరమైన ,ఎప్పుడూ గుర్తుంచుకునే రోజు ఒకటి ఉంటుంది. దీన్ని 'రెడ్ లెటర్ డే' అంటారు. ఉదా:- ది డే దట్ ఆ స్టార్టెడ్ మై జర్నీ టువర్డ్స్ మై రియల్ కెరీర్ వాజ్ ఏ 'రెడ్ లెటర్ డే ఫర్' మీ

దీని మూలంలోకి వెళితే...వన్స్ ఆపాన్ ఏ టైమ్ రోమన్ రిపబ్లిక్‌లో క్యాలెండర్‌లో ముఖ్యమైన రోజులపై రెడ్‌మార్క్ వేసేవారు. అచ్చు యంత్రం వచ్చే వరకు ఈ సంప్రదాయం కొనసాగింది. ఇప్పటికీ కొన్ని క్యాలెండర్‌లలో పండగలు, ప్రత్యేక సందర్భాలను రెడ్‌మార్క్ వేస్తున్నారు. నార్వే,స్వీడన్,సౌత్ కొరియా,ఇండోనేషియా,లాటిన్ అమెరికా దేశాలలో కొన్ని పబ్లిక్ హాలిడేలను 'రెడ్ లెటర్ డే' గా వ్యవహరిస్తారు.

# లంచగొండి అధికారులకు శిక్ష పడాల్సిందే: సుప్రీంకోర్టు

హ్యూమన్ రైట్స్,న్యూఢిల్లీ,డిశంబర్,2023 :-అవినీతిమయ, లంచగొండి ప్రభుత్వ అధికారులను చట్టం ముందు బోనులో నిలబెట్టేందుకు మరింత కృషి జరగాలని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. లంచగొండి అధికారికి వ్యతిరేఖంగా నేరుగా సాక్ష్యాలు లేని సందర్భాల్లో ఇతరాత్ర సాక్ష్యాధారాలతో శిక్ష ఎలా ఖరారు చేయాలనే వాదనల సందర్భంగా సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాశనం పై విధంగా స్పందించింది. లంచం తీసుకున్న కేసులో అవినీతి ప్రభుత్వ అధికార అక్రమంగా లబ్ది పొందాడనే బలమైన సాక్ష్యాలు, డాక్యుమెంట్లు లేకున్నా ఆ నేరంలో అతడికి ప్రమేయముందని తెలిపే నమ్మదగ్గ సాక్ష్యాలుంటే సరిపోతుందని, అతనిని దోషిగా నిర్ధారిస్తామని జస్టిస్ ఎస్ఏ నజీర్, జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ ఏఎస్ బోపన్న, .జస్టిస్ వి.సుబ్రమణియన్, జస్టిస్ బీఎస్ నాగరత్నల రాజ్యాంగ ధర్మాసనం వ్యాఖ్యానించింది. అవినీతి అధికారులకు శిక్ష పడేలా చేసేందుకు ఫిర్యాదుదారులు, ప్రభుత్వ లాయర్లు అంకింతభావంతో కృషిచేయాలని కోర్టు సూచించింది. లంచగొండి అధికారులను పక్కకు తప్పిస్తేనే అవినీతిరహిత పాలన సాధ్యమవుతుందని ధర్మాసనం పేర్కొంది. 'ప్రాథమిక, బలమైన సాక్షాలు, ఆధారాలు లేని పక్షంలో, ఫిర్యాదుదారులు, బధితుడు మరణించినా లేదా భయంతో ఫిర్యాదుదారు విచారణ సమయంలో సాక్ష్యం చెప్పలేకపోయినా నిందుతుడికి నేరంలో ప్రమేయముందని తెలిపే మౌఖిక, నమ్మదగ్గ ఇతరాత్ర సాక్షాలు ఉన్నా సరిపోతుంది. ఆ అధికారిని దోషిగా తేలుస్తాం. కేసు విచారణలో ప్రభుత్వ అధికారిని శిక్షించకుండా వదిలిపెట్టే ప్రసక్తే లేదు' అని కోర్టు వ్యాఖ్యానించింది. 'ఆ అధికారి లంచం అడగడానికి, లబ్ది పొందడానికి పూర్తి అవకాశం ఉందనేది మొదట నిరూపించగలిగితే చాలు' అని కోర్టు పేర్కొంది.

## సంకెళ్ళు ఎప్పుడు వేస్తారు..?

కాకినాడ,హ్యూమన్ రైట్స్,డిశంబర్,2023 :-ఎవరినైనా అరెస్టు చేసినప్పుడు విచారణలో ఉన్న ముద్దాయిని కోర్టుకి తీసుకువచ్చినప్పుడు సాధారణంగా సంకెళ్ళు వేస్తారు. సంకెళ్ళు అసాధారణ పరిస్థితుల్లో తప్ప వేయకూడదు. అదే విధంగా అరెస్టు అనేది కూడా అత్యవసరమైనప్పుడు మాత్రమే వేయాలని సుప్రీంకోర్టు జోగిందర్‌కుమార్ కేసులో స్పష్టం చేసింది. అరెస్టు చేసే అధికారం ఉండటం ఒక ఎత్తు. దానికిగల కారణాలను చూపించడం మరో ఎత్తు. అధికారముందని అరెస్టు చేయడం కాదు. దాన్ని సమర్ధించుకునేందుకు న్యాయబద్ధత కూడా ఉండాలి. వ్యక్తిని అరెస్టు చేసి బంధించడం అనేది ఆ వ్యక్తి ప్రతిష్టకి ఎంతో భంగం కలిగిస్తుంది. కాబట్టి ఆరోపణ రాగానే అరెస్టు చేయడం కాకుండా వివేచనతో ఆలోచించి తగు కారణాలు ఉన్నప్పుడు మాత్రమే అరెస్టు చేయాలి. రోటీన్ వ్యవహారం లాగా ఆరోపణ రాగానే వ్యక్తులని అరెస్ట్ చేయకూడదు. రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను కాపాడటంలో పోలీసుల బాధ్యత ఎంతో ఉంది. సంతృప్తికరమైన కారణాలు ఉన్నప్పుడు హీనమైన నేరాలకు పాల్పడినప్పుడు మాత్రమే అరెస్టు చేయాలి.

## సుప్రీంకోర్టు మొబైల్

**యాప్ 2.0 ప్రారంభం** న్యూఢిల్లీ: ఆండ్రాయిడ్ వెర్షన్ 2.0 మొబైల్ అప్లికేషన్‌ను సుప్రీంకోర్టు బుధవారం ప్రారంభించింది. ఈ యాప్ ద్వారా కోర్టు కార్యకలాపాలను న్యాయమూర్తులు, న్యాయవాదులు, కేంద్రశాఖల నోడల్ అధికారులు రియల్ టైమ్‌లో వీక్షించవచ్చు. గూగుల్ ప్లేస్టోర్ నుంచి ఈ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ సూచించారు. ఐఒఎస్ వెర్షన్ మరో వారం రోజుల్లో అందుబాటులోకి వస్తుందన్నారు. యాప్‌లో లాగిన్ కావడం ద్వారా సుప్రీంకోర్టు ప్రొసీడింగ్స్ ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చని తెలిపారు. కేసులు ఉత్తర్వులు, తీర్పులు, పెండింగ్ కేసుల స్థితిగతులను తెలుసుకునేందుకు వీలవుతుందని చెప్పారు.

# క్రిస్మస్ అంటే ఏమిటి...? ఏసుక్రీస్తుని రక్షకునిగా ఎందుకు నమ్ముతారు...?



**పరిశుద్ధులని మన చట్టం ఈ పదాన్ని ఎందుకు వాడలేదు....?**

హ్యూమన్ రైట్స్ :- క్రైస్ట్+మాస్=క్రిస్మస్. క్రిస్మస్ అంటే క్రీస్తును ఆరాధించుట...యేసుక్రీస్తుని రక్షకునిగా ఎందుకు ఆరాధిస్తారు..? భగవంతుడు పరిశుద్ధుడు. పరిశుద్ధత లేనివాడిని ప్రజలకు మాదిరి చూపని వాడిని భగవంతుడిగా ఎవ్వరూ విశ్వసించరని సామాన్యంగా చెప్పవచ్చు. మరి భగవంతుడు పరిశుద్ధుడైతే ఆయనను నమ్మిన భక్తులు కూడా పరిశుద్ధులుగా ఉండాలి కదా...? పరిశుద్ధత అనగా ప్రస్తుత మన చట్టాలు వేటికి శిక్షలు వేస్తున్నాయో వాటి విషయంలో జాగ్రత్త కలిగి చట్టాలను వ్యతిరేకించకుండా మంచిగా ఉంటే ఆ వ్యక్తిని ఏ చట్టం శిక్షించదు. ఇది భూమిమీద జరిగే కార్యాక్రమం. ఇదే భగవంతుడు చెప్పేది. ఈ భూమి మీద నరహత్య చేయకూడదు, వ్యభిచరించకూడదు,దొంగిలకూడదు,అబద్ధ సాక్ష్యం చెప్పకూడదు,మోసం చేయకూడదు,భూతులు మాట్లాడకూడదు,మధ్యపానం చేయకూడదు, తల్లితండ్రులను గౌరవించాలి. అన్యాయం చేయకూడదు, ఇదే బైబిల్ ద్వారా యేసుక్రీస్తు చెప్పేది. వీటిని చేయకుండా ఎవరు ఉంటారో వారిని బైబిల్ పరిశుద్ధులు అని అభివర్ణించింది. ఈ తప్పులు చేయనివారిని క్రైస్తవులు అంటారు. ఎందుకంటే ఇటువంటి తప్పులు చేసి యేసుక్రీస్తును రక్షకునిగా నమ్ముకొనుట ద్వారా ఆ తప్పులు ఇక జన్మలో చేయరు.చేయాలన్నా భగవంతునికి భయపడతారు. అలా తప్పులు చేయనివారిని యేసుక్రీస్తు మోక్షానికి తీసుకుని వెళ్తారు. ఇది బైబిల్ చెప్పిన సత్యం. తప్పులు చేసిన వారిని బైబిల్ పాపులు అని సంబోధిస్తుంది. మన చట్టం క్రిమినల్స్ లేదా దోషులు అని సంభోధిస్తుంది. ముఖ్యంగా యేసుక్రీస్తును నమ్ముకోవడానికి మూల కారణం ఇదే. ప్రపంచంలో 1600 మతగ్రంధాలు ఉన్నప్పటికీ బైబిల్ తప్ప మరే ఇతర మత గ్రంధాలు ఈ తప్పులు చేయకూడదని స్పష్టంగా చెప్పలేదు. బైబిల్ మాత్రమే చెప్పింది. బైబిల్ చదివినవారు, బైబిల్‌ను ప్రకటిస్తున్నప్పుడు విన్నవారు మాత్రమే అనగా పై తప్పులు చేసి మానసికంగా పశ్చాత్తాపం పడిన వ్యక్తులు మాత్రమే పాపభీతి కలిగి లోకంలో తప్పులు చేసాను,మరణించిన తరువాత మోక్షానికి వెళ్ళకపోతే నరకం పాలైపోతాము అని భయపడినవారు మాత్రమే యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరిస్తారు. అందుకే క్రీస్తు పూర్వం 500 సంత్సరాలలో వ్రాయబడిన ఉపనిషత్తులలో భగవంతుడుని ఆనాటి మహర్షులు ఈ విధంగా ప్రార్ధించారు. అసతోమ - సద్గమయ ,తమసోమ - జ్యోతిర్గమయ, మృత్యోర్మ - అమృతంగమయ, ఓంశాంతి శాంతి...హీ. అనగా అసతోమ - సద్గమయ అంటే నేను అసత్యంలో ఉన్నాను. నన్ను సత్యంలోనికి నడిపించు అని,తమసోమ - జ్యోతిర్గమయ అనగా నేను లోకమనే పాపపు చీకటిలో ఉన్నాను పాపంలేని వెలుగులోనికి నడిపించు,మృత్యోర్మ - అమృతంగమయ, అనగా మరణకరమైన వాడిగా ఉన్నాను నన్ను జీవంలోనికి (మోక్షంలోనికి)నడిపించు అని ఆనాటి మహార్షులు ప్రార్ధించినట్లుగా యేసుక్రీస్తు ఈ భూమి మీద పాపులను ప్రేమించి దేవుని కుమారుడిగా ఈ లోకానికి పాపులను రక్షించే రక్షకునిగా పుట్టారు. కారణం రక్తం ప్రాణం. రక్తం ప్రతి పాపమును పరిశుద్ధపరుస్తుందని సామాన్యంగా మనకు తెలిసిందే. ఆ కారణంచే సర్వమానవాళి(మానవులందరి) పాపాలను పరిహరించుట కొరకు ఆయన ఒక్కసారే బలిగా శిలువపై తన ప్రాణాన్ని(రక్తన్ని) పాపులమైన మనుషుల కొరకు (నేను పాపం చేసాను అని గుర్తించిన వారి) కోసం తన రక్తాన్ని శిలువపై కార్చి వేదాలలో తెలిపిన విధంగా యజ్ఞబలిపశువు ఎలాగైతే మరణిస్తుందో అలానే పాపుల కొరకు యేసుక్రీస్తు తన చివరి రక్తం బిందువు వరకు రక్తం కార్చి, మరణించి తిరిగి లేచారు. భూమిపై మరణించిన ప్రతి వ్యక్తి తిరిగి లేస్తాడు అనే నమ్మకాన్ని కలిగించిన ఏకైక రక్షకుడు యేసుక్రీస్తు. యేసుక్రీస్తు శిలువపై మరణించి తిరిగి నేను మూడవ దినాన్న తిరిగిలేస్తాను అని చెప్పి తిరిగి లేచి యేసుక్రీస్తును నమ్మిన ప్రతి వ్యక్తికి నమ్మకాన్ని కలిగించారు. దానినే పునరుద్ధానం అంటారు. అందుకే పాపం చేసిన ప్రతి మనిషి యేసుక్రీస్తును ఆకర్షిస్తాడు. కాబట్టే పాపం చేసిన ప్రతి వ్యక్తి క్రీస్తును రక్షకునిగా అంగీకరిస్తున్నాడు. కాబట్టే యేసుక్రీస్తు పాపుల రక్షకుడు అయ్యారు. ఒకవేళ మీలో ఎవరైనా ఈ పాపాలు చేస్తే ఒక్కసారి యేసుక్రీస్తును ట్రై చేయండి.లేదా బైబిల్ చదవండి.సత్యాన్ని తెలుసుకోండి. మోక్షానికి పోయే మార్గాన్ని తెలుసుకోవచ్చు అని బైబిల్ చెప్పింది. తప్పులేదు ఎందుకంటే ఈ భూమిమీద మనిషి బ్రతకడానికి,సాధించడానికి చమటోడుస్తున్నాము. కానీ సత్యాన్ని అనగా భగవంతునిని తెలుసుకోవడానికి ఎందుకు బైబిల్ చదవకూడదు....?

# డబ్ల్యూ హెచ్ ఓ కు కరోనాపై పూర్తి అవగాహన లేదు

**హ్యూమన్ రైట్స్,కాకినాడ,డిశంబర్,2023 :–** ఇది నిజం... కరోనా వచ్చి దాదాపు 3 సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికి డబ్ల్యూ. హెచ్.ఓకు కరోనాపై ఇప్పటి వరకు సరైన అవగాహన లేకపోవడం బాధాకరం.కరోనా కోసం జాగ్రత్తలు చెప్పడమే కాదు దానికి ప్రత్యమ్నాయ ఏర్పాటు చేయాలి. పేరుకు ప్రపంచ ఆరోగ్య సంస్థే కాని కరోనా వచ్చిన తరువాత ప్రజలలో వచ్చే మార్పులు కానీ లేక వారు ఎదుర్కొబోతున్న సమస్యలపై కానీ మరణాలపై కానీ ,తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్పష్టత లేదు. నిజానికి కరోనా వచ్చిన తరువాత ఇప్పటి వరకు ప్రజలను భయభ్రాంతులను చేసే విధంగా కరోనా లేదు. దాని ప్రభావం తగ్గినప్పటి నుంచి కరోనాను ఒక సామాన్య వైరస్‌గా ప్రజలు, వైద్యులు చూస్తున్నారు. కానీ బలవంతులు, చిన్నవయస్సు కలవారు,యువకులు హఠాత్తుగా మరణిస్తున్నారు. ఇక్కడ గుర్తించాల్సిన విషయం ఏమిటంటే నిజానికి కరోనా వచ్చిన వారు బాగానే ఉన్నారు. కానీ కరోనా వచ్చిన వారు వ్యాక్సిన్ వేయించుకున్నవారు మరణిస్తున్నారనే వాదన ప్రజల నుండి గట్టిగా వినిపిస్తుంది. దానికి కారణం వ్యాక్సిన్ మీద వచ్చిన అపోహలే కారణం కావచ్చు. నిజానికి మనిషిలోతుల్లోకి వెళ్ళి మనం అధ్యాయనం చేద్దాం. భూమి మీద 1600 మత గ్రంధాలు ఉన్నాయి. వీటిలో మానవుని గూర్చి సుస్పష్టంగా మరియు వివరణాత్మకంగా తెలియజేసిన ఒకేఒక్క గ్రంధం బైబిల్ మాత్రమే. ఎందుకంటే మానవుని నిర్మాణం ఈ ఒక్క బైబిల్ గ్రంధం మాత్రమే సవివరంగా తెలియజేసింది. అందుబాటులో ఉన్నవారు ఆదికాండం మొదటి రెండు అధ్యాయాలు చదివితే ఎవరికైనా అర్ధం అవుతుంది. భగవంతుడు మానవుని తన పోలిక చొప్పున,తన చేతులతో చాలా శ్రద్ధగా నిర్మించారు. తన ఊపిరినే భగవంతుడు చేతితో తయారు చేసిన మానవుని నాశికారంధ్రంలో ఊదగా నరుడు జీవాత్మగా మారి మనిషిగా బ్రతుకుతున్నాడని చెప్పబడింది. దీనిని ప్రపంచ శాస్త్రవేత్తలు చాలా గట్టిగా సమర్ధిస్తూ భగవంతుడు మానవుని చేసిన క్రియేషన్ అత్యధ్భుతమని వర్ణించారు. ఇది కరోనాలో ప్రూవ్ అయింది. మానవ శరీరంలో తెల్లరక్త కణాలు మానవ శరీరంలో ఏదైనా వైరస్ ప్రవేశిస్తే దానిని సమర్ధవంతంగా ఎదుర్కొని వాటిపై దాడి చేసి వాటిని శరీరం నుండి తొలగిస్తాయి. అంటే నిర్వీర్యం చేసేస్తాయి. దానిని బట్టి మానవుడు ఆరోగ్యంగా ఉంటాడు. ఇది భగవంతుని అద్భుతమైన సృష్టి.నిజంగా కరోనా ద్వారా మనిషి చనిపోతున్నాడు అంటే మనం భగవంతుని సృషిని అవహేళన చేసినట్లే. ఈ క్రమంలో మనం చూస్తే కరోనా ద్వారా మానవుని శరీరంలోకి ప్రవేశించిన కరోనా వైరస్ నిజంగా ప్రభావితం చేస్తే ఈపాటికి ఇండియా జనాభాలో 3వ భాగం ప్రజలు చనిపోయి ఉండేవారు. ఎందుకంటే వైరస్ శరీరంలో ఉన్నంత కాలం మనిషి ఆరోగ్యంగా ఉండేవాడు కాదు. నిత్యము జ్వరంతో,తలపోటు,దగ్గు,ఊపిరితిత్తుల సమస్యల వల్ల బాధపడుతూ ప్రాణాలను కొల్పోయేవాడు. కానీ ఇప్పటి వరకు ఇది ఎక్కడ జరగలేదు. అలా జరిగింది అంటే భగవంతుడు మానవుని నిర్మించిన విధానంలో లోపం ఖచ్చితంగా ఉందని చెప్పవచ్చు. కానీ అలా జరగలేదు. ప్రపంచ శాస్త్రజ్ఞులు సహితం దీనిని గంటాపథంగా చెప్తూనే ఉన్నారు. మానవ శరీరం అద్భుతమని అది దేనినైనా తట్టుకొనే విధంగా భగవంతుని సృష్టి ఉందని తెలియజేసారు. అలాంటప్పుడు కరోనా వచ్చిన వారు ఏవిదంగా మరణిస్తారు...? ఇక్కడ తెలుసుకోవాల్సింది ఒక్కటే. కరోనా వచ్చిన చనిపోతున్నవారు వ్యాక్సిన్ వేసుకున్నారా...? అనే విషయం స్పషం కావాలి..? అలా జరిగితే దానికి తగిన విరుగుడు ఏమిటి...?మనిషి తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటి...?డబ్ల్యూహెచ్ఓ ఇస్తున్న సూచనలు,సలహాలు ఏమిటి..? ఖచ్చితంగా ప్రజలకు తెలియజేయాలి. కరోనా వచ్చిన వారు ఎక్కువగా అలసిపోకూడదు అంటే కుదరదు. ఎందుకు అలసి పోకూడదు. అలసిపోతే వచ్చే సమస్య ఏమిటి..?దానికి పరిష్కార ఏమిటి...? అసలు ఎందుకు అలా జరుగుతుంది...? అనేది తెలియజేయాలి. అసలు వారు చెప్తున్న దానిలో ఎంతవరకు నిజమున్నది. కొంతమంది వ్యాక్సిన్ వేసుకున్నవారికి రక్తం గడ్డగడుతుంది. కాబట్టి చనిపోతున్నారని కొందరి వాదన అదే నిజమైతే మరి దానికి ప్రభుత్వం ఏవిధమైన చర్యలు తీసుకుంటుంది...? ఎన్నో రకాల పరిశోధనలు జరుగుతున్నాయి. మరి రక్తం గడ్డగట్టకుండా ఉండటానికి మందులు లేవా..? అంటే ఉన్నాయి... మరి వాటి వివరాలు ఎవరు చెప్తారు...? కేంద్ర ప్రభుత్వానికి బాధ్యత లేదా..? అలసిపోకుండా పనిచేయ్యాలంటే సామాన్య ప్రజానీకానికి అవకాశం ఉందా..? కూలీ పనిచేసుకుంటున్నవారు, కష్టపడి పనిచేస్తున్నవారు ఎంతమంది ఉంటారు...? కోట్లల్లో ఉంటారు. ఆవేశపడకుండా పనిచేయడం కుదరని వారు కోట్లల్లో ఉంటారు. మరి వారి పరిస్థితి ఏమిటి...? ఎన్నో ప్రశ్నలు...? నోటితో చెప్తే కుదరదు. దానికి విరుగుడు కూడా కల్పించాలి. అందుకే కదా ప్రభుత్వరంగ సంస్థలు ఉండేది. ప్రజల బాగుకోసం ప్రత్యేక విభాగంను ఏర్పాటుచేసి ప్రజల ప్రాణాలను కాపాడేందుకు తగు చర్యలు తీసుకోకపోతే దేశం బలవంతులైన పౌరులను కోల్పోతుంది. నిజంగా వ్యాక్సిన్ వేసుకున్నవారు కానీ,కరోనా వచ్చిన వారు కానీ తీసుకోవాల్సిన జాగ్రత్తలు మనకు తెలియదు కానీ దీని ప్రభావం వల్ల రక్తం గడ్డకడుతుందని కరోనా సమయంలో వైద్యులు తెలియజేసిన విధానంను బట్టి మన ఆయుర్వేద శాస్త్రం చెప్పిన ప్రకారం ప్రతీ ఒక్కరూ ప్రతీరోజూ ఉదయమునే ఒక ఇంచు ముక్క అల్లం తినాలి. అల్లం తినడం వల్ల రక్తం ప్రసరణ సజావుగా జరుగుతుంది.రక్తం పల్చబడుతుంది. కాబట్టి కరోనా వచ్చి,వ్యాక్సిన్ వేసుకున్న ప్రతీ ఒక్కరూ ఈ చిట్కాను ఫాలో అయ్యి ప్రభుత్వం కరోనాపై సరైన సమాచారం పౌరులకు తెలియజేసే వరకు, తగు చర్యలు తీసుకోవాలని చెప్పేవరకు ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ జాగ్రత్తలు పాటిద్దాం.

## విద్యార్థులకు 9వ తరగతి నుండి ఓటుపై అవగాహన




హ్యూమన్ రైట్స్,ఢిల్లీ,డిశంబర్,2023 :- యువత ఓటు హక్కుకు అర్హత పొందగానే సత్వరం ఓటర్లగా నమోదు చేసుకొని,ఆ హక్కును వినియోగించుకునేలా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ప్రధాన ఎన్నికల కమీషనర్(సిఈసి) రాజీవ్ కుమార్ తెలిపారు. ఈ ప్రక్రియలో భాగంగా విధ్యార్థులకు 9వ తరగతి నుంచే ప్రజాస్వామ్యమంటే తెలియపరిచేలా విద్యా మంత్రిత్వశాఖతో ఈసి త్వరలో ఒప్పందం కుదుర్చుకోనున్నట్లు వెల్లడించారు. స్కూల్ స్థాయిలోనే ఓటు హక్కుకు పాదులు ఏర్పాటు చేయాలన్నది తమ అభిమతం అన్నారు. ఎన్నికల సంఘం జాతీయ ఐకాన్‌గా ప్రముఖ హిందీ నటుడు రాజ్‌కుమార్‌రావు నియమకాన్ని అధికారికంగా ప్రకటిస్తూ ఆయన మాట్లాడారు. “విద్యార్థి దశలోనే ప్రజాస్వామ్యంలో ఓటర్ పాత్ర గురించి యువత అర్థం చేసుకోవాలి. 18 ఏళ్లు వచ్చాక ఓటర్లుగా మారుతున్నవారిలో ఈ చైతన్యం అంతగా కనిపించడం లేదు. ఎందుకు ఓటు వేయాలి. ఎవరికి ఓటు వేయాలి...?వంటి విషయాలలో వీరు మానసిక సిద్ధంకావడం లేదు.”అని రాజీవ్‌కుమార్ చెప్పారు. ఈ నేపథ్యంలో విద్యామంత్రిత్వశాఖతో తాము కుదుర్చుకునే అవగాహన ఒప్పందం ఎం.ఓ.యు.ద్వారా ప్రజాస్వామ్య మూలాలు గూర్చి సిలబస్‌లో చేర్చి విద్యార్థులను ప్రభావితం చేయాలనేది ఈసి ప్రణాళికగా తెలిపారు.

## మరణించిన కుమారుడి ఆస్తిలో తల్లికి వాటా..?కర్ణాటక హైకోర్టు



హ్యూమన్ రైట్స్,బెంగుళూరు, డిశంబర్,2023 :-చనిపోయిన కుమారుడి వారసత్వ ఆస్తికి తల్లి కూడా వాటాదారు అవుతుందని కర్ణాటక ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. మరణించిన తన కుమారిడి ఆస్తిలో తల్లికి వాటా ఉందంటూ ఓ జిల్లా ప్రధాన సెషన్స్ న్యాయస్థానం ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ టి.ఎన్.సుసీల్ అమ్మ అనే మహిళ వేసిన దావా జస్టిస్ హెచ్.పి.సందేస్ వివరించారు. చిక్కమగుళ్ళురుకు చెందిన ఆమె కుమారుడు సంతోష మరణించిన సమయానికే వారసత్వంగా వచ్చిన ఆస్తిలో ఆమెకు వాటా లభించిందని ఉన్నత న్యాయస్థానంలో డిఫెన్స్ న్యాయవాది వాదించారు. ఆ వాదనలను న్యాయవాది తోపిపుచ్చారు. సంతోషం తను మరణించే సమయానికి వీలునామా వ్రాయకపోవడం, భార్య ఇతర కుటుంబ సభ్యుల పేరట ఆస్తిని నమోదు చేయకపోవడాన్ని వివరించారు. ఇటువంటి సందర్భలలో హిందూ అవిబాగ్య కుటుంబంలో తల్లి మొదటి వారసురాలు అవుతుందని గుర్తుచేశారు. దిగువ న్యాయస్థానం ఆదేశాలు లోపభూయిష్టంగా ఉన్నాయని న్యాయమూర్తి వ్యాక్యానించారు. అర్జిదారికి భర్త ఉన్నప్పటికి హిందూ వారసత్వ చట్టం ప్రకారం కుమారుడి ఆస్తిలో ఆమెకు వాటా దక్కుతుందని ఆస్తిలో తల్లికి సమాన హక్కు ఉంటుందన్న అంశాలను దిగువ న్యాయస్థానం పరిగణలోనికి తీసుకోలేదని జస్టిస్ సందేశ్ పేర్కొన్నారు.

## భాగస్వామి బ్రతికి ఉండగానే మరో పెళ్ళి చేసుకోవాలంటే ప్రభుత్వ అనుమతి తప్పసరి..!



హ్యూమన్ రైట్స్,అస్సాం,డిశంబర్,2023 :- భాగస్వామి బ్రతికివుండగానే మరో పెళ్ళి చేసుకొవాలనుకునే ఉద్యోగులు సిబ్బంది వ్యవహారాల శాఖ నుంచి తప్పని సరిగా అనుమతి తీసుకోవాలని అస్సాం ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. అనుమతి తీసుకోకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. అయితే అందులో మొదటి భాగస్వామికి విడాకుల విషయాన్ని ప్రస్తావించలేదు. మగవారైన, ఆడవారైన ఏ ప్రభుత్వ ఉద్యోగి భాగస్వామి బ్రతికి ఉండగా మరో పెళ్ళి చేసుకోవాలంటే అనుమతి తీసుకోవాల్సిందే. దానికి పర్సనల్ లా ప్రకారం ప్రభుత్వం అనుమతి ఇస్తుంది. అని గత నెల 20వ తేదిన ఇచ్చిన తీర్పులో పేర్కొంది.

# నీవు వేసే ప్రతీ అడుగు ఎలా ఉండాలి...?



1. జీవితంలో సంతోషంగా ఉండాలంటే ప్రతి విషయంలో సహనం ఉండాలి. మనసు ఎప్పుడూ పాలలా ఉండాలి. నీళ్లలా కాదు, ఎందుకంటే పాలలో ఎన్ని నీళ్ళు కలిపినా తన రంగు మారదు. అదే నీళ్లలో కొంచెం పాలు పోసినా దాని రంగు మారిపోతుంది.
   కాబట్టి ఏది మారినా మనం మార కూడదు. మన మనసు మారకూడదు, ఎప్పుడూ స్వచ్ఛంగా ఉండాలి. ఏదైనా మనసు కష్టం అనిపించినప్పుడు మంచితనానికి విలువ లేదు అని అనుకుంటారు కానీ ఆ మంచితనమే మనల్ని కాపాడుతుంది అన్నది నిజం.
2. మన మాటలు, మన ఆలోచనలూ మన ప్రవర్తన మీదే కాకుండా మనతో పాటు వున్న వారి మీద కూడా ప్రభావితం చేస్తాయి. కాబట్టి మంచి ఆలోచనలు చేయాలి. అందరితో ప్రేమగా వుండాలి. సాటి మనిషికి సహాయం చేయకపోయినా పరవాలేదు కానీ సాటి మనిషిని ఇబ్బంది పెట్టే గుణం వుండకూడదు.
3. ఆశించి జీవించే వ్యక్తిలో ఆత్మీయత వుంటుంది. అందరికీ మంచి చేసే వాడు ముందుగా చేస్తానని చెప్పడు, తరువాత నేనే చేసేననీ చెప్పడు అటువంటి వారిని మనమే గుర్తించాలి, గౌరవించాలి.
4. అదృష్టం అంటే ఆస్తి అంతస్తులు ఉండడం కాదు చేతినిండా పని, కడుపునిండా తిండి, కంటినిండా నిద్ర, కష్టసుఖాలను పంచుకునే సన్నిహితులను కలిగి వుండడం మాత్రమే అదృష్టం.

## మొసలి కన్నీరు అంటే అర్థం ఇదే...!

హ్యూమన్ రైట్స్,డిశంబర్ 2023:- ఏదైనా జంతువులను మొసలి తిన్నప్పుడు ఆ జంతువుల లవణాలు మొసలి కడుపులో చేరుతాయి. మొసలి చర్మం గట్టి కవచంవలె ఉండి స్వేధ రంధ్రాలు లేనందున అధిక లవణాలను విసర్జించడానికి కంటి ద్వారా నీటిని కారుస్తుంది. ఈ నీటి ద్వారా మొసలి శరీరానికి అవసరంలేని లవణాలు బయటకు పోతాయి. అంటే మొసలి కన్నీరు కారిస్తే జాలిపడాల్సిన అవసరం లేదు. అది ఏదో జంతువుని స్వాహా చేసి కన్నీరు కారుస్తుంది. అందుకే ఎవరైనా తప్పు చేసి అమాయకంగా నటిస్తూ ఏడ్చినప్పుడు 'చూడరా మొసలి కన్నీరు కారుస్తున్నాడు ' అంటారు. ఇదే మొసలి కన్నీటి వెనుక ఉన్న కారణం.

# పట్టుదల ఉంటే దేనినైనా సాధించవచ్చు...!



హ్యూమన్ రైట్స్,డిశంబర్,2023 :-జాతి వివక్షతతో ఒక యువకుడు రైలు పెట్టెలో నుండి త్రోసివేయబడ్డాడు, ఆ సంఘటన జాతి, వర్ణ వివక్ష చూపేవారి పై పోరాటానికి నాంధీ పలికింది. ఆ యువకునిలో రగులుతున్న ఉద్యమ జ్వాలను చూసి ఈ బక్కపలుచని యువకుడు ఒంటరిగా ఏమి సాధించగలడు అని, జాతి వివక్షతకు గురౌతున్న వారే ఆయనకు సహాయం చెయ్యలేదు, కాని ఆ యువకునిలో వున్న కార్యదీక్ష, నాయకత్వపు లక్షణాలు చూసి ఒక్కొక్కరు ఉద్యమంలో చేరారు. అదే స్ఫూర్తితో మనదేశానికి తిరిగి వచ్చి స్వాతంత్ర్య సంగ్రామం కొనసాగించి మన దేశానికి స్వాతంత్ర్యం సంపాదించి, మనకు జాతిపితగా నిలిచారు.ఆయనే మనం మనసార మహాత్మా అని పిలుచుకొనే గాంధీజీ. అక్షర జ్ఞానం లేని అడవి బిడ్డలకు, దేశ పరిస్థితి తెలియని అమాయకపు ప్రజలకు, జరుగుతున్న అన్యాయాన్ని సహించలేక ఒక యువకుడు తన వారిని వదులుకొని, ఆ అడవి బిడ్డలకు చేరువై భరతమాత స్వేచ్ఛకై తమ ప్రాణాలను సైతం లెక్కచేయక తెల్లవారితో పోరాడటానికి వారిని చైతన్య పరిచాడు, అంటే ఆ యువకునిలో ఉన్న కార్యధీక్ష, దేశ భక్తి, ఎంతగొప్పదో ఆలోచించండి. ఆ అమాయకపు ప్రజలను చైతన్య పరచడానికి ఆ యువకుడు సహనంతో ఎంత శ్రమించి ఉంటాడో అర్థంచేసుకొండి, అతడే మన మనసుల్లో చెరగని ముద్ర వేసిన అగ్గిపిడుగు, మన ఆలోచనల్లో శాశ్వతంగా నిలిచిన విప్లవ జ్యోతి అల్లూరి.అక్షరాస్యత, అవగాహన, లేని ఆ రోజుల్లో కేవలం ధృడ సంకల్పం, కార్యదీక్ష, క్రమశిక్షణ కలిగి ఐకమత్యంతో ముందుకు సాగి పోరాటం సాగించారు, సాదించారు. కాని అక్షరాస్యత, అవగాహన, కలిగి ఉన్న ఈ రోజుల్లో మనం ఉద్యమాలు నడిపించనవసరం లేదు, సత్యాగ్రహాలు, ప్రాణత్యాగాలు చెయ్యనవసరం లేదు. కేవలం మనలను మనం చైతన్యపరచుకొని నైతిక విలువలు పాటించడం అలవాటు చేసుకొని, మన పిల్లలకి వాటిని పాటించడం నేర్పిస్తే చాలు,.



Shri.M.Ramesh Kumar
JOINT SECRETARY, ARAKU VALLEY,

# శాసన వ్యవస్థకు వదిలిపెట్టడం మేలు..!బార్‌కౌన్సిల్

హ్యూమన్ రైట్స్,ఢిల్లీ,డిశంబర్,2023 :- స్వలింగ వివాహలకు చట్టబద్ధత కల్పించే విషయంలో సుప్రీం కోర్టు జోక్యం చేసుకోవడానికి బదులు దానిపై చట్టం చేసే స్వేచ్ఛను శాసన వ్యవస్థకు వదిలిపెట్టడమే మేలని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తీర్మానించింది. అందువల్ల సుప్రీంకోర్టు ప్రస్తుతం విచారణ జరుపుతున్న కేసులో ఎలాంటి నిర్ణయం వెలువరించరాదని విజ్ఞప్తి చేసింది. అన్ని రాష్ట్రాల బార్ కౌన్సిల్ ఉమ్మడి సమావేశంలో ఈ మేరకు తీర్మానాన్ని ఆమోదించింది. ప్రస్తుతం కోర్టు ముందు పెండింగ్‌లో ఉన్న స్వలింగ వివాహల కేసును చూసి దేశంలోని ప్రతీ పౌరుడు తమ భవిష్యత్ గురించి ఆందోళ చెందుతున్నారు. దాదాపు 99.9శాతం మంది ప్రజలు స్వలింగ వివాహా ఆలోచనను వ్యతిరేకిస్తున్నారు. బార్ సమాన్యుడి గొంతు కాబట్టి ఈ సమావేశంలో అత్యంత సున్నితమైన ఈ కేసుపై తీవ్ర ఆందోళ వ్యక్తం అయింది. ఈ నేపథ్యంలో చట్టసభల పరిశీలనకు వదిలిపెట్టడమే మంచిది. వాళ్ళయితే ప్రజల మనోగతానికి అనుగుణంగా తగిన నిర్ణయానికి రావడానికి వీలౌతుందని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తీర్మానించింది.

# విడాకులు తీసుకోకుండా పరాయి వ్యక్తితో ఉండటం సహజీవనం కాదు

**హ్యూమన్ రైట్స్,హర్యానా,డిశంబర్,2023 :-భార్యకు విడాకులు ఇవ్వకుండా వెరొక మహిళతో ఉండడాన్ని సహజీవనంగా కానీ వైవాహిక బంధంలాంటి సంబంధంగా కానీ పరిగణించరాదని పంజాబ్ హర్యాన హైకోర్టు స్పష్టం చేసింది.వివాహేతర సంబంధంలో ఉన్న ఒక జంట తమ స్వేచ్చకు రక్షణ కల్పించాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ కులదీప్ తివారీ త్రోసిపుచ్చారు. బంధువుల నుంచి ప్రాణాపాయం ఉందని పిటిషనర్‌లు చేసిన ఫిర్యాదుకు బలమైన ఆధారాలు లేవన్నారు. పిటిషనర్లలో వనిత అవివాహిత కాగా పురుషుడికి ఇదివరకే పెళ్ళై ఇద్దరు పిల్లలు ఉన్నారు. మొదటి భార్య విడాకులు ఇవ్వకుండానే ఆ వ్యక్తి ఈ మహిళతో సంబంధం కొనసాగించడం ఐపిసి494,495 సెక్షన్ల క్రింద నేరాలుగా పరిగణించే అవకాశం ఉందని ధర్మాసనం పేర్కొంది. శిక్షపడే ప్రమాదాన్ని తప్పించుకోవడానికే పిటిషనర్ల్ సహజీవనం అంటూ కోర్టు సమ్మతిపొందడానికి ఎత్తుగడ వేసారని వ్యాఖ్యానిస్తూ పిటిషన్‌ను కొట్టివేసింది. వారు కామపూరిత వ్యభిచారం జీవితం గడుపుతున్నట్లేనని వ్యాఖ్యానించింది.**

# కల్తీ చేసిన ఆహారం విక్రయిస్తే 6నెలలు జైలు శిక్ష..!

హ్యూమన్ రైట్స్,ఢిల్లీ,డిశంబర్,2023 :-కల్తీ చేసిన ఆహారం పానీయాలను విక్రయిస్తే కనీసం 6 నెలలు జైలు శిక్ష 25వేలు జరిమాన విధించాలని హోంశాఖ పార్లమెంటరీ స్థాయి సంఘం సిఫార్సు చేసింది. ఆహార కల్తీ వల్ల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావంపడుతుండడం దానికి బాధ్యులకు పడే శిక్ష నామమాత్రముగానే ఉండడంతో బాజపా ఎంపి బ్రిజ్‌లాల్ నేతృత్వంలోని కమిటీ ఈ సిఫార్సు చేసినట్లు అధికారిక ప్రకటన తెలిపింది. ప్రస్తుత సెక్షన్ల ప్రకారం గరిష్టంగా 6 నెలలు శిక్ష 1000రూపాయలు జరిమాన విధించడానికి వీలుంది. క్రొత్తగా తీసుకురాబోతున్న న్యాయసంహితలో కొన్ని శిక్షలు క్రింద సమాజిక సేవను చేర్చడాన్ని స్థాయి సంఘం ఆహ్వానించింది. ఎలాంటి సేవలను ఎంతకాలం పాటు చేయ్యలనేది నిర్ధిష్టంగా తెలపాలని కోరింది.

# డ్రైవింగ్ లెసెన్స్ మంజూరు చట్టంలో మార్పు అవసరమా..! :సుప్రీం

హ్యూమన్ రైట్స్,ఢిల్లీ,డిశంబర్,2023 :-తెలికపాటి మోటర్ వాహన లెసెన్స్ ఉన్న వ్యక్తి నిర్ధిష్ట బరువు గల రవాణా వాహనాన్ని నడపడానికి చట్టబద్దంగా అర్హుడౌతాడా..? డ్రైవింగ్ లెసెన్స్‌ల మంజూరు చట్టంలో మార్పులు ఏమైనా అవసరమా...? అనే విషయమై ఉత్పన్నమౌతున్న సందేహాలను జనవరి 17లోపు సమీక్షించాలని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ మేరకు చట్టసవరణకు చేపట్టే కసరత్తు విస్తృత సంప్రదింపుల కోసం సమయం పడుతుందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ సారధ్యంలోని 5గురి న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం అభిప్రాయపడింది. విస్తృత కసరత్తుతో సమీక్ష జరపాలని కేంద్రప్రభుత్వాన్ని ఆదేశిస్తున్నాము. రాష్ట్రా ప్రభుత్వాలతోను సంప్రదించాల్సి ఉంటుంది. ఈ మేరకు కేంద్ర,రోడ్డు,రవాణా హైవేలా మంత్రిత్వశాఖ పేర్కొన్న గడువులోపు అభిప్రాయాలు తెలపాలని రాష్ట్రప్రభుత్వాలను ఆదేశిస్తున్నాము. జనవరి 17లోపు ఈ సంప్రదింపులు ముగించి తదుపరి చర్యల నిమిత్తం స్పష్టమైన మార్గ సూచిని కోర్టు ముందు ఉంచాలని ధర్మాసనం పేర్కొంది. ఇందులో జస్టిస్ హృషికేష్‌రాయ్,జస్టిస్ పి.ఎస్.నరసింహ,జస్టిస్ పంకజ్ మిత్తల్,జస్టిస్ మనోజ్‌మిశ్ర సభ్యులుగా ఉన్నారు.

# మళ్లీ 2035... వరకు ప్రపంచం క్షేమం. 2059 తర్వాత...?

# భవిష్యత్‌ను ఎందుకు చెప్పలేకపోతున్నారు...కారణం..ఇదేనా..?

**హ్యూమన్ రైట్స్,కాకినాడ,డిశంబర్,2023 :-** ప్రపంచంలో చాలామంది ప్రపంచ భవిష్యత్‌ను ప్రపంచం ఎదుర్కొబోతున్న ఉపద్రవాలను అంచనా వేస్తూ అనేక ప్రిడెక్షన్స్ చెప్పారు. అందులో అంస్టర్‌డావ్‌, బ్రహ్మంగారు,సామ్యూల్ బెన్‌వెంట్ (1875),ఇంకొందరు... ఇలాంటి వారు చెప్పినవి చాలా మట్టుకు జరగాయి... జరుగుతున్నాయి. అయితే సామ్యూల్ బెన్‌మెట్ మాత్రం 2059 వరకు ప్రపంచ పరిస్థితిని అంచనా వేస్తూ కొన్ని ప్రిడెక్షన్స్ ఇచ్చాడు. అందులో భాగంగా 2019 ప్రపంచ పరిస్థితి చాలా భయంకరముగా ఉంటుందని అటు తరువాత 2023కి అంతా సద్దుమణిగి పోతుందని ఒక గ్రాఫ్‌లో ఈ విషయాన్ని తెలియపర్చాడు. ఆ సందర్భంగా 2034వరకు అంతా బాగా ఉంటుంది. అటు తరువాత మళ్ళీ2035లో పరిస్థితులు తారుమారు అయ్యే పరిస్థితులు ఉత్పన్నమవుతాయి. అని తన గ్రాఫ్‌లో తెలియజేసాడు. ఇక్కడ బైబిల్‌ను పరిశీలించాలి. ఎందుకంటే బైబిల్ మాత్రమే వర్తమాన,భూత,భవిష్యత్ కాలాలను స్పష్టంగా తెలియజేసింది. అందులో భాగంగా యేసుక్రీస్తు రెండవ రాకడ జరుగుతుందని అని దానికి కారణం ఎవరైతే భగవంతునిని భగవంతునిగా నమ్మినవారిని పాపులతో చేర్చక వారిని ప్రత్యేక పరచడానికి లోకంలో ఏ పాపం చెయ్యని వారిని అనగా మన చట్టాలు చెప్పిన విషయాలనే బైబిల్ కూడా చెయ్యకూడదని చెప్పింది. అలా పాపలు చేయకుండా పరిశుద్ధులుగా ఈ భూమి మీద యేసుక్రీస్తు వలె పరిశుద్ధంగా ఎవరైతే జీవిస్తారో వారిని తీసుకుని వెళ్ళుటకు ఆయన రెండవసారి వస్తారట. వచ్చే ముందు ఆయన రాకడకు సూచనలు జరుగుతాయట. ఎలాగంటే అక్కడక్కడ యుద్ధాలు, భూకంపాలు, కరువులు,వైరస్‌లు,రోగాలు భూమిపై ఉపద్రవాలు భయంకరంగా మనుషులను భయపెడతాయి,నాశనం చేస్తాయి. అయినా మనుషులు భగవంతుని నమ్మరు. ఈలోకం దైవ చింతన లేకనే ఈలోక మర్యాద చొప్పున మనిషి తన ఇష్టానుసారంగా జీవిస్తాడు. వీరిలో కొంతమంది మాత్రం ఇది భగవంతుని నుండి వచ్చిన హెచ్చరికలుగా గుర్తించి భగవంతుని నమ్ముకుంటారు. అని బైబిల్ ఉద్ఘాటించిందట. అయితే ఇవన్ని కేవలం యేసుక్రీస్తు రెండవ రాకడకు గుర్తులే కానీ ప్రపంచానికి అంతం కాదు అని బైబిల్ తెలియజేసింది. ప్రస్తుత కాలంలో ప్రపంచంలో జరుగుతున్న ఈ ఘోర సంఘటనలు వింటుంటే నిజమే అనిపించకమానదు. గత 2019లో వచ్చిన కరోనా వైరస్ లాంటి మరో ఉపద్రవం 2035లో ప్రపంచాన్ని తల్లక్రిందులు చేస్తుందని తెలియజేశాడు సామ్యూల్. మళ్ళీ అటు తరువాత అనగా 2039కి నాలుగు సంవత్సరాలకు మళ్ళీ ప్రపంచం కుదుటపడుతుందని, మళ్ళీ అటు తరువాత అనగా 2053లో ఒక పెద్ద ఉపద్రవం ప్రపంచాన్ని భయంకరంగా నష్టపరుస్తుందని ఈసారి ప్రపంచం ఆ నష్టం నుండి తేరుకోవడానికి 6 సంవత్సరాలు పడుతుందని తెలియజేశాడు. ఇలా చెప్తూ 2059వ సంవత్సరం వరకు తెలియజేసి అటు తరువాత ప్రపంచ పరిస్థితిని అంచనా వెయ్యాలేకపోయాడు సామ్యూల్‌బెన్‌మెట్. ఇదేవిధంగా అంస్టర్‌డెమ్ కుడా ప్రపంచ భవిష్యత్‌ను 2059 వరకు మాత్రమే చెప్పి ఆపేసారు. అంటే బైబిల్‌ల్లో యేసుక్రీస్తు రెండవ రాకడ జరిగే సమయం అటు తరువాత కావచ్చు అని పండితులు కొంతమంది అభిప్రాయపడుతున్నారు. ఎందుకంటే అటుతరువాత కొద్ది సంవత్సారాలకి దేవుడు ఈ భూమిని నాశనం చేస్తాడు అని బైబిల్ చెప్తుందని బైబిల్ పండితులు గంటాపథంగా తెలియజేస్తున్నారు. మనమెందుకు ఇది నమ్మాలి అంటే కేవలం మానవుడు వ్రాసిన భవిష్యత్‌ను నమ్మినప్పుడు అంతకన్నా ముందే వ్రాయబడిన భవిష్య గ్రంథమైన బైబిల్‌ని ఎందుకు నమ్మకూడదు తప్పదు నమ్మాల్సిందే. బైబిల్‌లో చెప్పబడిన అనేక విషయాలు ఇప్పటి వరకు నెరవేరుతూ వచ్చాయి. ప్రంపచంలోవున్న మరే ఇతర మత గ్రంథాలు సృష్టికి-మనిషికి సంబంధించిన విషయాలను ఇంత స్పష్టంగా కాదు అసలు ప్రస్థావించలేదు. కాబట్టి బైబిల్‌ను నమ్మక తప్పదు. ఏది ఏమైన ఈ ఉపద్రవాలు మానవునికి హెచ్చరికలుగా గుర్తించి భగవంతుని వైపుకు మరల్చుడానికి మన మనస్సు సిద్ధపరచుకోవాలేమో. ఎందుకు నేను ఈ విషయాలు ప్రస్థావిస్తున్నానంటే మనం పొట్ట కోసం కష్టపడతాము. ఇంటి కోసం కష్టపడతాము, దేనినైనా పొందాలంటే ప్రయాసపడతాము. కుటుంబం కోసం శ్రమిస్తాము. కానీ మనిషిని పుట్టించిన(చేసిన) దేవుడు ఎవరు...? అనే విషయంపై ఎవరు పరిశోధించరు. కష్టపడరు. తెలుసుకోరు. నిజానికి తెలుసుకోవాల్సిన బాద్యత భగవంతుడు సృష్టించిన మానవుడు(మన)పై ఉంది అని గుర్తిస్తే సత్యాన్ని మనం నమ్మగలమేమో. అయితే ఈ క్రమంలో మనుషుల మాటలు వినుటకంటే భగవంతుడు మానవునికి ఇచ్చిన జ్ఞానం, విద్యాను అనుసరించి అన్ని మత గ్రంథాలను చదువుట ద్వారా సత్యాన్ని పరిశీలించుట ద్వారా లేక సత్యాన్ని అన్వేషించుట ద్వారా మనం భగవంతుని చేరుకోగలము అని ఆశిస్తున్నాను.



**తాళ్ళూరి ప్రసన్నకుమార్**
**నేషనల్ చైర్మన్**
**హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా**

# జైలులో ఫోన్‌తో పట్టుబడితే 3ఏళ్లు శిక్ష..?

హ్యూమన్ రైట్స్,ఢిల్లీ,డిశంబర్,2023 :- నిబంధనలకు విరుద్ధంగా జైలులో మోబైల్ ఫోన్ వాడుతూ పట్టుబడిన వారికి 3 ఏళ్లు జైలు శిక్ష విధించాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. చట్ట విరుద్ధంగా ఖైదీలు సందర్శకులు లేదంటే అధికారులు ఎవరైనా మోబైల్ ఫోన్‌లు, ఇతర ఎలక్ట్రికల్ పరికరాలు వాడినట్లయితే ఈ శిక్ష విధించాలని పేర్కొంది. నిషేధిత వస్తువులను ఆధీనంలో ఉంచుకున్న,ఉపయోగించిన జైలులోకి ప్రవేశపెట్టే ప్రయత్నం చేసిన ఉన్నవాటిని తొలగించేందుకు సహకరించిన ఖైధీలకు సరఫరా చేసేందుకు ప్రయత్నించిన శిక్ష విధించాలని ప్రతిపాదించింది. అలాగే ఇతర నేరాలను ప్రొత్సహించిన వారికి గరిష్టంగా 3ఏళ్ల జైలు శిక్ష 25వేలు జరిమాన విధించాలని భావిస్తోంది. ఇందుకు సంబందించిన నమోన చట్టాన్ని మోడల్ (ప్రిజెంట్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ యాక్ట్ 2023) కేంద్ర హోంశాఖ అన్ని రాష్ట్రాలకు పంపింది. జైలు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ పదే పదే నేరాలకు పాల్పడేవారికి 3ఏళ్లు శిక్ష విధించే అవకాశాన్ని ఈ చట్టంలో పొందుపర్చింది. ఖైధీ ఇప్పటికే అనుభవిస్తున్న శిక్షా కాలానికి అదనంగా దీనిని చేరుస్తారు. కాలం చెల్లిన చట్టాల స్థానంలో అమలులో ఉన్న 1894,1900 నాటి చట్టాల బదులు మారిన కాలమాన పరిస్థితులకు అనుగుణంగా కొత్త నమోన చట్టం రూపొందించినట్లు కేంద్రం పేర్కొంది. దీనిని రాష్ట్రాలు స్వీకరించి అమలు చేయాలని కేంద్రం హోంశాఖ కార్యదర్శి ఆచార్య బల్ల రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. నమోన చట్టంలో మొత్తం 21 అధ్యాయాలు ఉన్నాయి. జైలులో సాంకేతిక పరిజ్ఞాన వినియోగం ఖైదీల ప్రవేశం బదిలి బయటకు పంపేటప్పడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వర్గీకరణ ప్రమాదకరమైన ఖైదీల నుంచి సమాజాన్ని రక్షించేందుకు తీసుకొవాల్సిన జాగ్రత్తలు మహిళా ట్రాన్స్‌జండర్ ఖైదీల విషయంలో చేపట్టాల్సిన చర్యలు తదితర అంశాల గూర్చి వివరించారు.

## నిర్లక్ష్యంతో మరణానికి కారణమైన వారిపై కఠిన శిక్షలే...?

హ్యూమన్ రైట్స్,ఢిల్లీ,డిశంబర్,2023 :-క్రిమినల్ చట్టాలకు మరింత పదును పెట్టాలని భారతీయ న్యాయసంహిత,భారతీయ నాగరిక సురక్ష సంహిత,భారతీయ అభినయ సాక్ష్య అధినియం బిల్లులను సమీక్షిస్తున్న హోంమంత్రిత్వ శాఖ పార్లమెంటరీ కమిటీ భావిస్తుంది. ముఖ్యంగా నిర్లక్ష్యంతో మరణానికి కారణమైన వారిపై ఉదారంగా వ్యవహరిస్తున్న ప్రస్తుత సెక్షన్ 304(ఎ)ను మరింత కఠినంగా మార్చే అవకాశాన్ని పరిశీలిస్తుంది. ప్రస్తుత సెక్షన్ ప్రకారం ఈ నేరానికి గరిష్ట శిక్ష 2ఏళ్ళు దీనినే 5ఏళ్లకు పెంచాలని కమిటీ యోచిస్తుంది. రోడ్డు ప్రమాదంలో భవనాలు కుప్పకూలిన ఘటనలలో సంభవించిన మరణాలకు ఈ సెక్షన్ వర్తిస్తుంది. దీనితోపాటు 3 బిల్లులలో పలుమార్పులు చేయ్యాల్సిన అవసరం ఉందని కమిటి అభిప్రాయపడుతుంది. ఈ నేపథ్యంలో ఆగస్టులో ప్రవేశపెట్టిన 3బిల్లులను వెనక్కి తీసుకుని మళ్ళీ కొత్తగా వీటిని ప్రవేశపెట్టాలన్న యోచనలో కేంద్రం ఉందన్న వాదనలు వస్తున్నాయి. త్వరలో సమావేశం కానున్న ఈ కమిటీ ఈ మేరకు మూసాయిదా ప్రతిపాదనలను ఆమోదించే అవకాశం ఉంది.

## మైలార్డ్ అనడం మానేయండి జస్టిస్ పిఎస్ నర్సింహ



హ్యూమన్ రైట్స్,ఢిల్లీ,డిశంబర్,2023 :- విచారణ సందర్భంగా పలుమార్లు తనను మైలార్డ్ అనిసినియర్ న్యాయవాది ఒకరు సంభోదించడం పట్ల సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పిఎస్ నర్సింహ అసహనం వ్యక్తం చేశారు. మైలార్డ్ ఎన్నిసార్లు మైలార్డ్ అని సంభోధిస్తారు..? దానిని ఆపేస్తే నా వేతనంలో సగం మీకిచ్చేస్తా అని వ్యాఖ్యానించారు. జస్టిస్ ఎ.ఎస్.బోపన్నతో కలిసి రెగ్యూలర్ కేసులను విచారిస్తున్న సందర్భంగా సీనియర్ న్యాయవాది సంభోదనపై ఆయన ఇలాగు స్పందించారు. మైలార్డ్ బదులుగా సార్ అని ఎందుకు సంబోధించకూడదు అని సూచించారు.

# అధికారులు పాటించాల్సిన నియమావళి ఐ.రా.స

హ్యూమన్ రైట్స్,కాకినాడ,డిసెంబర్,2023:- శాసనాన్ని అమలుచేసే అధికారుల కోసం ఐక్యరాజ్యసమితి జారీ చేసిన ప్రవర్తనా నియమావళి.

ఆర్టికల్:-1, చట్ట వ్యతిరేకమైన చర్యలకి వ్యతిరేకంగా అందరు వ్యక్తులను కాపాడడానికి శాసనాలని అమలు చేసే అధికారుల ఎప్పుడూ సన్నద్ధులై చట్టం నిర్దేశించిన తమ విధులని నిర్వర్తించి, సేవలని అందించాలి. ఈ విధులని నిర్వర్తించే క్రమంలో అధికారులు వృత్తిపరంగా అత్యున్నత నైపుణ్యాన్ని ప్రదర్శించాలి.

ఆర్టికల్ :-2, తమ విధులని నిర్వర్తించే క్రమంలో వ్యక్తుల గౌరవాన్ని, మానవ హక్కులని శాసనాన్ని అమలు చేసే అధికారులు రక్షించాలి.

ఆర్టికల్ :-3,అవసరమైనప్పుడు అధికారుల బలాన్ని ఉపయోగించవచ్చు. కానీ అది విధులని నిర్వర్తించడానికి అవసరమైన మేరకే ఉపయోగించాలి.

ఆర్టికల్ :-4, రహస్య విషయాలను రహస్యంగానే వుంచాలి విధులపరంగా గానీ న్యాయపరంగాగానీ అవసరమైనప్పుడు మాత్రమే బహిర్గతపరచాలి.

ఆర్టికల్ :-5, ఏ వ్యక్తిని కూడా అవమానవీయ చర్యలకు గురి చెయ్యకూడదు. ఏ అధికారి ప్రోత్సహించకూడదు. ఉపేక్షించకూడదు.

ఆర్టికల్ :-6 తమ అధీనంలో వున్న వ్యక్తుల ఆరోగ్యానికి పూర్తి రక్షణని శాసనాలని అమలు చేసే అధికారాలు కల్పించాలి. అవసరమైనప్పుడు చర్యలని వెంటనే చేపట్టాలి.

ఆర్టికల్:-7,శాసనం అమలు చేసే అధికారుల ఎలాంటి అవినీతికి పాల్పడకూడదు. అలాంటి చర్యలని వాళ్ళు వ్యతిరేకించాలి.

ఆర్టికల్ :-8, అమలులోవున్న శాసనాలని ఈ ప్రవర్తనా నియమావళి అధికారుల గౌరవించాలి. వీటి ఉల్లంగనలని సమర్థవంతంగా వాళ్ళ శక్తి మేరకు ఎదుర్కొవాలి. ఈ ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన జరిగిందని గానీ, జరుగుతోందనిగానీ ఎవరైనా అధికారికి సహేతుకంగా అన్పిస్తే ఆ విషయాన్ని వెంటనే పై అధికారులకి తెలియజేయాలి. అవసరమైన సందర్బాలలో అధికారం వున్న ఇతర అధికారులకి తెలియజేయ్యాలి. డిశంబర్ 10న హ్యూమన్ రైట్స్ దినోత్సవం

యు.ఎన్.ఓ.10-12-1948న 'మానవహక్కుల ప్రకటన' వెలువరించింది.ఈ ప్రకటనను రూపొందించటంలో నోబెల్ శాంతి బహుమతి విజేత అయిన రీన్ కాసిన్ ప్రధాన పాత్ర పోషించాడు. ఐక్యరాజ్యసమితి మానవహక్కుల కమిషన్ ప్రపంచ వ్యాప్తంగా మానవ హక్కుల అమలు తీరును పర్యవేక్షిస్తుంది. ఈ దినమును పురస్కరించుకొని ప్రతి సంవత్సరం డిసెంబర్10న హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అనే సంస్థ తెలుగు రాష్ట్రాలలో స్వచ్ఛంగా పనిచేసిన వ్యక్తులను గుర్తించి వారిని ప్రోత్సహించే క్రమంలో వారి సేవలను కొనియాడుతూ హ్యూమన్ రైట్స్ మానవతా సేవా అవార్డులతో సన్మానిస్తుంది. అగెయినెస్ట్ చైల్డ్ ట్రాఫికింగ్ డే...?

అబద్దాలు చెప్పి,బలవంతంగా లేదా తల్లిదండ్రుల నుంచి కొనుగోలు చేసి కొందరు పిల్లలను ఒకచోటు నుంచి మరో చోటుకు తరలించడం జరుగుతున్నది. ఇలా జరిగే పిల్లల వ్యాపారాన్ని నేరంగా పరిగణించాలన్న ఉద్దేశంతో ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో12-12-2000వ తేదీన ఇటలీలో సదస్సు జరిగింది. ఈ నేరాన్ని అరికట్టాలన్న తీర్మానంపై నేటికి127 దేశాలు సంతకాలు చేశాయి. పిల్లలతో చేసే ఈ వ్యాపారానికి వ్యతిరేకంగా "క్యాంపెయిన్ అగెయినెస్ట్ చైల్డ్ ట్రాఫికింగ్" అనే అంతర్జాతీయ సంస్థ కృషిచేస్తోంది.వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం ఆమోదం

జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవంను భారత పార్లమెంటు ఆమోదించిన వినియోగదారుల హక్కుల రక్షణ చట్టంపై రాష్ట్రపతి ఆమోదముద్రపడి,చట్ట రూపంలోకి వచ్చి భారతీయ వినియోగదారుల హక్కులకు చట్ట బద్ధత కల్పించిన రోజు డిశంబర్ 26వ తేదీ. అందుకే ఈ రోజు వినియోగదారుల హక్కుల రక్షణ దినోత్సవంగా జరుపుకోవటం అనవాయితీ.కానుకల పెట్టెల దినోత్సవం

యేసుక్రీస్తు పుట్టినప్పుడు ఆయనను చూడడానికి ముగ్గురు విజ్ఞానులు బెత్లేహేము వెళ్ళారు. భగవంతుని చూడడానికి ఉత్త చేతుల్తో వెళ్ళకూడదని ముగ్గురు మూడు వస్తువులను తీసికొని వెళ్ళారు. అందులో ఒకటి బంగారు పాత్ర,సాంబ్రాణికొమ్మ,బోళం బెరదు. ఆనాటి ఆచారాన్ననుసరిస్తూ ఇప్పటికీ కానుకలు ఇచ్చి పుచ్చుకుంటుంటారు. డిసెంబర్ 25న కానుకల బాక్సులు విప్పి చూసే తీరిక ఉండదు. కనుక మరుసటి రోజు ఆ బాక్సులను తెరచి చూస్తారు కనుక 'డిశంబర్ 26'న "బాక్సింగ్ డే" గా పరిగణింప బడుతోంది.



Shri. Sunil Varma
STATE VICE CHAIRMAN, TELANGANA

# 10ఏళ్ల తర్వాతే డి.కె.పట్టాపై యాజమాన్య హక్కు

హ్యూమన్ రైట్స్,అమరావతి,డిశంబర్,2023 :-డికె పట్టాలు(నివాసం) జారీ అయ్యి 10ఏళ్ల తర్వాతే వాటిని నిషేదిత జాబిత (22ఎ) నుండి తొలగించాలని సిఫార్సు చేస్తూ రెవెన్యూశాఖ తాజా మార్గదర్శకాలు జారీ చేసింది. నిషేదిత జాబితనుంచి తొలగించే డికె పట్టాల లబ్ధిదారుల వివరాలు ఏటా ఆగస్టు 5న ప్రకటించాలని జిల్లా రెవెన్యూ అధికారులను రాష్ట్ర ప్రభుత్వం ఆ మార్గదర్శకాలలో కోరింది. అయితే చెరువులు,కాలువలు,శిక్కం,భూములలో డికె పట్టాలు పొందివుంటే మాత్రం వారి పేర్లు నిషేదిత జాబిత నుంచి తప్పించవద్దని స్పష్టం చేసింది. దీంతో ఇలాంటి చోట్ల డికె పట్టాలు పొందిన వారికి యాజమాన్య హక్కులు లభించవు. డికె పట్టాలను నిషేదిత జాబితాల్లోంచి తొలగించాలని నిర్ణయిస్తు ప్రభుత్వం జులై 31న అర్డినెన్స్ జారి చేసిన నేపథ్యంలో ఈ మార్గదర్శకాలు వెలువడ్డాయి.

అంచలవారిగా పరిశీలన: సంవత్సరాల వారిగా లబ్ధిదారుల వివరాలను విఆర్వో పరిశీలించాలి.ఎసైండ్ కమిటీ సమావేశం మినిట్స్ ఆధారంగా ఆ స్థలంలో పట్టాదారుడు ఉన్నారా లేదా వారసులు ఉన్నారా లేదా అన్నది గమనించాలి. పట్టాలు జారి అయిన ప్రాంతం నీటి వనరుల పరిధిలో ఉందా లేదా అన్నది కూడా చూడాలి. నిషేదిత జాబితా నుంచి తొలగించేందుకు అర్హత ఉందోలేదో నిర్ధారిస్తూ విఆర్వో సమర్పించిన జాబితాలను ఎమ్మార్వో పరిశీలించాలి.గ్రామవార్డు సచివాలయాల్లో ప్రకటించాలి. వారం రోజుల్లో అభ్యంతరాలు స్వీకరించి చర్యలు తీసుకోవాలి ఈ జాబితాలను ఆర్డివో,జేసి.కలెక్టర్ పరిశీలించాలి.అర్హమైనవని భావిస్తే నిషిదిత జాబితా నుంచి తొలగించాలి. కలెక్టర్ జిల్లా రిజిస్ట్రార్‌కు సిఫార్సు చేయాలి.

## ఉచిత న్యాయ సహాయం (లీగల్ ఎయిడ్)ని ఎలా పొందవచ్చు...?

హ్యూమన్ రైట్స్,ఏలూరు, డిసెంబర్, 2023 : ఉచిత న్యాయ సహాయం లేదా సలహా అవసరమయ్యే వ్యక్తి సంబంధిత అధికారిక కార్యవర్గం సంస్థ లేదా కమిటి ముందు వ్రాత పూర్వకంగా దరఖాస్తు చేయవచ్చు. నేరుగా సంప్రదించవచ్చు,లేదా ఇమెయిల్ రూపంలో పంపడం ద్వారా లేదా అధికారులు ఇచ్చిన ఫారాలను నింపడం ద్వారా దరఖాస్తు చేయవచ్చు. నిరక్ష్యారాసుల ఉచిత న్యాయ సహాయం కోరడంకోసం మౌఖికంగా సంబంధిత న్యాయసేవల అధికారి లేదా పారాలీగల్ వాలంటీరు సహాయం తీసుకోవచ్చు. ఉచిత న్యాయ సహాయం అవసరమైన వ్యక్తి నిరక్షరాస్యులైతే దరఖాస్తుదారు సంతకం లేదా బోటనువ్రేలు ముద్రను వేయాలి. అధికార వెబ్‌సైట్లో అందించిన విధంగా ఆన్‌లైన్లో దరఖాస్తు చేసి కూడా న్యాయ సహాయం పొందవచ్చు. ఉచిత సేవలకు అర్హత ఉన్నట్లు గుర్తింపు పత్రాలు,రుజువులు అవసరమైన ధృవీకరణ పత్రాలు ఒక నిర్ధిష్ట వర్గానికి చెందిన రుజువుగా అఫిడవిట్లతో కూడిన పూర్తి డాక్యూమెంటేషన్‌తోపాటు పూర్తి చేసిన దరఖాస్తు ఫారాన్ని అధికారానికి సమర్పించాలి. ఆన్‌లైను విధాన దరఖాస్తు కోసం అవసరమైన అన్ని సంబంధిత పత్రాలకు సంబంధించిన వివరాలు దానితో అందించి ఉంటాయి.



Shri.S.John Victor
STATE VICE CHAIRMAN, SOCIAL WELFARE & PUBLIC RELATION CELL, A.P

## ఉచిత న్యాయ సహాయం కోసం ఎవరిని సంప్రదించాలి.

హ్యూమన్ రైట్స్,తిరుపతి,డిసెంబర్,2023 : 1.సివిల్,క్రిమినల్,రెవెన్యూ కోర్టులు, 2.ట్రిబ్యూనల్,3.న్యాయ లేదా పాక్షిక న్యాయ విధులను నిర్వర్తించే అధికారం ఉన్నవారు.4 ఉచిత సేవలను అందించే సంస్థలు,5.తాలూకా లీగల్ సర్వీస్ కమిటి,6.సబ్ డివిజనల్ లీగల్ సర్వీసెస్ కమిటీ,7.జాతీయ లీగల్ సర్వీసెస్ అథారిటీ,8.రాష్ట్రీయా లీగల్ సర్వీసెన్ అథారిటీ,9.జిల్లా స్థాయి లీగల్ సర్వీస్ అథారిటీ . 10.హైకోర్టు ,సుప్రీంకోర్టు, న్యాయసేవల కమిటీ.

ఉచిత న్యాయ సహాయంలో ఏ ఏ అంశాలు ఉంటాయి.:- 1.టైపింగ్ ఫీజులు,గుమస్తా ఫీజు,ప్రాసెస్ ఫీజులు,డ్రాఫ్టింగ్ ఫీజులు, న్యాయవాదుల ప్యానెల్ ఫీజులను న్యాయ సేవ సంస్థలు భరిస్తాయి. 2.న్యాయవాద చర్యలలో ఉచితంగా న్యాయవాది ప్రాతినిధ్యం వహిస్తారు. 3.తగిన సందర్భాలలో ఏదైన చట్టపరమైన చర్యలకు సంబంధించిన ప్రాసెస్ ఫీజు సాక్షుల ఖర్చులు,ఇతర ఛార్జీలు చెల్లించనక్కర్లేదు. 4.అభ్యర్ధనల తయారీ అప్పీలు మేమో న్యాయవాద చర్యలలో పత్రాల ముద్రను అనువాదం సహా కాగితపు పుస్తకము వంటి సేవలను ఉచితంగా అందిస్తారు. 5.న్యాయవాద పత్రాల మూసాయిదా స్పెషల్ లీవ్ పిటిషన్ మొదలైనవి. 6.న్యాయవాద చర్యల్లో తీర్పులు,ఉత్తర్వులు,సాక్షాల గమనికలు,ఇతర పత్రాల ధ్రువీకరించిన కాపీల సరఫరా.



Smt.B.Malleswari
STATE VICE CHAIRPERSON, WOMEN & CHILD

## డిశంబర్ 10న హ్యూమన్ రైట్స్ దినోత్సవం

యు.ఎన్.ఓ.10-12-1948న 'మానవహక్కుల ప్రకటన' వెలువరించింది.ఈ ప్రకటనను రూపొందించటంలో నోబెల్ శాంతి బహుమతి విజేత అయిన రీన్ కాసిన్ ప్రధాన పాత్ర పోషించాడు. ఐక్యరాజ్యసమితి మానవహక్కుల కమిషన్ ప్రపంచ వ్యాప్తంగా మానవ హక్కుల అమలు తీరును పర్యవేక్షిస్తుంది. ఈ దినమును పురస్కరించుకొని ప్రతి సంవత్సరం డిసెంబర్10న హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అనే సంస్థ తెలుగు రాష్ట్రాలలో స్వచ్ఛంగా పనిచేసిన వ్యక్తులను గుర్తించి వారిని ప్రోత్స హించే క్రమంలో వారి సేవలను కొనియాడుతా హ్యూమన్ రైట్స్ మానవతా సేవా అవార్డులతో సన్మానిస్తుంది.



Shri.B.Yalamanda Rao
NATIONAL VICE CHAIRMAN, DRUG & CRIME PREVENTION CELL, INDIA

# రైలులో అత్యవసర సాయం - కంప్లైంట్ కొరకు

**ప్రయాణికులకు అందుబాటులో టోల్ ఫ్రీ నెంబర్లు**

**సమాచారం అందిస్తే అందుబాటులో సేవలు**

హ్యూమన్ రైట్స్,కాకినాడ,డిసెంబర్,2023 :- రైలు ప్రయాణం సురక్షితం కానుంది. మహిళలు, చిన్నారులు,వృద్ధులు,రోగబాధితులు ఎవరికైన సమస్య ఎదురైనా క్రమంలో వెంటనే రైల్వేశాఖకు సంబంధించిన నెంబర్లను సంప్రదించండి. ఫోన్ చేస్తే సేవలు:- ఫోన్ చేసి సమస్యను వివరిస్తే తరువాత స్టేషన్‌లో సేవలు అందుతాయి. సుదూరప్రాంతాల పర్యటనకు వెళ్ళేవారికి కూడా రైల్వేశాఖ నెంబర్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి.

అత్యవసర సేవల కోసం 1072 :- రైలు ప్రమాదాలు సంభవించిన సమయంలో 1072కు ఫోన్ చేయవచ్చు. ఈ నెంబర్‌కు ఫోన్ చేసిన వెంటనే సమీపంలోని రైల్వే పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకుని సహాయం చేస్తారు.

అస్వస్థతకు గురైతే 138 :- రైలులో ఆరోగ్య సమస్యలు వస్తే 138కు ఫోన్ చేస్తే వెసులుబాటును కల్పిస్తారు. మనం ప్రయాణిస్తున్న రైలు ఏ రకమైన వైద్య సహాయం కావాలని వివరాలు తెలిపితే చాలు వెంటనే టిసిలకు సమాచారం అందిస్తారు. ఆ తరువాత స్టేషన్‌లో వైద్యులు అందుబాటులో ఉంటారు. రైలుకు తరువాత స్టేషన్ నిలుపుదల (స్టాపింగ్)లేకున్నా వైద్యసేవలు అందించేందుకు రైలు నిలుపుతారు.

బోగీల శుభ్రతకు 58888 :- మన ప్రయాణించిన రైలు బోగీలో అపరిశుభ్రంగా ఉంటే 58888 నెంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. ఇలా చేస్తే వెంటనే రైల్వే సిబ్బంది బోగీలను శుభ్రపరచి ప్రయాణికుల ఇబ్బందులు తీర్చుతారు.

చిన్న పిల్లల కోసం 1098 :- చిన్నారులకు సంబంధించిన వైద్య సేవలు అందించేందుకు రైల్వే శాఖ 1098 ఫోన్ నెంబర్‌ను అందుబాటులో ఉంచారు. ఈ నెంబర్‌కు ఫోన్ చేసి సాయం పొందవచ్చు.

182తో దొంగలకు అటకట్టు :- రైలులో దొంగలు,పోకిరీల ఆగడాలను అడ్డుకొని వారిని ఆట కట్టించేందుకు రైల్వేశాఖ 182 నెంబర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. మనం ప్రయాణిస్తున్న బోగీ వివరాలు తెలిపితే తరువాత స్టేషన్‌కు రైలు చేరుకొగానే రైల్వే పోలీసులు సిద్దంగా ఉంటారు. ఫిర్యాదులు మేరకు చర్యలు చేపడతారు.

మహిళల కోసం 1091:- రైలులో ప్రయాణించే మహిళల కోసం ప్రత్యేకంగా 1091ఫోన్ నెంబర్ ఏర్పాటు చేశారు.రైలు ప్రయాణంలో ఎటువంటి సమస్య వచ్చిన ఈ నెంబర్‌కు ఫోన్ చేయ్యడం వలన వెంటనే రైల్వే అధికారులు స్పందించి సమస్య పరిష్కరిస్తారు.

రిజర్వేషన్ సమాచారం కోసం 139:- మనం తీసుకున్న టికెట్ సంఖ్యను(పిఎన్ఆర్‌ను) జతచేసి 139కు ఎస్ఎంఎస్‌ను పంపిస్తే మనకు కావలసిన వివరాలు వెంటనే అందుతాయి.

రైల్వే సిబ్బందిపై ఫిర్యాదుకు 155210:- రైల్వే ప్రయాణికుల కోసం దక్షిణ మధ్యరైల్వే మరో సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. ప్రయాణికులతో రైల్వే ఉద్యోగులు,సిబ్బంది ఎవరైనా అనైతిక ప్రవర్తన దురుసుతనం,అసభ్యకరంగా మాట్లాడడం,అవినీతికి పాల్పడటం లాంటివి చేస్తే వెంటనే 155210 అనే టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయ్యాలి అని తెలిపింది. టికెట్ బుకింగ్ కార్యాలయాలు,రైల్వేలో తనిఖీ అధికారులు ఐఆర్‌సిటిసి ఉద్యోగులు ఇలా రైల్వేతో సంబంధం ఉన్నవారిపై ఫిర్యాదు చేయవచ్చు.

## అందుబాటులో ఎన్.హెచ్.ఆర్.సి. టోల్ ఫ్రీ నెంబర్

హ్యూమన్ రైట్స్,అనంతపురం,డిసెంబర్,2023 : ప్రజల సౌకర్యార్థం కేంద్ర మానవ హక్కుల కమీషన్(ఎన్. హెచ్. ఆర్. సి. )టోల్ ఫ్రీ 14433 కామన్ సర్వీస్ సెంటర్‌ల ద్వారా ఫిర్యాదు స్వీకరణ సేవలను అందుబాటులోకి తెచ్చింది. ఈ నూతన సేవలను ఎన్. హెచ్. ఆర్. సి. ఛైర్‌పర్సన్ ప్రారంభించారు. జిల్లాకు ఒకొక్కటి చొప్పున దేశవ్యాప్తంగా 750 కామన్ సర్వీస్ సెంటర్‌లల్లో దశల వారిగా ఫిర్యాదులు స్వీకరణ సేవలను అందుబాటులోనికి తెస్తున్నట్లు కమీషన్ సెక్రటరీ జనరల్ అంబుద్ శర్మ వెల్లడించారు. ప్రజలు ఇప్పటి వరకు తపాల పోస్టు,ఫ్యాక్స్,ఈ మెయిల్, అధికారక వైబ్‌సైట్ల ద్వారా మానవహక్కుల ఉల్లంఘనపై సమాచారం ఇచ్చేవారని ఇకపై టోల్ ఫ్రీ నెంబర్ కామన్ సర్వీస్ సెంటర్‌లను వాడుకొవచ్చున్నారు.

## రాజ్యాంగ నిర్మాతకు మరణానంతరం భారతరత్న..?

హ్యూమన్ రైట్స్,విజయనగరం,డిసెంబర్,2023 :డా. బి. ఆర్. అంబేద్కర్ మహర్ కులంలో రాంజీ, భీమాబాయి దంపతులకు14-4-1891లో జన్మించారు. గ్రామ నామాన్ని బట్టి ఇంటి పేరు అంబావేకర్ కాని బాలుడైన ఇతనిపై అమిత వాత్సల్యాన్ని చూపిన ఉపాధ్యాయుడు తన ఇంటిపేరైన 'అంబేద్కర్'ను అంబావదేకర్ స్థానంలో1913లో బరోడా మహరాజు గారి ఉపకార వేతనంతో అమెరికాలో ఉన్నత విద్యనభ్యసించాడు. 1915లో అనిసెంట్ ఇండియన్ కామర్స్ అనే వ్యాసానికి ఎం.ఎ. డిగ్రీ వచ్చింది. 1916లో క్యాస్ట్ అండ్ ధైర్ మెకానిసమ్ జెనిసిస్ అండ్ డెవలప్‌మెంట్ అనే అంశంపై అంత్రోపాలజీ సెమినార్‌లో పులవురి ప్రశంసలు పొందారు. నేషనల్ డివిడెండ్ ఆఫ్ ఇండియా -ఎ హిస్టారికల్ అండ్ ఎనలటికల్ స్టడీ అనే అంశంపై రాసిన పరిశోధనా గ్రంధానికి కొలంబియా విశ్వవిద్యాలయం నుంచి పిహెచ్.డి.డిగ్రీ పొందారు, భారత రాజ్యాంగ నిర్మాత.1947 నుండి1951 వరకు కేంద్ర మంత్రివర్గంలో న్యాయశాఖామంత్రిగా పనిచేశారు. జీవితాంతం కుల నిర్మూలన కోసం,అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం అనేక ఉద్యమాలను చేపట్టిన సంస్కర్త, దళితజన బాంధవుడు.ఈయన 6-12-1956న మరణించారు. ఆయన మరణాంతరం 1990లో 'భారతరత్న' అవార్డు భారతప్రభుత్వం బహుకరించింది.

# బాలికల కోసం ఉన్న చట్టాలు - రాజ్యాంగ హక్కులు

హ్యూమన్ రైట్స్,కాకినాడ,డిసెంబర్,2023 :17వ శతాబ్దంలో అమెరికా బ్రిటన్‌లో బాలలను పరిశ్రమల్లో పనిచేయించేవారు. 18వ శతాబ్దంలో బాలలను పనిముట్లుగా కాకుండా భవిష్యత్‌కు పనికివచ్చే శక్తిగా తయారు చేయ్యాలని ప్రపంచ దేశాలు గుర్తించాయి. 19 శతాబ్దంలో బాల కార్మికుల పరిస్థితిపై ప్రభుత్వాలు కట్టుదిట్టమైన చర్యలు మొదలుపెట్టాయి. 1872లో ఇతర దేశాల నిర్భందపు విద్య మొదలైంది. 1882లో భారత దేశంలో నిర్భంధ విద్యా చట్టం ప్రారంభించాలని సూచనలు జరుగగా 1945లో మొదలైంది. 1881లో కర్మాగారంలో పనిచేసే బాల కార్మికుల కనీస వయస్సు 7 సంవత్సరాలుగా నిర్ధారించారు. 1920లో అంతర్జాతీయ కార్మిక సంస్థ కార్మికుల చట్టాలను రూపొందించింది. 1922లో బాల కార్మికుల వయస్సు కనీసం 15సం॥లుగా నిర్ణయించారు. గనుల్లో పనిచేసే బాలల వయస్సు 13సం॥రాలు నిర్ణయించారు. 1933లో నిర్భందపు చాకిరిని రద్దుచేశారు. 1938లో బాలల ఉద్యోగ చట్టం వచ్చింది. 1987లో కుటీర పరిశ్రమల్లో కుటుంబం నిర్వహించే వృత్తుల్లో బాలబాలికలు పనిచేసే వీలు కల్పించింది. 1951 తేయాకు,కాఫీల చట్టం వచ్చింది. అందులో బాలబాలికల వయస్సు 12 సం॥రాలు నిర్ధారించారు. 1954లో చట్టం ప్రకారం 17 సం॥లోపు బాలలను రాత్రిపూట పనికి నిషేదించారు. 1966లో బీడి చుట్టల చట్టం ప్రకారం 14సం॥ల లోపు పిల్లలను వినియోగించవద్దని నిషేదం. 1966లో బాల కార్మిక నిషేద చట్టం. కుటుంబ హక్కుల్లో తల్లితండ్రులతో కలిసే బ్రతికే హక్కు తల్లిదండ్రులు విడిపోయే అనుబంధాన్ని కొనసాగించే హక్కు. దేశ సరిహద్దులు దాటి తల్లిదండ్రులను చేరుకొని వారితో జీవించవద్దు. కుటుంబ వాతవరణం నెలకొల్పలేకపోతే పిల్లలకు సురక్షితమైన దత్తత వ్యవస్థ కల్పించాలి. అపహరణ నుంచి రక్షణ. పోషణ రక్షణ కల్పించాలి. ఐక్యరాజ్యసమితి రూపొందించిన బాలల హక్కులతోపాటు రాజ్యాంగంలో మనుష్యులను అమ్ముట,కొనటం,బిక్షాటన,నిర్భంద చాకిరి నిషేదం. లేత వయస్సులో పిల్లలు దుర్మార్గానికి గురికాకుండా చూడాలి. ఆర్ధిక అవసరంలో వయస్సుకు,శక్తికి మించిన పనుల్లో నిమగ్నం కాకుండా ప్రభుత్వం బాధ్యత వహించాలి. 14 సం॥లలోపు బాలల అందరికి ఉచిత నిర్భంధ ప్రాధమిక విద్య అమలు చేయ్యాలి. షెడ్యూల్డ్ కులాలు,షెడ్యూల్డ్ తెగల వారి విద్య ఆర్థిక ప్రయోజనాలను అభివృద్ధి చేయాలి.

# రాష్ట్రపతి,ప్రధానులకు ఫిర్యాదు చెయ్యడమెలా...?

హ్యూమన్ రైట్స్,విజయవాడ,డిసెంబర్,2023 :ప్రభుత్వాల సంక్షేమ పథకాలు,అభివృద్ధి పథకాలలో అవినీతిపై ప్రజలు ఆన్‌లైన్ ద్వారా రాష్ట్రపతి,ప్రధానితో పాటు ఆయా ప్రభుత్వ శాఖలకు ఫిర్యాదు చేయవచ్చు. రాష్ట్రపతికి ఫిర్యాదు చెయ్యలంటేwww.presidentofindia.nic.in వెబ్‌సైట్‌లోకి,ప్రధానికి ఫిర్యాదు చెయ్యలంటే www.pmindia.gov.in వెబ్‌సైట్‌లోకి వెళ్ళి పేజి చివరన అనే అప్షన్‌లను క్లిక్‌చేసి మీ ఫిర్యాదులను 4వేల అక్షరాలతో నింపకుండా పంపించవచ్చు.

# ప్రధాని మోడీ 15 పాయింట్ల జిల్లా కమిటి సభ్యునిగా డాక్టర్ జార్జ్ పాపఫ్



హ్యూమన్ రైట్స్,డా.బి.ఆర్.అంబేద్కర్ కొనసీమ జిల్లా,డిసెంబర్,2023 :మైనార్టీల కోసం ప్రధానమంత్రి మోడీ యొక్క కొత్త 15 పాయింట్ల కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన కమిటీలో విశాఖపట్నం జిల్లా సభ్యునిగా జిల్లా కలెక్టర్‌చే బిషఫ్ డాక్టర్.జల్లి జార్జ్ పాపఫ్ ఎన్నికచేయబడ్డారు. నిజానికి ఈయన హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సంస్థలో ఎ.పి.క్రిస్టియన్ మైనార్టీ సెల్ స్టేట్ ఛైర్మన్‌గా పనిచేస్తున్నారు. మతపరమైన మైనార్టీల సంక్షేమ కోసం భారత ప్రభుత్వం ప్రారంభించిన కార్యక్రమం ఇది. ఈ కార్యక్రమాన్ని అల్పసంఖ్యాక వర్గాల వారిని బలపరచడానికి ప్రోత్సహించడానికి ముఖ్యంగా మైనార్టీలను సామాజిక,ఆర్ధిక,రాజకీయ పరిస్థితులను గుర్తించి మైనార్టీ అని ప్రత్యేకంగా ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని 2005లో ప్రారంభించారు. ఈ కార్యక్రమములో ప్రత్యేకంగా 15 పాయింట్లను రూపొందించారు. భారతదేశంలో ఉన్న ప్రతి జిల్లాలో ప్రధానమంత్రి ఈ 15 పాయింట్ల కార్యక్రమం యొక్క కమిటీలు ఉండాలని ఆదేశాలు ఉన్నాయి. ప్రతి జిల్లా కమిటీకి ఆయా జిల్లా కలెక్టర్లు ఛైర్‌పర్సన్‌గా ఉంటారు. వారి అధ్యక్షతన సభ్యులను నియమించడం జరుగుతుంది. డా.బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు ప్రధానమంత్రి న్యూ 15 పాయింట్స్ మైనార్టీ ప్రోగ్రాం కమిటీ సభ్యులుగా డాక్టర్.జార్జ్‌పాపఫ్ నియమించడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులుగా నియమించబడిన ఆయన మన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికి మరియు డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్,డిస్ట్రిక్ మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ వారి బృందానికి,హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నేషనల్ ఛైర్మన్ తాళ్ళూరి ప్రసన్నకుమార్‌కు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేసి, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా కృషి చేస్తానన్నారు. ప్రజల్లో ఉన్న సమస్యలను మరీ ముఖ్యంగా మైనార్టీలలో ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడానికి నా శాయశక్తుల కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేయుచున్నాను. బిషఫ్ డాక్టర్.జల్లి జార్జ్ పాపఫ్‌కు డా.బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఉన్న క్రైస్తవనాయకులు, క్రైస్తవ ప్రముఖులు, క్రైస్తవ పత్రికల ఎడిటర్స్ అందరూ అభినందనలు తెలియజేశారు. డాక్టర్.జల్లి జార్జ్ పాపఫ్ సేవలకు ప్రభుత్వం గుర్తించి ఆయనకు పదవి ఇచ్చినందుకు క్రైస్తవులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### అసలు సెక్షన్ 124A అంటే ఏమిటీ..?

చట్టబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వం పట్ల మాటలతో కానీ, చేతులతో కానీ, సంకేతాలతో కానీ, ప్రదర్శనలతో, మరే విధంగానైనా అసంతృప్తి, విద్వేషం, శత్రు భావనలు, ప్రేరేపించిన, ప్రయత్నించిన అది సెక్షన్ 124ఏ ప్రకారం దేశద్రోహం కిందకి వస్తుంది. ఇది నాన్ బెయిలెబుల్ క్రైమ్, దీనికి మూడేళ్ల జైలు శిక్ష నుంచి జీవితఖైదు విధించే అవకాశం ఉంది. కేసు నమోదు అయితే ప్రభుత్వ ఉద్యోగం పొందలేరు. పాస్పోర్ట్ అప్పగించాలి. అవసరమైనప్పుడు కోర్టులో హాజరు అవ్వాలి.

## కానుకల పెట్టెల దినోత్సవం

యేసుక్రీస్తు పుట్టినప్పుడు ఆయనను చూడడానికి ముగ్గురు విజ్ఞానులు బెత్లేహేము వెళ్ళారు. భగవంతుని చూడడానికి ఉత్త చేతుల్తో వెళ్ళకూడదని ముగ్గురు మూడు వస్తువులను తీసికొని వెళ్ళారు. అందులో ఒకటి బంగారు పాత్ర,సాంబ్రాణికొమ్మ,బోళం బెరడు. ఆనాటి ఆచారాన్ననుసరిస్తూ ఇప్పటికీ కానుకలు ఇచ్చి పుచ్చుకుంటుంటారు. డిసెంబర్ 25న కానుకల బాక్సులు విప్పి చూసే తీరిక ఉండదు. కనుక మరుసటి రోజు ఆ బాక్సులను తెరచి చూస్తారు కనుక 'డిశంబర్ 26'న **"బాక్సింగ్ డే"** గా పరిగణింపబడుతోంది.

## భారత ప్రభుత్వం పిల్లల హక్కులపై ఒప్పందంపై ఆమోదం..?

హ్యూమన్ రైట్స్,శ్రీకాకుళం,డిసెంబర్,2023 :భారత ప్రభుత్వం పిల్లల హక్కులపై ఒప్పందాన్ని2-12-1992న ఆమోదించింది. ఐక్యరాజ్యసమితి చైల్డ్ రైట్స్ కన్వెన్షన్(సి. ఆర్. సి. )గా పేర్కొనబడే ఒక ఒప్పందం ఆమోదించింది. ఇందులో పేర్కొన్న బాలల హక్కుల గురించి ప్రత్యేకంగా ప్రచారం చేయడానికి నవంబర్20వ తేదిన 'సి. ఆర్. సి. డే'గా జరుపుతున్నాయి. దాదాపు ప్రపంచ దేశాలన్ని ఈ చారిత్రాత్మక ఒప్పందం నిర్ధేశించిన నియమాలను ప్రమాణాలను పాటిస్తామని అంగీకరించాయి. దీని ప్రకారం18 ఏళ్ళలోపు బాల బాలికల సంరక్షణ,పోషణ ప్రతి ఒక్కరి బాధ్యత. ముఖ్యంగా ప్రభుత్వాల ప్రాధాన్యతా అంశం. బాలల శ్రమను దోచుకోవడం,బాల్యాన్ని నలిపి వేయడం ప్రపంచమంతటా జరుగుతోంది. కాబట్టే బాలల హక్కులపట్ల పెద్దలను చైతన్య పరచాల్సిన అవసరం వచ్చింది. భారత ప్రభుత్వం1992 డిసెంబర్ 2న పిల్లల హక్కులపై ఒప్పందాన్ని ఆమోదించింది.

## ఉద్యోగులపై శాఖపరమైన చర్యలు..!

హ్యూమన్ రైట్స్,వరంగల్,డిసెంబర్,2023 : ప్రభుత్వ కార్యాలయల ఇబ్బందులపై 155361నిత్యం వివిధ పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్తాం. అక్కడ ఉద్యోగులు పట్టించుకోకపోయినా, సరిగా పనిచేయకపోయినా ఈ నెంబర్కు ఫిర్యాదు చెయ్యవచ్చు. శాఖపరమైన చర్యలు ఉద్యోగులపై చర్యలు తీసుకొంటారు.

## ఇక మీ గ్యాస్ రాయితీ ఏ అకౌంట్లో పడుతుందో తెలుసుకోవచ్చు...!

హ్యూమన్ రైట్స్,కరీంనగర్,డిసెంబర్,2023 :ఇక మీ గ్యాస్ రాయితీ ఏ అకౌంట్లో పడుతుందో మీరు మీ మొబెల్ నుంచే తెలుసుకోవచ్చు. ఎలాగునంటే *99*99# కి డయల్ చెయ్యాలి. వెంటనే మీ ఆధార్ నెంబర్ని అడుగుతుంది. దాని ఎంటర్ చేసి కంఫర్మ్ చెయ్యడానికి 1 ప్రెస్ చెయ్యలి.ఇలా చెస్తే చాలు. మీ ఆధార్ నెంబర్ చూపిస్తూ అది ఏ బ్యాంక్కు అనుసంధానం జరిగిందో చూపిస్తుంది. అలాగే చివరిసారి మీకు ఎప్పుడు రాయితీ పడిందో చూపిస్తుంది. ఇక మనం వాడేది ఇండియన్,హెచ్.పి,ఇండియన్ గ్యాస్,ఎదైనా సరే ముండింటికి ఒక్కటే నెంబర్. 18002333555 ట్రోల్ ఫ్రీ నెంబర్ మీకు ఎదైనా సమస్య వస్తే ఈ నెంబర్కి కాల్ చేసి ఫిర్యాదు ఇవ్వవచ్చు.

## అగెయినెస్ట్ చైల్డ్ ట్రాఫికింగ్ డే...?

అబద్ధాలు చెప్పి,బలవంతంగా లేదా తల్లిదండ్రుల నుంచి కొనుగోలు చేసి కొందరు పిల్లలను ఒకచోటు నుంచి మరో చోటుకు తరలించడం జరుగుతున్నది. ఇలా జరిగే పిల్లల వ్యాపారాన్ని నేరంగా పరిగణించాలన్న ఉద్ధేశంతో ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో12-12-2000వ తేదీన ఇటలీలో సదస్సు జరిగింది. ఈ నేరాన్ని అరికట్టాలన్న తీర్మానంపై నేటికి127 దేశాలు సంతకాలు చేశాయి. పిల్లలతో చేసే ఈ వ్యాపారానికి వ్యతిరేకంగా "క్యాంపెయిన్ అగెయినెస్ట్ చైల్డ్ ట్రాఫికింగ్" అనే అంతర్జాతీయ సంస్థ కృషిచేస్తోంది.





శ్రీమతి వాసిరెడ్డి ప్రసన్న రాధిక గారు అనేక సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకుని పేదలకు సేవలందించడం హర్షణీయం. అదేవిధంగా స్కూల్ పిల్లలతో పాల్గొని వారికి పండ్లు, ఫలహారాలు, బుక్స్‌ను పంపిణి చేశారు. తన సేవాతత్పరతను చాటుతున్నారు.









